




www.voodyam.com

Estd :1999

# వుదయం

శుక్రవారం, అక్టోబర్ 24, 2025 | గుంటూరు | సంపుటి : 12 | సంచిక : 250 | వెల : రూ. 3.00 | పేజీలు : 12

VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal







## ప్రధాన మురికి నీటి కాలువ రియల్ వ్యాపారులకు

# దారాదత్తం..!

- రోడ్లపై మురికి నీరు ప్రవహిస్తున్నదంతో అనారోగ్యం ప్రజల దత్తం.
- రహదారుల భవనముల శాఖ అధికారులు మరియు పురపాలక సంఘం అధికారుల పనితీరుపై ప్రజలు పెదవి విరుపు.







నాయుడుపేట ,అక్టోబర్ 23(వుదయం ప్రతినిధి): రహదారుల భవనముల శాఖ స్థలమును రియల్ వ్యాపారులకు అధికారులు ధారా దత్తం చేయడంతో ఆ స్థలములో వెళ్ళే ప్రధాన మురికినీటి కాలువలో మురికి నీరు బయటకు వెళ్లకపోవడంతో రోడ్లపై ఎక్కడికక్కడ మురికి నీటి కాలువలు పొంగి పొర్లుతూ తద్వారా వచ్చే అనారోగ్యాలను ప్రజలకు దత్తం చేస్తున్న వైనం తిరుపతి జిల్లా నాయుడుపేట పురపాలక సంఘంలో చోటు చేసుకుంటుంది. నాయుడుపేట పురపాలక సంఘంలోని మురికి నీరు ఎక్కువ శాతం వెల్కమ్ కూడలి ప్రాంతం నుంచి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా బయట ప్రాంతానికి ప్రధాన మురికి నీటి కాలువ ద్వారా వెళుతుంది. అయితే ఈ ప్రధాన మురికి నీటి కాలువను రియల్ వ్యాపారులు కబ్జా చేసి మూసివేయడంతో పట్టణంలోని మురికి నీరంతా రోడ్లపై ప్రవహిస్తూ విలయతాండవం చేస్తుంది. ఈ నేపథ్యంలో మురికి నీటిలో ప్రజలు వెళ్లలేక నానా అవస్థలు పడుతూ అంటురోగాల బారిన పడుతున్నారు. ఈ ప్రధాన మురికి నీటి కాలువను రహదారుల భవనముల శాఖ అధికారులు రియల్ వ్యాపారులకు దారా దత్తం చేశారనే ఆరోపణలు ఉన్నాయి. రహదారుల భవనముల శాఖ అధికారులు రియల్ వ్యాపారులు అందించిన ముడుపులను అందుకుని ప్రధాన మురికినీటి కాలువను దారా దత్తం చేశారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ ప్రక్రియలో భాగంగానే రియల్ వ్యాపారులు మురికి నీటి కాలవను కబ్జా చేస్తుంటే ప్రత్యక్ష సహకారం రహదారుల భవనముల శాఖ అధికారులు అందించారని అభియోగాలు ఉన్నాయి. ప్రధాన మురికినీటి కాలువను రియల్ వ్యాపారులు పూడ్చివేస్తే వారి వ్యాపారానికి అనువుగా ఉంటుందని నేపథ్యంలో లక్షల రూపాయలను రహదారుల భవనముల శాఖ అధికారులకు ముట్టజెప్పి కాలువను కబ్జా చేశారనే విమర్శలు ఉన్నాయి. ఇదిలా ఉండగా ప్రధాన మురికి నీటి కాలువను కబ్జా చేస్తున్న రియల్ వ్యాపారులకు పురపాలక సంఘం అధికారులు కూడా ప్రత్యక్ష సహకారం అందించారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా రహదారుల భవనముల శాఖ స్థలములు మురికి కాలువ వెళుతుంటే ఆ మురికి కాలువను కబ్జా చేస్తున్న రియల్ వ్యాపారులను పురపాలక సంఘం అధికారులు అడ్డుకోవడంలో విఫలమయ్యారనే విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో పురపాలక సంఘం అధికారులకు సంబంధం లేదనే ప్రక్రియతో రియల్ వ్యాపారుల కాలువను పూడ్చివేస్తుంటే పురపాలక సంఘం అధికారులు పట్టించుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి. పురపాలక సంఘం అధికారుల నిర్లక్ష్య ధోరణితో ప్రధాన మురికి నీటి కాలువ ద్వారా వెళ్లాల్సిన మురికి నీరు చిన్నపాటి వర్షం వచ్చినా రోడ్లపై విలయతాండవం చేస్తుందనే విమర్శలు ఉన్నాయి. రోడ్లపై మురికి నీరు ప్రవహిస్తుంటే ఇటు పురపాలక సంఘం అధికారులు అటు రహదారుల భవనముల శాఖ అధికారులు రియల్ వ్యాపారుల వైపే మొగ్గు చూపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఇందుకు ప్రధాన కారణం రియల్ వ్యాపారులు ఇచ్చే ముడుపులను అందుకుని ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇకనైనా రహదారుల భవనముల శాఖ అధికారులు మరియు పురపాలక సంఘం అధికారులు రియల్ వ్యాపారులు అందించే మామూళ్ళ మత్తును వదిలి కబ్జా చేసిన ప్రధాన మురికి నీటి కాలువను తొలగించి మురికి నీరు సజావుగా వెళ్ళేటట్టు చర్యలు తీసుకుని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.



## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### మండలి బుద్ధప్రసాద్

అవనిగడ్డ ,అక్టోబర్23 (వుదయం ప్రతినిధి):అవనిగడ్డ నియోజకవర్గంలో ముంపు సమస్య తలెత్తకుండా ఎక్కడికక్కడ తక్షణ చర్యలు చేపట్టేందుకు అనుగుణంగా డ్రైనేజీ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. తీర ప్రాంత గ్రామాల్లో నీటి సంఘాల అధ్యక్షులు, డీసీ ప్రతినిధులను సమన్వయం చేసుకుని వర్షపు నీరు సక్రమంగా డ్రైనేజీల ద్వారా తొలగిపోయేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

## భారీ వర్షాలకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి



గుంటూరు ,అక్టోబర్ 23(వుదయం ప్రతినిధి): గత రెండు రోజులుగాగుంటూరు నగరంలో కురుస్తున్న భారీ వర్షాల వలన ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేలా చూడాలని అధికారులన అధికారులను గుంటూరు ఎమ్మెల్యే గల్లా మాధవి ఆదేశించారు. గురువారం స్థానిక అధికారులకు ఎమ్మెల్యే మాధవి దిశా నిర్దేశం చేస్తూ కంకరగుంట,మూడు వంతెనల వద్ద నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు మోటార్లతో నీటిని తోడాలని ఆదేశించారు.లిట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. భారీ వర్షాలకు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రజలను అప్రమత్తం చేశారు. పట్టణంలో నీరు నిలవడం వల్ల పలు రకాలైన వ్యాధులు దరి చేరవచ్చని ప్రజలు వారి వారి ఎల్ల సముదాయాల మధ్య నీరు నిలవ లేకుండా చూసుకోవాలని తెలిపారు

## తుని కోమటి చెరువులో దూకిన అత్యాచారం కేసు నిందితుడు!

- ♦ అత్యాచారం కేసు నిందితుడి కోసం కోమటి చెరువులో గాలింపు
- ♦ తునిలో పోలీసుల కస్టడీ నుండి తప్పించుకున్న నారాయణరావు
- ♦ గజ ఈత గాళ్లతో గాలింపు చేయగా మృతదేహం లభ్యం



తుని ,అక్టోబర్ 23(వుదయం ప్రతినిధి): రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడైన నారాయణరావు ను బుధవారం సాయంత్రం మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచడానికి తీసుకువెళ్తున్న సమయంలో పోలీసుల కస్టడీ నుండి తప్పించుకునే ప్రయత్నంలో సమీపంలోని కోమటి చెరువులో దూకాడు. దీంతో నిందితుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం అయ్యాయి.

?తునిలో మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నారాయణరావును పోలీసులు అరెస్టు చేశారు.?నిందితుడిని వాహనంలో కోర్టుకు తరలిస్తున్న సమయంలో, నారాయణరావు వాష్ రూమ్ కోసం వాహనాన్ని ఆపాల్సిందిగా పోలీసులను కోరాడు.?వాహనం ఆగిన వెంటనే నిందితుడు తప్పించుకుని పారిపోయి, సమీపంలో ఉన్న కోమటి చెరువులో దూకాడు. పోలీసులు వెంటనే స్పందించి గాలింపు చర్యలు చేపట్టారు. నిందితుడి ఆచూకీ గజ ఈతగాళ్ళ చెరువులో వెతుకుతున్నారు.?ఈ ఘటనతో నిందితుడు చెరువులో దూకి ఆత్మహత్యకు ప్రయత్నించాడా లేక తప్పించుకోవడానికి ప్రయత్నించాడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు పోలీసుల కస్టడీ నుండి తప్పించుకున్న తీరుపై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. గురువారం ఉదయం కోమటి చెరువులో నారాయణరావు మృతదేహాన్ని గజ ఈతగాళ్ళ సాయంతో బయటకు తీశారు. గురువారం ఉదయం నిందితుడు నారాయణరావు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

## నవంబర్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రాంతీయ అభివృద్ధి కార్యాలయాలు



అమరావతి ,అక్టోబర్ 23(వుదయం ప్రతినిధి): స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ పాలనాపరమైన సంస్కరణలు తీసుకొచ్చినట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులతో గురువారం ఆయన సమావేశమయ్యారు. నవంబర్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రాంతీయ అభివృద్ధి కార్యాలయాలు ఏర్పాటు చేస్తామన్నారు. క్లస్టర్ విధానం రద్దు చేసి.. 13,351 పంచాయతీలను స్వతంత్ర యూనిట్లుగా చేసినట్లు చెప్పారు.

దీనివల్ల గ్రామీణ ప్రాంతాల వారికి మెరుగైన సేవలు అందించే వెసులుబాటు కలుగుతుందన్నారు. పంచాయతీల పాలన సంస్కరణల ఫలితాలు ప్రజలకు అందేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## వివేకా కేసులో మరో కీలక మలుపు..

- హైదరాబాద్ కోర్టులో సునీతారెడ్డి పిటిషన్
- వివేకా హత్య కేసులో సీబీఐ కోర్టును ఆశ్రయించిన కుమార్తె సునీత
- మరింత లోతుగా దర్యాప్తు జరపాలని అభ్యర్థిస్తూ పిటిషన్ దాఖలు
- సుప్రీంకోర్టు సూచనల మేరకే ట్రయల్ కోర్టులో పిటిషన్



అమరావతి ,అక్టోబర్ 23(వుదయం ప్రతినిధి): మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో మరింత లోతైన దర్యాప్తు జరపాలని కోరుతూ ఆయన కుమార్తె డాక్టర్ ఎన్. సునీతారెడ్డి బుధవారం హైదరాబాద్‌లోని నాంపల్లి సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తదుపరి దర్యాప్తు కోసం ట్రయల్ కోర్టును ఆశ్రయించవచ్చని సుప్రీంకోర్టు ఇటీవల సూచించిన నేపథ్యంలో, ఆమె ఈ పిటిషన్‌ను దాఖలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ కేసులో దర్యాప్తును కేవలం కొందరికే పరిమితం చేస్తే అసలైన సూత్రధారులు తప్పించుకునే ప్రమాదం ఉందని, ఇప్పటికే తండ్రిని కోల్పోయి తీవ్ర వేదనలో ఉన్న తనకు అన్యాయం జరగకూడదని ఆమె తన పిటిషన్‌లో పేర్కొన్నారు. సాక్షులను ప్రభావితం చేసేందుకు తీవ్రమైన ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఈ విషయాన్ని స్వయంగా సీబీఐ, ఏపీ పోలీసులే సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారని ఆమె గుర్తుచేశారు. ఈ కేసులో ఐదో నిందితుడిగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు డాక్టర్ చైతన్య రెడ్డి, కడప జైలులో అప్రూవర్‌గా మారిన నాలుగో నిందితుడు దస్తగిరితో భేటీ అయి, ఆయన్ను ప్రలోభపెట్టేందుకు, బెదిరించేందుకు ప్రయత్నించారని సునీత ఆరోపించారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపితే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆమె కోర్టుకు విన్నవించారు. అంతేకాకుండా, వివేకా వద్ద పీఏగా పనిచేసిన ఎంవీ కృష్ణారెడ్డి, తొలుత ఫిర్యాదు చేసి.. ఆ తర్వాత తనపైన, తన భర్త రాజశేఖర్ రెడ్డిపైన, అప్పటి సీబీఐ దర్యాప్తు అధికారి రాంసింగ్‌పైన తప్పుడు కేసు పెట్టారని సునీత పేర్కొన్నారు. అయితే ఏపీ పోలీసులే విచారణ జరిపి అది అసత్య కేసని తేల్చి తుది నివేదిక ఇచ్చారని ఆమె తెలిపారు. ఈ పరిణామాల నేపథ్యంలో, కేసును లోతుగా దర్యాప్తు చేసి సప్లిమెంటరీ చార్జిషీట్ దాఖలు చేసేలా సీబీఐని ఆదేశించాలని ఆమె కోర్టును అభ్యర్థించారు.

## రెడ్డి సుబ్రహ్మణ్యంకు '1o1' గన్‌మెన్ల భద్రత కేటాయింపు



రావులపాలెం, అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పొలిట్ బ్యూరో సభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి మాజీ ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్రహ్మణ్యం కి రాష్ట్ర ప్రభుత్వం '1o1' గన్‌మెన్ల భద్రతను కేటాయించింది. భద్రతా అవసరాలను పరిగణలోకి తీసుకుని, రాష్ట్ర హెూం శాఖ తక్షణమే ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఇంటిలిజెన్స్ ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి ఇద్దరు పిఎస్‌ఓ లను కేటాయిస్తూ ఈ నెల 18 న ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వుల ప్రకారం ఇద్దరు పిఎస్‌ఓ లు జి. బాలకృష్ణ, జె. వెంకట రమణలను సుబ్రహ్మణ్యం కి నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

స్థానిక నేతలు, పార్టీ కార్యకర్తలు ఈ నిర్ణయాన్ని టిడిపి పార్టీకి సుబ్రహ్మణ్యం సేవల పట్ల ప్రభుత్వ గుర్తింపుగా అభివర్ణిస్తున్నారు. త్వరలోనే చంద్రబాబునాయుడు, లోకేష్ ఆశీస్సులతో అత్యున్నత పదవి పొందాలని టీడీపీ కార్యకర్తలు, నాయకులు కోరుకుంటున్నారు..

# రాయచోటి సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ విజిట్




రాయచోటి, అక్టోబర్ 23, (వుదయం ప్రతినిధి) గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, గౌరవ డాక్టర్ సి.యామిని, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు గౌరవ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు రాయచోటి సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ ను విజిట్ చేయడం జరిగినది. రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు, అనంతరం జైలు పరిసరాలను, రిజిస్టర్ లను పరిశీలించి తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఏవైనా సమస్యలుంటే రాయచోటి మండల న్యాయ సేవా సమితిని మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమములో రాయచోటి సబ్ జైలు సూపరిండెంట్, ప్యానల్ న్యాయవాది మరియు ఖైదీలు పాల్గొన్నారు.

# అధికారులతో కలిసి పెద్ద చెరువును పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

- ♦ బ్రహ్మ సాగర్ నుండి వచ్చే నీటితో నిండు కుండలా పెద్ద చెరువు
- ♦ పెద్ద చెరువు నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చెరువులను నింపడానికి ప్రణాళికలు
- ♦ చెరువుల మరమ్మత్తు విషయం జిల్లా కలెక్టర్ అనుమతులు తీసుకుంటాం



బద్వేల్, అక్టోబర్ 23, (వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ నుంచి వచ్చే నీటితో నిండిన బద్వేల్ పెద్ద చెరువును గురువారం నాడు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తెలుగు గంగ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, తెలుగు గంగ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..... బ్రహ్మ సాగర్ నుండి వచ్చే నీటితో పెద్ద చెరువు నిండుకుండలా నిండడం సంతోషదాయకమన్నారు. కరువు తాండవించే రాయలసీమలో కూటమి ప్రభుత్వ పాలనలో ప్రాజెక్టులన్ని నీటితో వరవళ్ళు తొక్కుతున్నాయన్నారు. గొలుసు కట్టు చేరువైన పెద్ద చెరువు నుంచి నియోజకవర్గంలోని చెరువుల అన్నింటిని నింపడం పై అధికారులతో చర్చించారు. పెద్ద చెరువు నుంచి విడుదల చేసే నీటితో అన్ని చెరువులు నిండాలని ఏదైనా చెరువుకు మరమ్మత్తులు అవసరమైతే జిల్లా కలెక్టర్ అనుమతులు తీసుకొని మరమ్మత్తులు చేయాలని అధికారులకు సూచించారు. నేల రాలే ప్రతి నీటి బొట్టును ఒడిచిపట్టి రైతుల పంటలకు ప్రాణం పోయాలన్నారు.

# పట్టణంలో కాంట్రాక్టర్ జాప్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పోరుమామిళ్ల రోడ్డు ప్రజలు



మైదుకూరు, అక్టోబర్ 23, (వుదయం ప్రతినిధి): వనిపెంట రోడ్డు విస్తరణలో భాగంగా గృహాలను తొలగించి సైడ్ కాలువలను తీస్తున్న కాంట్రాక్టర్. కాలువలను తీసి ఇప్పటికి నెల రోజులైనా కూడా పూర్తి చేయని వైనం.నివాసం ఉండే వారు ఇంట్లోకి వెళ్లాలంటే కాలువను దాటి వెళ్లాల్సిన పరిస్థితి.వృద్ధులు పిల్లలు తమ గృహాల్లోకి వెళ్లాలంటే వెళ్లలేని పరిస్థితి నెలకొంది.ఇంట్లో నుంచి బయటికి వెళ్లలేక బయట నుంచి ఇంట్లోకి రాలేక అవస్థలు పడుతున్న గృహస్తులు. ఏమాత్రం అదుపుతప్పి కాలువలో పడిన ప్రాణాపాయం జరిగే అవకాశం ఉందంటున్నా స్థానికులు.మరి కొంతమంది గృహాలను వదిలి మరోచోట నివసించాల్సిన పరిస్థితి ఏర్పడింది.నేడు కురిసిన వర్షానికి కాలువ సైడ్ ఉన్న మట్టి కొట్టుకొని పోయి అస్తవ్యస్తంగా తయారైన వైనం.కాంట్రాక్టర్లు త్వరితగతిన కాల్వపనులు పూర్తిచేసి తమ నివాస గృహాలకు వెళ్లే విధంగా పనులు పూర్తి చేయాలని కోరుతున్నా గృహాల యజమానులు.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- ♦ టెలికాన్ఫిరెన్స్ ద్వారా క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్
- ♦ జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు : 08562 - 246344



కడప, అక్టోబర్ 23,(వుదయం ప్రతినిధి): రాష్ట్ర వ్యాప్తంగా తుఫాన్ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అన్ని శాఖల అధికారులను జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ ఆదేశించారు.భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో పరిస్థితులపై జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ జిల్లా స్థాయి, క్షేత్ర స్థాయి అధికారులతో గురువారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పంట నష్టం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ మండలాల వారీగా చెరువు కట్టలు, కాలువ గత్తుల పరిరక్షణపై దృష్టి పెట్టాలని, వాగులు, వంకలు, కుంటల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు మొదలు నియోజకవర్గ, మండల, సచివాలయ, గ్రామ స్థాయి వరకు ప్రతి అధికారి అందుబాటులో ఉండాలని సూచించారు.

# బాలికలకు "శక్తి" యాప్‌పై అవగాహన

చీరాల అక్టోబర్ 23( వుదయం ప్రతినిధి): విద్యార్థినుల భద్రతను దృష్టిలో ఉంచుకొని సబ్ డివిజన్ శక్తి బృందం శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలో జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వరరావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు, డి.ఎస్.పి మోయిన్ సూచనలతో గురువారం స్థానిక గంజిపాలెం మదరసా ఇస్లామియా ఉర్దూ పాఠశాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అవగాహన కార్యక్రమంలో పోలీసులు మహిళల భద్రత కోసం రూపొందించిన "శక్తి" యాప్ ప్రాముఖ్యతను విద్యార్థినులకు వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో యాప్ ద్వారా సహాయం పొందే విధానం గురించి తెలియజేశారు. ఈ యాప్ పనితీరు ముఖ్య ఉద్దేశం యాప్‌లోని %బాూూ% బటన్ నొక్కడం ద్వారా ఆపదలో ఉన్న మహిళలు తక్షణమే పోలీసులను అప్రమత్తం చేయవచ్చని తెలిపారు. సమాచారం అందిన 10 నుంచి 15 నిమిషాల్లోనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకునేలా వ్యవస్థ అమలులో ఉందని తెలిపారు. ఇతర సేవలుకొరకు డయల్ 100, 112 వంటి ఇతర అత్యవసర సేవల వివరాలు కూడా విద్యార్థినులకు వివరించారు. మహిళలు భయపడకుండా, ధైర్యంగా ఉండాలని, అవసరమైతే పోలీసులను సంప్రదించడంలో ఎలాంటి సంకోచం అవసరం లేదని సూచించారు.

ఆపదలో ఉన్న మహిళలు, బాలికలకు అండగా నిలిచి, వారి భద్రతను పరిరక్షించడం శక్తి బృందం ప్రధాన లక్ష్యమని ఎస్.ఐ. హరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల సబ్ డివిజన్ శక్తి టీం ఎస్ఐ కె సుబ్బారావు, కానిస్టేబుల్ శక్తి బృందం తదితరులు పాల్గొన్నారు .

# వర్షం రాక నీరు పోక ప్రజలు ఇబ్బందులు



వేంపల్లి, అక్టోబర్ 23,(వుదయం ప్రతినిధి): వేంపల్లి మండలం లో గత రెండు మూడు రోజులుగా అకాల వర్షం కారణంగా ముత్తుకూరు గ్రామం ఎస్సీ కాలనీ నందు వర్షపు నీరు ఎటుపోయే అవకాశం లేక ఎస్సీ కాలనీ వాసుల ఇండ్లలోకి రావడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామ ప్రజలు గ్రామస్తులు వాపోయారు ఎస్సీ కాలనీలో రోడ్లు డ్రైనేజీ కాలువలు త్వరగా మంజూరు చేయాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# వేంపల్లి ప్రభుత్వ హాస్పిటల్ ని పర్యవేక్షించిన జనసేన పులివెందుల సమన్వయకర్త డాక్టర్. హరీష్



వేంపల్లి, అక్టోబర్ 23,(వుదయం ప్రతినిధి) : హాస్పిటల్ ఆపరేషన్ థియేటర్ లో ఎలక్ట్రికల్ సమస్య వల్ల ఆపరేషన్లు చేయలేకపోతున్నాం అని తెలిపిన చీఫ్ మెడికల్ ఆఫీసర్, తక్షణమే పంచాయతి ఈఓ నాగభూష్ణం ని పిలిపించి సమస్యను తక్షణమే పరిష్కరించడం జరిగింది రేడియో గ్రాఫర్ లేకపోవడం తో ఎక్సరే మీషిన్ కనీసం సీల్ కూడా తీయలేదు అని, ఆర్థో డాక్టర్ ఉన్న కూడా ఉపోయోగం లేకుండా పోతుందని, ఎలా అయినా రేడియో గ్రాఫర్ ని నియమిస్తే ప్రజలకు చాలా ఉపయోగ పడుతుందని, మెడికల్ ఆఫీసర్ విన్నవించడం జరిగింది, హెల్త్ మినిస్టర్ దృష్టికి తీసుకెళ్లి రేడియో గ్రాఫర్ నియామకమ్ జరిగేలా చూస్తాం అని మాట ఇవ్వడం జరిగింది కార్యక్రమం లో పంచాయతీ ఈఓ నాగభూషణమ్, బిజెపి మండల నాయకులు దొంతు సుమన్, జనసేన మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మళ్ళీ, జనసేన నాయకులు శ్యాం, దేవా, ఇడుపులపాయ జయచంద్ర, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలకు పత్రాలు లేకపోతే సీజ్ చేస్తాం

**వేంపల్లి సిఐ నరసింహులు**



వేంపల్లె, అక్టోబర్ 23, (వుదయం ప్రతినిధి) : వాహనాలకు సరైన పత్రాలు లేకపోతే అలాంటి వాహనాలను సీజ్ చేస్తామని సీఐ నరసింహులు చెప్పారు. శనివారం సాయంత్రం స్థానిక నాలుగు రోడ్ల సెంటర్లో వాహనాలను సీఐ నరసింహులు తనిఖీ చేయడం జరిగింది. అలాగే సరైన రికార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు లేని వారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే వారందరూ సరైన రికార్డులు పెట్టుకొని వాహనాలను నడపాలని కోరారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు వాహనాదారులు సహకరించాలని కోరారు. మోటర్ బైకులో వెళ్లి వారు తలకు హెల్మెట్ పెట్టుకొంటే ప్రాణప్రాయం నుండి బయట పడేందుకు వీలు ఉంటుందని చెప్పారు. చిన్న పిల్లలకు మోటర్ బైకులను ఇవ్వరాదని చెప్పారు. అతి స్పీడ్ గా వెళ్లడంతో యాక్సిడెంట్ లు జరుగుతాయని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటిస్తే ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగవని చెప్పారు. నిభంధనలకు వ్యతిరేకంగా వాహనాలు నడిపితే అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# చేపల దుకాణంలో గందరగోళం



వేంపల్లి, అక్టోబర్ 23, (వుదయం ప్రతినిధి): స్థానిక వేంపల్లి మండలంలోని చేపల దుకాణం దగ్గర గందరగోళం నెలకొంది స్థానికుల కథన ప్రకారం చేపల దుకాణానికి సంబంధించిన యజమాని విచ్చలవిడిగా తనకు నచ్చిన రేట్లకు చేపలను విక్రయిస్తున్నట్టు స్థానికులు వాపోయారు ఈ విషయాన్ని కొంతమంది స్థానికులు పంచాయతీ ఈవో దృష్టికి తీసుకెళ్లగా ఈవో నాగ సుబ్బారెడ్డి తక్షణమే స్పందించి ఆ చేపల దుకాణాన్ని పరిశీలించి ప్రజలకు ప్రతి ఒక్కరికి ఒకే రేటుతో అనుకూలంగా ఇవ్వాలని హెచ్చరించడం జరిగింది ఇలాంటి ఇబ్బంది కరమైన పరిస్థితి జరగకుండా చూసుకోవాలని ఆదేశించడం జరిగింది.

# పవన్ కళ్యాణ్ ను మర్యాదపూర్వకంగా కల్సిన ఎమ్మెల్యే బండారు

- ■ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో 12 రోడ్ల నిర్మాణం కోసం రూ.18.33 కోట్ల నిధులు మంజూరు చేయాలని వినతి.
- ■ జాతీయ రహదారి నుంచి వాడపల్లి వరకు ఏటిగట్టు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి.



కొత్తపేట అక్టోబర్ 23 వుదయం న్యూస్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని ఆయనను కోరారు. దినదిన ప్రవర్ధమానంగా వెలుగొందుతున్న కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకోవాలని ఆహ్వానం పలికారు. రావులపాలెం జాతీయ రహదారి నుంచి వాడపల్లి వరకు ఏటిగట్టు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో 12 రోడ్ల నిర్మాణం కోసం రూ.18.33 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. గోదావరి డెల్టా ఆధునీకరణ పనులకు నిధుల మంజూరుకు కృషి చేయాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆయా అంశాల పట్ల సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలో పంచాయితీలకు మహర్దశ

**భా.జ.పా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్**



వేంపల్లి, అక్టోబర్ 23, (వుదయం ప్రతినిధి) కూటమి ప్రభుత్వంలో పంచాయతీలకు మహార్దశ పట్టనున్నట్లు భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు గురువారం వేంపల్లిలో బీజేపీ నాయకులతో గ్రామ పంచాయతీ ఈఓ ఏమిరెడ్డి నాగభూషన్ రెడ్డి కలసి దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాన్ని అందజేశారు.వేంపల్లి పట్టణంలో ఉన్న పలు సమస్యలపై ఆయనతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పంచాయతీలను గాలికి వదిలేసి వాటి అభివృద్ధిని ఏనాడు పట్టించుకోలేదని అన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న డబల్ ఇంజన్ సర్కార్లో 15వ ఆర్థిక సంఘం సిఫారసు మేరకు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ నుండి ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ స్థానిక సంస్థలకు 410.76 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. వేంపల్లి పట్టణంలో ప్రజలకు ఇబ్బందులు కలుగజేస్తున్న ఆవులను, కుక్కలను, పందులను గ్రామం నుండి తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. వర్షాకాలం కాబట్టి దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలని కోరినట్లు చెప్పారు. పారిశుద్ధ్యం పై ఎక్కువ శ్రద్ధ వహించి గ్రామంలో చెత్తాచెదారాలు లేకుండా శుభ్రం చేయించాలని కోరినట్లు చెప్పారు. స్వచ్ఛభారత్ పై ప్రజల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించి స్వచ్ఛ వెంపల్లెగా గ్రామాన్ని తీర్చిదిద్దాలని కోరినట్లు చెప్పారు. పట్టణంలో గ్రామసభ నిర్వహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని చెప్పినట్లు చెప్పారు.గ్రామ రాజ్యంతోనే రామ రాజ్యం నిర్మాణం అవుతుందని చెప్పిన గాంధీ ఆశయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమం లో వాణిజ్యవి భాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, ఎస్సీ మోర్చా.

# గున్నంకొండ దారి వాగులపై వంతెన నిమితం పిఓ కి దరఖాస్తు


- ♦ స్పందించిన పిఓ, ఎంపిడిఓ కి దీని విషయమై ఆదేశాలు.
- ♦ గున్నంకొండ స్థలాన్ని పరిశీలించిన ఎంపిడిఓ,టీడీపీ మండల ప్రెసిడెంట్.



వి ఆర్ పురం,అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి):అల్లూరి సీతారామరాజు జిల్లా వి ఆర్ పురం మండలంలో ఎన్నో ఏళ్ల నుండి చింతరేగుపల్లి నుండి గున్నంకొండ మీదుగా వి ఆర్ పురం వెళ్లే మార్గ మధ్యలో రెండు చిన్న వాగులు ఉన్నాయి.వాటివల్ల ఆటోలు,మోటార్ సైకిల్స్ మరికొన్న వాహనాలు ఈ దారిగా వెళ్లే అవకాశం లేదు వ్యవసాయ కాలంలో రైతులకు వ్యవసాయ కూలీలకు చాలా ఇబ్బందిగా ఉంటుంది.చింతరేగుపల్లి నుండి వి ఆర్ పురం రావాలంటే చుట్టూ తిరిగి 13 కిలోమీటర్లు రావాలి.కానీ గున్నంకొండ మీదుగా రావటానికి 6 కిలో మీటర్ల మాత్రమే ఉంటుంది. ఇది మండలంలో ప్రధాన సమస్య అని దీని విషయమై అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని మండల ప్రజలు కొరాగ,మండల టిడిపి ప్రెసిడెంట్ బి నరేష్ కుమార్ ఈ విషయమై శ్రద్ధ తీసుకుని చింతూరు ఐటీడీఏ పిఓ ని కలిసి ఆ రోడ్డు వల్ల మండల ప్రజలు పడుతున్న ఇబ్బందులు, వివరించారు.అదేవిధంగా ఈ దారి 6 కిలోమీటర్లు జర్నీ తగ్గుతుంది రైతులు,ట్రాక్టర్లు వాహనాలు వ్యవసాయ కూలీలు ప్రయాణికులు ఈ దారిలో వెళ్లాలంటే ఈ వాగు పై చిన్న వంతెన ఏర్పాటు చేయాలని టిడిపి మండల ప్రెసిడెంట్ బొర్రా నరేష్ కుమార్ పిఓ స్వయంగా కలిచి వివరించగా ఐటీడీఓ పిఓ వెంటనే స్పందించి వి ఆర్ పురం మండలం ఎంపిడిఓ కి తెలియచేసి పరిశీలించమని తెలియ చేయగా ఈ రోజు ఎంపిడిఓ టిడిపి మండల ప్రెసిడెంట్ మరి కొంత మంది కలిసి గున్నంకొండ వెళ్లి వాగులను పరిశీలన చేయటం జగింది. ఈ కార్యకమనికి శ్రీకారం చుట్టిన టిడిపి మండల ప్రెసిడెంట్ బొర్రా నరేష్ కుమార్ కు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పి ఇమ్మనియేలు, మండల టిడిపి ప్రెసిడెంట్ బి నరేష్ కుమార్,టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వా రంగ అభివృద్ధికి మంత్రి లోకేశ్ కృషి అభినందనీయం

- -ఆస్ట్రేలియా పర్యటనతో ఆక్వా రైతులకు ఊరట
- -ఎగుమతులకు కొత్త అవకాశాలు
- -ఏపీ సీ ఫుడ్ బ్రాండ్‌కు అంతర్జాతీయ గుర్తింపునకు లోకేశ్ కృషి
- -ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



చీరాల అక్టోబర్ 23 ( వుదయం ప్రతినిధి) రాష్ట్రంలో ఆక్వా రంగం అభివృద్ధికి మంత్రి నారా లోకేశ్ తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో లోకేశ్ చేపట్టిన చర్చలు, ఒప్పందాలు ఆక్వా రైతులకు కొత్త ఊపిరి నింపాయని ఆయన పేర్కొన్నారు.ఆక్వా ఎగుమతులకు అడ్డంకులు తొలగించడంతో పాటు, ప్రపంచ మార్కెట్లో ఆంధ్రప్రదేశ్ సీ ఫుడ్ బ్రాండ్‌కు గుర్తింపు తీసుకురావడంలో లోకేశ్ కీలక పాత్ర పోషిస్తున్నారని ఏలూరి అన్నారు.ఆక్వా ఎగుమతులకు ప్రోత్సాహం రైతులకు లాభం మంత్రి లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటనలో సీ ఫుడ్ ప్రాసెసింగ్, ఎగుమతి సంస్థల ప్రతినిధులతో విస్తృత చర్చలు జరిపినట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. దీంతో ఏపీ ఆక్వా ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో కొత్త అవకాశాలు సృష్టించబడ్డాయని అన్నారు.రాష్ట్ర ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న ఎగుమతి సమస్యలు, సర్టిఫికేషన్ సమస్యలు పరిష్కరించేందుకు లోకేశ్ చూపిన చొరవ రైతుల జీవితాల్లో మార్పు తీసుకువస్తుందని ఏలూరి ప్రశంసించారు.ఆస్ట్రేలియాతో ఆక్వా బంధం కొత్త అవకాశాలకు నాంది ఆస్ట్రేలియా ఆక్వా పరిశ్రమలతో ఏపీ ప్రభుత్వ సహకారం కొత్త అవకాశాలకు మార్గం సుగమం చేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు."ఇరుదేశాల మధ్య సాంకేతిక మార్పిడి, పరిశోధన సహకారం, పెట్టుబడుల పెంపు" వల్ల రాష్ట్ర ఆక్వా రంగం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతుందని తెలిపారు.మంత్రి లోకేశ్ విజన్, సీఎం చంద్రబాబు నాయకత్వం ఇవి కలిసి పెట్టుబడుల వర్షానికి దారితీస్తున్నాయని వ్యాఖ్యానించారు. మంత్రి లోకేశ్‌కు అభినందనలు రాష్ట్ర ఆక్వా రంగానికి నూతన దిశ చూపినందుకు మంత్రి నారా లోకేశ్ గారికి అభినందనలు తెలియజేస్తున్నట్లుఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు.ఆక్వా రైతుల కష్టాలను అర్థం చేసుకుని, వారి ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్ కల్పించేందుకు కృషి చేస్తున్న లోకేశ్ నిజమైన ప్రజా నాయకుడు" అని ప్రశంసించారు.

## పెరూలో 30 రోజులపాటు అత్యవసర పరిస్థితి



పెరూ రాజధాని లిమాలో ఆ దేశ నూతన అధ్యక్షుడు జోస్ జెరి మంగళవారం అత్యయిక పరిస్థితిని ప్రకటించారు. నిరసనలను రేకెత్తించిన, తనకి ముందున్న ప్రభుత్వ పతనానికి దారితీసిన హింసాత్మక పరిస్థితులను అడ్డుకునేందుకు తాజా చర్యగా పేర్కొన్నారు. లిమాలో అత్యవసర పరిస్థితి 30 రోజుల పాటు కొనసాగుతుందని టెలివిజన్ సందేశంలో జెరి పేర్కొన్నారు. పోలీసులకు సాయంగా సైనికులను మోహరించడం, ప్రజల సమావేశాలపై ఆంక్షలు విధించనున్నట్లు ప్రకటించారు. వారి స్వేచ్ఛ, కదలిక వంటి కొన్ని హక్కులను పరిమితం చేయడం వంటి చర్యలను ప్రభుత్వం పరిశీలిస్తోందని అన్నారు. అనంతరం అత్యయిక స్థితిని ప్రకటిస్తూ డిక్రీని జారీ చేశారు. "యుద్ధాలను మాటలతో కాదు చర్యలతో గెలుస్తారు" అని జెరీ పేర్కొన్నారు. నేర చర్యలను ఎదుర్కొనేందుకు కొత్త విధానాన్ని రూపొందించనున్నట్లు ప్రకటించారు. పెరూలో హింస, అవినీతికి వ్యతిరేకంగా జన్‌జెడ్ కార్యకర్తల నేతృత్వంలో పెద్ద ఎత్తున నిరసనలు చెలరేగిన సంగతి తెలిసిందే.నూతన అధ్యక్షుడి జోస్ జెరీ రాజీనామాను డిమాండ్ చేస్తూ గత గురువారం నిరసనకారులు లిమాలో ఆందోళన చేపట్టారు. ఈ ప్రదర్శన హింసాత్మకంగా మారడంతో ఒక పౌరుడు మరణించగా, పోలీస్ అధికారులు, జర్నలిస్టులు సహా 100మంది గాయపడ్డారు. తాను రాజీనామా చేయబోనని జెరీ స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో పెరూలో హత్యలు, దోపిడీలు, బహిరంగ ప్రదేశాలపై హింసాత్మక దాడులు పెరిగాయి. జనవరి మరియు సెప్టెంబర్ మధ్య 1690 హత్యలు జరిగినట్లు పోలీసులు తమ నివేదికలో తెలిపారు. 2024లో ఇదే సమయంలో 1,502 హత్యలు జరిగాయని అన్నారు. నేరాలను, పరిస్థితిని అదుపు చేయలేకపోతున్నామని ప్రకటించిన మాజీ అధ్యక్షురాలు దినా బోలువార్టేను పెరూ కాంగ్రెస్ అభిశంసనతో పదవి నుండి తొలగించింది. ఆ తర్వాత ఆమె స్థానంలో శాసనసభ్యుడు జోస్ జెరిని నియమించింది.

## సైనిక బలంతో మునీర్ వ్యవస్థలన్నింటినీ నాశనం చేస్తున్నాడని మండిపాటు



పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌పై ఆ దేశ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సైనిక బలంతో మునీర్ వ్యవస్థలన్నింటినీ నాశనం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. జైలులో కూడా తనను దారుణంగా చూస్తున్నారని, ఒంటరిగా నిర్బంధించారని అన్నారు. కనీస సదుపాయాలు కూడా కల్పించడం లేదని వాపోయారు. రాజకీయ బాధితులను చేయడం దేశ చరిత్రలో ఎన్నడూ లేదని ఆయన అన్నారు. ఈ మేరకు ఇమ్రాన్ ఖాన్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. రాజ్యాంగ విలువలు, చట్టబద్ధ పాలన, న్యాయం, ప్రజాస్వామ్య స్వేచ్ఛగా వర్ధిల్లడమే బలమైన దేశానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కానీ ఆసిమ్ మునీర్ దృష్టిలో మాత్రం సొంత చట్టాన్ని అమలు చేయడం, ప్రజాస్వామ్య వ్యవస్థలను నాశనం చేయడమేనని ఎద్దేవా చేశారు. ప్రజల మద్దతు లేకుండా ఏ దేశం కూడా బలోపేతం కాలేదని గుర్తించాలని అన్నారు. ఆసిమ్ మునీర్ చట్టం పేరుతో అకృత్యాలకు పాల్పడుతూ ప్రజాస్వామ్య పునాదులను బలహీనపరుస్తున్నారని విమర్శించారు.జైలు నిబంధనల ప్రకారం కనీస వసతులు కల్పించడం లేదని, తన కుమారులతో కూడా కొన్ని నిమిషాలే మాట్లాడనిస్తున్నారని వాపోయారు. రాజకీయ సహచరులతో కూడా భేటీకి అనుమతించడం లేదని అన్నారు. ప్రస్తుత పాలకుల తీరుతో సరిహద్దుల్లో పరిస్థితులు దిగజారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆఫ్ఘాన్‌తో ఉద్రిక్త పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు.

## పాకిస్తాన్‌కు దెబ్బ మీద దెబ్బ.. రూ.700 పలుకుతోన్న కిలో టమోటా

మన దాయాది పాకిస్తాన్ దేశాన్ని ప్రకృతి వైపరీత్యాలు, సరిహద్దు ఘర్షణలతో పాటుగా.. నిత్యవసరాలు కూడా ఇబ్బంది పెడుతున్నాయి. మరీ ముఖ్యంగా నిత్యావసరాల ధరలు రాకెట్ కన్నా వేగంగా దూసుకుపోతున్నాయి. ఏం తిందామన్న భయపడాల్సిన పరిస్థితి. తాజాగా కూరల్లో తప్పనిసరిగా వాడే టమాటా ధర పాకిస్తాన్‌లో కొండెక్కి కూర్చుంది. కిలో టమాటా ధర రూ.700 పలుకుతుండటంతో.. జనాలు టమాటా కొందామనే ఆలోచన వచ్చినా సరే భయంతో వణికిపోతున్నారు. గత కొన్నాళ్లుగా పాకిస్తాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని, వరుస ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఈ పరిస్థితులన్నీ కలిసి టమాటా ధరను కొండెక్కించాయి. ఈమధ్య కాలంలో పాకిస్తాన్‌లోని పలు ప్రాంతాల్లో కుండపోత వానలు కురిశాయి. ముఖ్యంగా సింధ్, బలూచిస్థాన్, దక్షిణ పంజాబ్ వంటి ప్రాంతాల్లో గతంలో భారీ వర్షాలు, వరదలు జనజీవనాన్ని అస్తవ్యస్తం చేశాయి. కుంభవృష్టి వల్ల వేలాది ఎకరాల్లో టమాటా పంట నాశనమైంది. దీంతో దేశంలో టమాటా సరఫరా చాలా వరకు తగ్గిపోయింది. దీనికి తోడు భారీ వర్షాలు, వరదలతో పాటుగా ఈమధ్య కాలంలో వాతావరణంలో సంభవించిన మార్పుల వల్ల పాక్‌లోని పలు ప్రాంతాల్లో రోడ్లు దారుణంగా దెబ్బ తిన్నాయి. దీంతో రవాణా ఆలస్యం కావడం వంటి కారణాల వల్ల కూడా పంట సరైన సమయానికి మార్కెట్లకు చేరక.. ధరలు భారీగా పెరిగాయి. భారత రూపాయితో పోలిస్తే.. పాకిస్తాన్ రూపాయి విలువ 0.31 పైసలుగా ఉంది. ఇక ఇతర దేశాల కరెన్సీలతో పోలిస్తే దీని ధర మరింత దారుణంగా పడిపోతుంది. ఇందువల్ల ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువల ధరలు భారీగా పెరుగుతన్నాయి. ఈ సంవత్సరం పాకిస్తాన్‌లో తీవ్ర పంట నష్టం మూలంగా.. ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్ వంటి దేశాల నుంచి టమాటా దిగుమతులపై ఆధారపడాల్సి వస్తుంది. కానీ పాక్ రూపాయి విలువ తగ్గడం వల్ల టమాటా రేటు భారీగా పెరిగింది. వీటితో పాటు గతంలో టమాటా సాగు చేసిన వారికి మద్దతు ధర లభించకపోవడం.. వాతావరణ మార్పుల వల్ల ప్రతిసారి భారీగా నష్టాలు రావడం వంటి కారణాల వల్ల ఈ సంవత్సరం రైతులు టమాటా సాగు వైపు పెద్దగా ఆసక్తి చూపలేదు. రేటు పెరగడానికి ఇది కూడా ఒక కారణం అంటున్నారు.

## శ్రీలంక ప్రతిపక్ష పార్టీ నేత దారుణ హత్య.. ఆఫీసులోనే కాల్చిచంపిన దుండుగులు



శ్రీలంక ప్రతిపక్ష నేత లసంత విక్రమశేఖర దారుణ హత్యకు గురయ్యారు. ఆఫీసులోనే ఆయనపై గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులు జరిపినట్టు పోలీసులు వెల్లడించారు.తీరప్రాంత నగరం వెలిగామాకు చెందిన కౌన్సిల్ చైర్మన్ విక్రమశేఖర నియోజకవర్గ ప్రజలతో అక్టోబరు 22న బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమయంలో దుండగుడు తుపాకీతో లోపలికి చొరబడి పలు రౌండ్లు కాల్పులు జరిపి పారిపోయాడు. ఈ ఘటనలో లసంత తప్ప ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టామని, హంతకుడి కోసం గాలిస్తున్నామని చెప్పారు. ఈ హత్యకు గల కారణం ఏంటి? అనేది స్పష్టతలేదని పోలీసులు పేర్కొన్నారు. వెలిగమా కౌన్సిల్‌లో అధికార పార్టీతో పోరాడుతున్న సమగి జన బలవేగయ పార్టీకి చెందిన సభ్యుడు విక్రమశేఖర. కాగా, మీడియా నివేదికల ప్రకారం డ్రగ్ ముఠాలు, గ్యాంగ్‌స్టర్లతో సంబంధాలున్న ఘటనల సహా ద్వీపదేశం శ్రీలంకలో ఈ ఏడాది హింస భారీగా పెరిగింది. అధికారిక లెక్కల ప్రకారం 100కిపైగా కాల్పుల ఘటనల్లో 50 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో రాజధాని కొలంబో కోర్టు హాలులో హత్య షాక్‌కు గురిచేసింది. లాయర్ వేషంలో వచ్చిన దుండుగుడు తుపాకీతో కాల్పులు జరిపడంతో ఉలిక్కిపడ్డారు. ఇక, గతేడాది శ్రీలంక అధ్యక్షుడిగా అనురా కుమార్ దిసనాయకే బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన మొట్టమొదటి రాజకీయ హత్య విక్రమశేఖరదే కావడం గమనార్హం. దేశంలో శాంతి భద్రతలను గాడిలో పెడతానని పదవి చేపట్టిన తర్వాత దిసనాయకే హామీ ఇచ్చారు. కానీ, ఆయన వాగ్దానం నీటిమీద రాతగానే మిగిలిపోయిందని, అంతకు ముందుతో పోల్చితే ప్రస్తుతం దేశంలో హింసాత్మక ఘటనలు పెరిగిపోయాయని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నారు. మూడేళ్ల కిందట తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న శ్రీలంక ప్రజాందోళనలతో అట్టుడికిపోయింది. గతేడాది డిసెంబరులో ఎన్నికలు జరిగి.. అనురా కుమార దిసనాయకే అధ్యక్షుడిగా విజయం సాధించారు. అప్పటి నుంచి క్రమంగా లంకలో పరిస్థితుల చక్కబడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీకి చెందిన నేత హత్యకు గురికావడం సంచలనంగా మారింది.

# పుతిన్‌పై ట్రంప్ తీవ్ర ఆగ్రహం.. రష్యాపై భారీ ఆంక్షలు

ఉక్రెయిన్‌తో శాంతి చర్చల విషయంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నిజాయతీగా, నిక్కచ్చిగా వ్యవహరించడం లేదని నిర్ధారణకు వచ్చిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యాపై కఠిన చర్యలకు ఉపక్రమించారు. రష్యాకు చెందిన రెండు అతిపెద్ద చమురు సంస్థలపై భారీ ఆర్థిక ఆంక్షలు విధిస్తున్నట్లు బుధవారం ప్రకటించారు. పుతిన్‌తో జరగాల్సిన శిఖరాగ్ర సమావేశాన్ని రద్దు చేసుకున్న మరుసటిరోజే ఈనిర్ణయం తీసుకోవడం అంతర్జాతీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది. అమెరికా ట్రెజరీ విభాగం ఈఆంక్షల వివరాలను అధికారికంగా వెల్లడించింది. రష్యాకు చెందిన రోస్‌నెఫ్ట్, లుకాయిల్ అనే రెండు ప్రధాన చమురు కంపెనీలను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపింది. "అర్థం లేని ఈ యుద్ధాన్ని ముగించడానికి పుతిన్ నిరాకరిస్తున్నందున, క్రెమ్లిన్ యుద్ధ యంత్రాం గానికి నిధులు సమకూరుస్తున్న ఈ రెండు కంపెనీలపై ఆంక్షలు విధిస్తున్నాం" అని అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెస్సెంట్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. అవసరమైతే మరిన్ని కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు.కొద్ది నెలలుగా రష్యాపై కొత్త ఆంక్షలు విధించకుండా సంయమనంపాటిస్తున్న ట్రంప్,పుతిన్‌ను శాంతిచర్చలకు ఒప్పించవచ్చని భావించారు. అయితే, గత గురువారం పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడిన ఆరు రోజులకే ఆయన సహనం నశించినట్లు కనిపిస్తోంది. "మేము ఆశించినట్లుగా పుతిన్ చర్చల విషయంలో నిజాయతీగా ముందుకురాలేదు. అందుకే అధ్యక్షుడు తీవ్ర నిరాశకు గురయ్యారు" అని బెస్సెంట్ ఫాక్స్ బిజినెస్‌తో అన్నారు. చర్చల్లో పురోగతి లేకపోవడంతోనే బుడాపెస్ట్‌లో జరగాల్సిన సమావేశాన్ని కూడా రద్దు చేశారని తెలిపారు. మరోవైపు అమెరికాతో పాటు యూరోపియన్ యూనియన్ (ఈయూ) కూడా రష్యాపై కొత్త ఆంక్షలను ప్రకటించింది. 2027 నాటికి రష్యా నుంచి ద్రవీకృత సహజ వాయువు (ఎల్ఎన్‌జీ) దిగుమతిపై నిషేధం, మాస్కో ఉపయోగించే ఆయిల్‌ట్యాంకర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడం, రష్యా దౌత్యవేత్తలపై ప్రయాణ ఆంక్షలు వంటివి ఇందులోఉన్నాయి. అమెరికా, ఈయూల తాజా నిర్ణయాలతో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు ఒక్కసారిగా ఒకశాతానికి పైగా పెరిగాయి.

## ట్రంప్ ప్రతిపాదనలు సరైనవేనన్న జెలెన్‌స్కీ



ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రతిపాదనలు సమంజసమైనవని, రాజీకి ఇది ఒక మంచి ప్రయత్నమని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, దీనికి రష్యా అధ్యక్షుడు పుతిన్ అంగీకరిస్తారా లేదా అనే సందేహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని తాను ట్రంప్‌కు తెలియజేసినట్లు తెలిపారు.రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం ముగింపునకు ట్రంప్ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో యుద్ధాన్ని ఆపేందుకు ఆయన ఇటీవల కొన్ని ప్రతిపాదనలు చేశారు. సైనికులు ఎక్కడ ఉన్నారో అక్కడే యుద్ధాన్ని నిలిపివేసి చర్చలు జరపాలని ట్రంప్ సూచించారు. దీనిపై జెలెన్‌స్కీ స్పందిస్తూ ట్రంప్ ప్రతిపాదనలను సమర్థించారు.ఇటీవల ట్రంప్, పుతిన్ ఫోన్‌లో మాట్లాడుకున్నారని సమాచారం. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌లోని కీలకమైన దొన్నెట్స్క్ ప్రాంతాన్ని తమకు అప్పగించాలని పుతిన్ పట్టుబట్టినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. అదే సమయంలో తమ సేనల ఆధీనంలో ఉన్న జపోరిజియా, ఖేర్సాన్‌లను ఉక్రెయిన్‌కు అప్పగించేందుకు పుతిన్ అంగీకరించారని తెలుస్తోంది. ప్రతిగా, ఉక్రెయిన్ దొన్నెట్స్క్ ప్రాంతాన్ని సంపూర్ణంగా తమకు అప్పగించాలని ఆయన కోరినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఇరు దేశాల నేతలకు ట్రంప్ పలు ప్రతిపాదనలు చేశారు.

## ఆధునిక బానిసత్వం నుంచి విముక్తి

దశాబ్దాలుగా కొనసాగుతున్న కఫాలా వ్యవస్థను సౌదీ అరేబియా రద్దుచేసింది. దేశంలో నివసిస్తున్న లక్షలాది విదేశీ కార్మికుల జీవితాలు, హక్కులను నియంత్రించేందుకు ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థను రద్దు చేస్తూ జూన్‌లో తీసుకున్న చారిత్రక నిర్ణయంతో సంక్షేమ, కార్మిక హక్కులు మెరుగుపడుతున్నాయి. వివిధ దేశాలు... ముఖ్యంగా దక్షిణ, ఆగ్నేయాసియా దేశాల నుంచి వచ్చిన 1.3 కోట్ల మంది వలస కార్మికులకు ఈ నిర్ణయం ప్రయోజనం కలిగిస్తుంది. కఫాలా అంటే అరబ్ భాషలో 'సెన్సార్‌షిప్' అని అర్థం. దీని ప్రకారం ఉద్యోగులపై దాదాపుగా యాజమాన్యాలకే పూర్తి నియంత్రణ ఉంటుంది. ఉద్యోగం మారాలన్నా లేదా దేశం విడిచి వెళ్లిపోవాలన్నా వారిదే నిర్ణయం. న్యాయ సహాయం పొందాలన్నా యజమానుల అనుమతి తప్పనిసరి. 1950వ దశకంలోనే ఈ వ్యవస్థను ప్రవేశపెట్టారు. చమురు సాయంతో సుసంపన్నమైన గల్ఫ్ ఆర్థిక వ్యవస్థలను నిర్మించడానికి చౌకగా లభించే విదేశీ కార్మికుల వ్యవహారాల పర్యవేక్షణ నిమిత్తం తొలుత ఈ వ్యవస్థను ఉద్దేశించారు. ప్రతి వలస కార్మికుడు కఫీల్‌గా పిలవబడే స్థానిక స్పాన్సరర్ చెప్పుచేతల్లో ఉంటాడు. కార్మికుల నివాసం, ఉద్యోగం, చట్టప్రతిపత్తి వంటి విషయాలలో అతనికి అధికారం ఉంటుంది. అయితే అనేక దశాబ్దాలుగా ఈ వ్యవస్థ దుర్వినియోగం అవుతోంది. ఉద్యోగుల పాస్‌పోర్టులను యాజమాన్యాలు స్వాధీనం చేసుకోవచ్చు. వేతనాలు ఆలస్యంగా ఇవ్వవచ్చు. లేదా నిరాకరించవచ్చు. కార్మికుల కదలికలపై ఆంక్షలు విధించవచ్చు. స్పాన్సరర్ అనుమతి లేకుండా కార్మికులు ఉద్యోగాలు మారలేరు. స్వదేశానికి పోలేరు. యజమానులు తమ పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారంటూ అధికారులకు ఫిర్యాదు సైతం చేయలేదు. కఫాలా వ్యవస్థను హక్కుల సంఘాలు ఆధునిక బానిసత్వంతో పోలుస్తాయి.

## అమెరికా అధ్యక్ష భవనం వద్ద కలకలం..



అగ్రరాజ్యం అమెరికా అధ్యక్ష భవనమైన శ్వేత సౌధం వద్ద మరోసారి భద్రతా లోపం ఘటన జరిగింది. వైట్‌హౌస్ ప్రధాన ద్వారం సమీపంలో ఉన్న భద్రతా తనిఖీ కేంద్రం బారికేడ్లను ఒక కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటన జరిగిన వెంటనే అధికారులు అప్రమత్తమై కారు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం రోజు రాత్రి 10.30 గంటల సమయంలో ఈ సంఘటన జరిగింది. అయితే బారికేడ్లను ఢీకొట్టిన కారు మేరీల్యాండ్ లైసెన్స్ ప్లేట్ కలిగిన 2010 అకురా టీఎస్ఎక్స్ మోడల్‌గా గుర్తించారు. కారును ఢీకొట్టడానికి ముందు ఆ కారును రహస్యంగా గమనించినట్లు అధికారులు తెలిపారు. ఈ భద్రతా లోపం జరిగిన సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భవనం లోపలే ఉన్నట్లు సమాచారం. అయితే ప్రమాదం జరిగిన వెంటనే భద్రతా అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని కారును స్వాధీనం చేసుకున్నారు. సీక్రెట్ సర్వీస్ అధికారులు డ్రైవర్‌ను వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అయితే డ్రైవర్ వివరాలపై, అతని ఉద్దేశంపై అధికారులు ఇంకా ఎలాంటి స్పష్టతను ఇవ్వలేదు. అతను కావాలనే వైట్‌హౌస్‌ను లక్ష్యంగా చేసుకుని కారును ఢీ కొట్టారా లేక ఇది అనుకోకుండా జరిగిన ప్రమాదమా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన నేపథ్యంలో వైట్‌హౌస్‌కు వెళ్లే రహదారి మార్గాన్ని తాత్కాలికంగా మూసివేశారు. కాగా ప్రస్తుతం వైట్‌హౌస్‌లోని ఈస్ట్ వింగ్‌లో మరమ్మత్తు పనులు జరుగుతున్నాయి.

## దేశ రాజధాని ఢిల్లీలో సంచలనం..

ఎన్‌కౌంటర్‌లో నలుగురు గ్యాంగ్‌స్టర్లు హతం

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో సంచలనం చోటుచేసుకుంది. రోహిణి ప్రాంతంలో గ్యాంగ్‌స్టర్లు సంచరిస్తున్నారనే సమాచారం మేరకు రంగంలోకి దిగిన ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు బిహార్ పోలీసులతో కలిసి జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో బిహార్‌కు చెందిన నలుగురు బడా గ్యాంగ్‌స్టర్లు హతమయ్యారు. మృతుల్లో గ్యాంగ్‌లీడర్ రంజక్ పాఠక్ (25), బిమ్లేష్ మహతో అలియాస్ బిమ్లేష్ సాహ్ని (25), మనీష్ పాఠక్ (33), అమన్ ఠాకూర్ (21) ఉన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌కు సంబంధించి మరింత సమాచారం ఇంకా తెలియాల్సిఉంది. కాగా, బిహార్‌లో అనేక తీవ్రమైన నేరాల్లో మోస్ట్ వాంటెడ్‌గా ఈ నలుగురు నిందితులు 'సిగ్మా ఎండ్ కంపెనీ' పేరుతో ఓ గ్యాంగ్‌ను నడిపుతూ అరాచకాలు సృష్టించారు. అయితే, వారిపై స్వరాష్ట్రంలో పెద్ద ఎత్తున కేసులు నమోదు అవ్వడంతో సొంత రాష్ట్రాన్ని వదిలి ప్రస్తుతం ఇతర రాష్ట్రాల్లో తలదాచుకుంటున్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ ఢిల్లీలో జరిగిన ఈ భారీ ఎన్‌కౌంటర్ ప్రస్తుతం దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.

## దళితులను కొట్టి మూత్రం తాగించారు..



న్యూఢిల్లీ: బీజేపీ పాలనలో ఉన్న మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లో దళితులపై దాష్టీకాలు ఆగడం లేదు. డ్రైవర్‌గా ఉద్యోగం మానేసినందుకు ఓ 25 ఏళ్ల దళిత యువకుడిని అపహరించి చితకబాదిన కొందరు వ్యక్తులు అతని చేత బలవంతంగా మూత్రం తాగించిన దారుణ ఘటన మధ్యప్రదేశ్‌లోని భీండ్ జిల్లాలో జరిగింది. ఉత్తరప్రదేశ్‌లోని లక్నో శివార్లలో జరిగిన మరో ఘటనలో దీపావళి పండుగ నాడు ఓ ఆలయం వద్ద మూత్ర విసర్జన చేసిన ఓ వృద్ధ దళితునిపై దాడి చేసిన గ్రామస్థులు అతని చేత అదే ప్రదేశంలో నేలను నాకించారు. మధ్యప్రదేశ్ పోలీసుల కథనం ప్రకారం తన వద్ద డ్రైవర్‌గా పని మానేసినందుకు ఓ దళిత వ్యక్తిపై కోపం పెంచుకున్న ప్రధాన నిందితుడు అతడిని నిర్బంధించి దాడి చేయడమేగాక బలవంతంగా మూత్రం తాగించాడు. బాధితుడు దవాఖానలో చికిత్స పొందుతున్నాడని, దర్యాప్తు కొనసాగుతోందని ఓ అధికారి మంగళవారం తెలిపారు. బాధితుడి ఫిర్యాదు ప్రకారం సోమవారం గ్వాలియర్‌లో ముగ్గురు వ్యక్తులు అతడిని అపహరించి భీండ్‌కు తీసుకెళ్లారు. అక్కడ అతడిని చితకబాది మూత్రం తాగించారు. బాధితుడిని అపహరించి కారులో తీసుకెళుతున్నప్పుడు ఒకసారి, అకుట్‌పురా గ్రామంలో గొలుసులతో కట్టేసి మరోసారి అతని చేత బలవంతంగా మూత్రం తాగించారని ఏఎస్పీ సంజీవ్ పాఠక్ మీడియాకు తెలిపారు. ప్రధాన నిందితుడు సోనూ బారువా వద్ద డ్రైవర్‌గా పనిచేసిన బాధితుడు ఇటీవల ఉద్యోగం మానేశాడని ఆయన చెప్పారు. లక్నో శివార్లలో జరిగిన ఘటనలో కూడా నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బాధిత దళిత వృద్ధుడికి ఉబ్బసం వ్యాధి ఉందని, దగ్గినపుడు హఠాత్తుగా మూత్ర విసర్జన జరిగిందని అతని కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా వృద్ధుడి చేత నేలను నాకించలేదని, కేవలం తలను మాత్రం నేలను తాకించానని నిందితుడు వాదించాడు. ఈ ఘటన యూపీలో రాజకీయ వివాదాన్ని రాజేసింది. అధికార బీజేపీ రాష్ట్రంలో దళిత వ్యతిరేక వాతావరణాన్ని వ్యాప్తి చేస్తోందని విపక్షాలు ఆరోపించాయి.

## కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలు మూసివేత.. ఉఖీమఠ్‌కు కేదారేశ్వరుడు..!



ఉత్తరాఖండ్: ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలను మూసివేశారు. శీతాకాలం నేపథ్యంలో భాయ్ దూజ్ పండగ రోజున శాస్త్రోక్తంగా ఆలయ తలుపులను మూసివేయడం ఆనవాయితీగా వస్తున్నది.ఆలయాన్ని మూసివేయనున్న నేపథ్యంలో పూలతో అందంగా అలంకరించారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి సైతం ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. గురువారం వేకువ జామున 4 గంటలకు ఆలయ తలుపులు మూసివేసే ప్రక్రియను ప్రారంభించారు. ఉదయం 4 గంటలకు ప్రత్యేక పూజలు ముగిసిన తర్వాత ద్వారాలను మూసివేసి.. పంచముఖి డోలి యాత్ర ఉఖీ మఠ్‌కు బయలుదేరింది. ఆరు నెలల పాటు బాబా కేదార్ ఉఖిమఠ్‌లోని ఓంకారేశ్వర్ ఆలయంలో కేదారేశ్వరుడు పూజలందుకోనున్నాడు. కేదార్‌నాథ్ ఆలయ తలుపులు మూసివేత అనంతరం స్వామివారిన పంచముఖి ఉత్సవ డోలి యాత్రగా తరలించారు. ఈ డోలి యాత్ర సందర్భంగా వేలాది మంది భక్తులు ఇండియన్ ఆర్మీ బ్యాండ్‌తో కలిసి నృత్యాలు చేశారు. ఈ ఏడాది కేదార్‌నాథ్ యాత్ర సందర్భంగా 17.39లక్షల మంది భక్తులు బాబా కేదార్‌ను దర్శించుకున్నారు. ఆలయ ద్వారాలు తెరిచిన నాటి నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. బుధవారం సాయంత్రం దాదాపు ఐదువేల భక్తులు దర్శించుకున్నారు. ఇప్పటికే కేదార్‌నాథ్‌లో భారీగా చలి పెరిగింది. బుధవారం మధ్యాహ్నం మంచు కురిసింది.

## కుదిరిన ఏకాభిప్రాయం.. మహాకూటమి సీఎం అభ్యర్థిగా తేజస్వీ యాదవ్



పాట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తొలి విడత ఎన్నికల సమయం సమీపిస్తున్నప్పటికీ విపక్ష మహాఘట్‌బంధన్‌లో సీట్లలొల్లి ఇంకాకొనసాగుతూనే ఉన్నది. ఏ పార్టీ ఎన్ని స్థానాల్లో పోటీ చేస్తున్నదనే స్పష్టత రానప్పటికీ.. ముఖ్యమంత్రి అభ్యర్థిపై కూటమి పార్టీలు ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తున్నది. ఆర్జేడీ ముఖ్య నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్‌పై పార్టీలు ఏకాభిప్రాయానికి వచ్చాయని, ఆయన సారథ్యంలోనే ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందుకు వెళ్లాలని నిర్ణయించాయని సమాచారం. తేజస్వీని ముఖ్యమంత్రి అభ్యర్థిగా నేడో రేపో ప్రకటించే అవకాశం ఉందని ఆర్జేడీ వర్గాలు వెల్లడించాయి. ఇకపై మహాఘట్‌బంధన్‌లోని అన్ని రాజకీయ పక్షాలు 'లెట్స్ గో బీహార్, లెట్స్ చేంజ్ బీహార్' నినాదాన్ని వినిపించనున్నాయని తెలిపాయి. ఇదే విషయాన్ని కాంగ్రెస్ ఎంపీ అఖిలేష్ ప్రసాద్ సింగ్ గత శుక్రవారం ధ్రువీకరించిన విషయం తెలిసిందే. కాగా, కూటమిలో నెలకొన్న గందగోలాన్ని నివారించేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం రంగంలోకి దిగింది. రాజస్థాన్ మాజీసీఎం, సీనియర్ నేత అశోక్ గెహ్లాట్‌ను పాట్నాకు పంపించింది. ఆయన తేజస్వీతో బుధవారం రాత్రి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మహాఘట్‌బంధన్‌లోని పార్టీల సీట్ల వ్యవహారంపై చర్చించినట్లు తెలుస్తున్నది. ఈ సందర్భంగా 243 స్థానాల్లో 5 నుంచి 10 స్థానాల్లో మిత్రపూర్వక పోటీ పెద్ద విషయమేమీ కాదని ఆయన వ్యాఖ్యానించారు. అయితే బీహార్‌లోని 243 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 6, 11 తేదీల్లో పోలింగ్ జరుగనుండగా, నవంబర్ 14న ఎన్నికల ఫలితాలు వెలువడతాయి.

# సంపాదకీయం

## 42 శాతంతో ఏం ప్రయోజనం?

స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% కాదు 50% ఇచ్చినా మళ్లీ ఈయన గెలిచాక అయ్యా అంటూ రెడ్డి దగ్గరకే పోవాలి. అసెంబ్లీ, పార్లమెంట్ మొత్తం అగ్రవర్ణాలు ఆక్రమించుకొని బీసీలకు గ్రామ పంచాయతీ లెవెల్లో 42% ఇస్తే ఏంది 50% ఇస్తే ఏంది? 50% పైన ఉన్న బీసీలు గ్రామ పంచాయతీల్లో ఉండాలి, 10% కూడా లేని అగ్రవర్ణాలు అసెంబ్లీ, పార్లమెంట్లో ఉండాలి. బీసీలు ఎప్పుడైతే రెడ్లకు, దొరలకు జై కొట్టడం, జోకడం ఆపి ఆలోచించడం మొదలు పెడతారో అప్పుడే బీసీలు సామాజికంగా, రాజకీయంగా ముందుంటారు. మా రెడ్డి దొర ఇంతా, మా రెడ్డి సాబ్ అంతా అని ఆకాశానికి ఎత్తడం ఆపి అసలు మా జనాభా ఎంత, మాకు రావలసిన వాటా ఎంత అని ఆలోచించి అడగడం మొదలు పెట్టండి. ఇప్పుడూ బీసీలకు ఇచ్చే 42% వాటాకు కూడా రెడ్డి, దొరనే అడ్డుపడుతున్నాడు అని బీసీ సమాజం తెల్సుకోవాలి. జోకుడుతనం బంజేసుకోండి, ఆలోచించే తత్వం, ప్రశ్నించే తత్వం అలవాటు చేసుకోండి. జోకుడు రాజకీయాలు ఎప్పుడూ నిన్ను ఒకడి కింద బానిసగానే ఉంచుతాయి. 50% ఉన్న మనల్ని 10% లేని వాళ్లు తరాలుగా మనల్ని పాలించడం ఏంది? మనకు రాజ్యం కావాలి మనకు మన వాటా కావాలి అని చదువుకున్న వాడిగా ఎప్పుడైతే ఆలో చిస్తావో అప్పుడే అసలైన ఉద్యమం. మనకు కావాల్సింది చట్టసభలో మన వాటా. అసెంబ్లీ, పార్లమెంట్‌లో మా వాటా ఎంత? అని ప్రశ్నించిన నాడు అసలైన బీసీ ఉద్యమం మొదలవుతుంది. బీసీల సామాజిక, విద్యా, ఆర్థిక, రాజకీయ స్థితుల్లో గత 77 ఏండ్లుగా ఆశించిన మార్పు జరగలేదు. ఇప్పుడు తాజాగా తెలంగాణలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పన అంశం తెరమీదికి వచ్చింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆర్డినెన్స్ ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కావడం దాదాపు అసంభవం. ఎట్టి పరిస్థితుల్లోనూ మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని చట్టం చెబుతోంది. 2019 ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీలకు 26.19 శాతం, బీసీలకు 23 శాతం రిజర్వేషన్లను అమలు పరిచారు. ఇప్పుడు బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలని తీర్మానించారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇవ్వడానికి వీల్లేదని చట్టం కరాఖండిగా చెబుతూ ఉంటే ఆర్డినెన్స్ ద్వారా అమలు చేస్తామని బీసీలను మభ్య పెడుతున్నారు. నిజానికి ఈ ఆర్డినెన్స్ జారీ చేయడానికి కూడా రాజ్యాంగం ఒప్పుకోదు. ఎందుకంటే ఏదైనా అంశం రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నట్లయితే అదే అంశంపై గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేయడానికి వీల్లేదని చట్టం చెబుతున్నది. ఇప్పటి వరకు ఒక్క తమిళనాడు మినహా ఏ రాష్ట్రంలోనూ రిజర్వేషన్లు 50 శాతానికి మించి అమలు కావడం లేదు. ఇటీవల ఝూర?ండ్ రాష్ట్రం పెంచడానికి ప్రయత్నిస్తే కూడా దానికి అనుమతి లభించలేదు. తమిళనాడులో రిజర్వేషన్లు షెడ్యూల్-9లో చేర్చారు కాబట్టి అక్కడ 69 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. షెడ్యూల్-9లో ఏదైనా అంశాన్ని చేర్చితే దానిపై కోర్టులు జోక్యం చేసుకోకూడదనే రక్షణ లభిస్తుంది. మన బీసీల వాటాల గురించి, హక్కుల గురించి మాట్లాడేందుకు మనవాళ్లు ఎవరు అక్కడ ఉండరు.. ఉన్నా కూడా అగ్రవర్ణాల దర్శకత్వంలో ఉంటారు. పార్లమెంట్ మొత్తం అగ్రవర్ణాలతో నిండి ఉంది కాబట్టి ఏ లెక్కలు లేకుండా ఏ చప్పుడు లేకుండా ఈడబ్ల్యూఎస్ 10% చట్టంగా చేసి వడ్డిస్తున్నారు. అత్యధికంగా ఓటు బ్యాంకు ఉన్న ఓ నా బీసీల్లారా హేతుబద్ధంగా ఆలోచించండి. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంపుదల కోసం పోరాడే కన్నా అసలు బీసీలకు రిజర్వేషన్లే లేని చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం ఎందుకు పోరాడకూడదు? బీసీలను పండగలు, సంప్రదాయాలు అంటూ మెదడు నిండా బ్రాహ్మణ భావజాలం నింపి మనకు రావాల్సిన హక్కులు, వాటాలు వాళ్లు తింటూ కనీసం ప్రశ్నించే ఆలోచన కూడా రాకుండా మనల్ని మన మెదడును వాళ్ల అధీనంలోకి తీసుకున్నారు.

ఇది తరతరాల నుండి బీసీలను సామాజికంగా, రాజకీయంగా మోసం చేస్తూ వస్తున్న అగ్రవర్ణాల కుట్ర. బానిసత్వం సంకెళ్ల రూపంలోనే కాదు సంస్కృతి రూపంలో కూడా ఉంటుంది. అప్పుడు ఎప్పుడో జరిగిన 1931లో జనాభా లెక్కల ఆధారంగా ఇప్పటికీ 50% పైన ఉన్న బీసీలకు 27% రిజర్వేషన్లు ఇస్తున్నారు. మరి ఏ లెక్కల ఆధారంగా 10% కూడా లేని అగ్రకులాలకు ఈడబ్ల్యూఎస్ అని 10% శాతం ఇస్తున్నారు? శతాబ్ద కాలంగా (1931) కులగణన చేయకపోవడం, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు సరిగా అమలు కాకపోవడం, క్రిమిలేయర్ విధాన ఆర్థిక పరిమితి ఇలా అనేక అంశాలలో బీసిలకు జరుగుతున్న అన్యాయాలు ఎదురుకోవడానికి వారిని ఒక్క తాటిపైకి తెచ్చి బలంగా కూడగడుతున్నాయి. ఈరోజు ఉనికిలో ఉన్న అన్ని పార్టీలు బీసీ బంద్‌కు మద్దతు ఇచ్చాయి. మరి బీసీలు యుద్ధం చేయాల్సింది ఎవరి మీద, ఎవరు బీసీలకు శత్రువులు? అనేది ఖచ్చితంగా ఆలోచించాలి. అందరూ శాకాహారులే మరి కోడిని తిన్నది ఎవరు అన్నట్టు ఉంది.

# జర్నలిస్టులకు ఆదర్శం జిఎస్ వరదాచారి

వయోధిక పాత్రికేయులు, వయోధిక పాత్రికేయ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు, జి. ఎస్. (గోవర్ధన సుందర) వరదాచారి నిబద్ధత కలిగిన జర్నలిస్టు, ఎందరో గ్రామీణ జర్నలిస్టులకు మార్గ నిర్దేశనం చేశారు. చాలా మంది జర్నలిస్టులకు దిక్కూ, దిక్సూచి. వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్, హౌసింగ్ సొసైటీ , ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ తో పాటు తెలుగు యూని వర్సిటీలో కూడా తన సేవలను అందించారు.జి.ఎస్. వరదాచారి సీనియర్ తెలుగు భాషా సినీ విమర్శకుడు, పాత్రికేయులు.1988లో పదవీ విరమణ చేసే వరకు ఆంధ్రభూమి పత్రికకు సహ సంపాదకుడిగా ఉన్నారు. వరదాచారి 1932, అక్టోబరు 24న నిజామాబాదు జిల్లాలోని ఆర్మూరులో జన్మించారు. నిజాం పాలనలో బాల్యమంతా గడిపిన వరదాచారి, ఉస్మానియా విశ్వ విద్యాలయంలో డిగ్రీ, పి.జి. డిప్లమా ఇన్ జర్నలిజం చదివారు. తరువాత కొంతకాలం 'ది హిందూ' పత్రికలో ఇంటర్న్‌షిప్ చేశారు. 'కృష్ణా పత్రిక'ను తొలిసారిగా చదివిన వరదాచారి ఆ పత్రికకు పాఠకులుగా మారి, 1948లో ఆంధ్ర జనత పత్రికతో తన జర్నలిజం వృత్తిని ప్రారంభించారు. జర్నలిజం డిగ్రీతో ప్రవేశించిన అతికొద్ది మంది జర్నలిస్టులలో వరదాచారి ఒకరు. నాన్ ముల్కీ సంఘటనలు, ఆంధ్రప్రదేశ్ అవతరణ తరువాత జరిగిన చరిత్రకు ప్రత్యక్ష సాక్షిగా ఉన్న వరదాచారి రాసిన సంపాదక లేఖగా పంపిన 'స్వతంత్ర' అనే రచనను పత్రిక వ్యాసం రూపంలో ప్రచురించింది. అదే ఆయన తొలివ్యాసం. ఆంధ్రభూమి, ఈనాడు పత్రికల్లో జర్నలిస్టుగా పని చేశారు. తెలుగు భాషోద్యమ సమాఖ్య ఉపాధ్యక్షుడిగా ప్రభుత్వంలో తెలుగు భాష వినియోగం కోసం పోరాడారు. తెలుగు విశ్వ విద్యాలయంలో జర్నలిజం విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాత్రికేయ రంగంలో తెలుగు విశ్వ విద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. పత్రకార్ శిరోమణి బిరుదు (మొట్ట మొదటి హిందీ పత్రిక ఉదంత మార్తాండ్ 150వ వార్షికోత్సవం సందర్భంగా 1976, నవంబరు 26న కోల్‌కతాలో జరిగిన సర్వ భాష పత్రకార్ సమ్మేళనంలో), దాసరి గోల్డ్ మెడల్ ఉత్తమ ఫిల్మ్ జర్నలిస్ట్, (1986), పత్రికా రచనాచార్య బిరుదు (అక్టోబర్ 24, 1992న షష్టిపూర్తి కార్యక్రమంలో కిన్నెర సంస్థ), తెలుగు విశ్వవిద్యాలయం జర్నలిజంలో ప్రతిభా పురస్కారం (1999), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఉత్తమ జర్నలిస్ట్‌గా విఆర్ నార్ల జీవన



సాఫల్య పురస్కారం - 2005, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఉగాది పురస్కారం (2006), తెలుగు విశ్వ విద్యాలయం గౌరవ పురస్కారం (26 ఫిబ్రవరి 2007) అందుకున్నారు. 1956 జూన్ నుండి - 1961 మార్చి వరకు ఆంధ్ర జనత పత్రికలో అసిస్టెంట్ ఎడిటర్ గా, 1961నుండి 1982 వరకు ఆంధ్రభూమి దినపత్రికలో... న్యూస్ ఎడిటర్ గా విశ్రాంతులు (చాలాకాలం 'ఆయనే ఆంధ్రభూమి, ఆంధ్రభూమే ఆయన' అనే పేరు ఉండేది), 1983 నవంబర్ 21నుండి 1988 డిసెంబర్ 26 వరకు ఈనాడు దినపత్రిక ఉప సంపాదకులుగా,1963-64 జర్నలిస్టుల సహకార గృహ నిర్మాణ సంఘం అధ్యక్షుడుగా, 1964-1966 ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూని యన్ ప్రధాన కార్యదర్శిగా, 1980-1981 అధ్యక్షులుగా, 1980-81 ప్రెస్ క్లబ్ స్థాపక కార్యదర్శిగా, 1975-78 ఎ.పి. సినీగోయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, 1977 నుంచి. జర్నలిస్ట్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా, రచన జర్నలిజం కళాశాల నిర్వహణ మండలి సభ్యత్వం కలిగి, 23 డిసెంబర్ 1988 డిసెంబర్ 23 నుండి సుదీర్ఘ కాలం తెలుగు విశ్వ విద్యాలయంలో జర్నలిజంలో విజిటింగ్ ప్రొఫెసర్ గా పని చేశారు. రాష్ట్ర ప్రభుత్వ చలన చిత్ర సబ్సిడీ కమిటీ ఉన్నంత కాలం (1976-78) సభ్యత్వం,. జాతీయ చలన చిత్రాభివృద్ధి సంస్థ వారి స్క్రిప్టు కమిటీ సభ్యత్వం, తెలుగు అకాడమీ వారి పరిపాలనా న్యాయ పదకోశం - సలహా సంఘ సభ్యత్వం - 1981 రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన సాంస్కృతిక వ్యవహారాల రాష్ట్ర సలహా మండలి సభ్యత్వం 1981. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ సభ్యత్వం - 1999-2001 నందీ చలన చిత్రాల అవార్డుల కమిటీ సభ్యత్వం కలిగి ఉన్నారు. ఇలాగేనా రాయడం, దిద్దుబాటు , నార్ల వెంకటేశ్వరరావు , మన పాత్రికేయ వెలుగులు, జ్ఞాపకాల వరద, నూరేళ్ళ పత్రికా రచన, తెలుగు పత్రికల పుట్టుక ... తదితర రచనలతో పాటు జర్నలిజం కోర్సు పుస్తకాలు కూడా రాశారు. ఇందిరాగాంధీ ఓపెన్ యూనివర్సిటీ పి.జి.డిప్లొమా విద్యార్థుల కోసం భారత రాజ్యాంగం- డా. బి.ఆర్. అంబేద్కర్, పాఠ్యాంశం, సార్వత్రిక విశ్వ విద్యాలయం వారికోసం పత్రికా చట్టాలు పాఠ్యాంశం రాశారు. అనేక పుస్తకాలకు సంపాదక మండలి సభ్యులుగా (పత్రికా పదకోశం) ఉన్నారు. రేడియో టీవీలలో అనేక ప్రసంగాలు, చర్చా గోష్ఠులు, తదితర కార్యక్రమాలతో బాటు పొలికేక, ప్రజాతంత్ర, తరుణ, కిరీటి వంటి తెలుగు పత్రికలలో, స్టైలైన్ ఇంగ్లీషు దిన పత్రికలో సినిమా శీర్షిక నిర్వహించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం, తిరుపతి మహిళా విశ్వ విద్యాలయం, కాకతీయ విశ్వవిద్యాలయం, జర్నలిజం బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యత్వం కలిగి ఉన్నారు. నిజాన్ని నిర్భయంగా చెప్పటం ఆయన నైజం. తెలుగు దినపత్రికల్లో వస్తున్న భాషా దోషాలను, సంపాదకీయాల్లో దొర్లే గుణదోషాలను ఎత్తి చూపే ఒక శీర్షికను దిద్దుబాటు పేరుతో ఎంవిఆర్ శాస్త్రి సంపాదకత్వంలో నిర్వహించగా, ఆయన నాలుకకు పదును ఎక్కువ కాగా, తమ కలానికీ ఉన్న పదును ఎలాంటిదో చూపారు. 2022 నవంబర్ 3న వరదాచారి ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.వరదాచారికి హర్ష, శ్రీవాత్సవ ఇద్దరు కుమారులు, శుభ, సౌమ్య ఇద్దరు కుమార్తెలు. ధర్మపురి క్షేత్ర వైష్ణవ కుటుంబీకులు సరోజనను వివాహం చేసుకున్న వరదాచారి, తన కుమారునికి మళ్ళీ అదే కుటుంబ సంబంధం అమ్మాయిని కోడలుగా చేసుకోవడం ద్వారా క్షేత్రంతో విడదీయని సంబంధ బాంధవ్యాలు ఏర్పడ్డాయి. అలా సీనియర్ జర్నలిస్ట్ రామచంద్ర మూర్తి ద్వారా వరదాచారిని కలుసుకునే భాగ్యం పురాకృత సుకృతంగా నేను భావిస్తాను.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# శాంతిస్థాపనలో ఐరాస విఫలమైందా?



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

2వ ప్రపంచయుద్ధం నేర్పిన గుణపాఠాలను పునాదులుగా చేసుకొని 26 జూన్ 1945 రోజున 51 దేశాలు తీసుకున్న నిర్ణయంతో 24 అక్టోబర్ 1945 రోజున ఐక్యరాజ్యసమితి (ఐరాస) స్థాపించబడే ఒక సంస్థ అనివార్యంగా ఏర్పడింది. 'యునైటెడ్ నేషన్స్' అనే పదాన్ని అప్పటి అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్ రూపొందించారు. అమెరికాలోకి న్యూయార్క్ ప్రధాన కేంద్రంగా ప్రారంభమైన ఐరాసలో నేడు 193 (రెండు పరిశీలన దేశాలుగా ఉండగా) దేశాలు సభ్యత్వాన్ని కలిగి ఉన్నాయి. స్వతంత్ర దేశాలుగా గుర్తింపు పొందని నార్థ్ సైప్రస్, సొమాలిల్యాండ్, అబ్ఖాజియా లాంటి రాజ్యాలకు ఐరాస సభ్యత్వం ఇవ్వలేదు. వాటికన్ సిటీ, పాలస్తీనాలు సభ్యత్వాన్ని పొందలేదు. గత 80 సంవత్సరాలుగా ప్రపంచ దేశాల మధ్య విభేదాలను పరిష్కరించే తటస్థ వేదిక రూపంలో మధ్యవర్తిత్వం వహిస్తూ, పలు వివాదాల పరిష్కారానికి నిర్విరామం కృషి చేస్తూ, మానవాళికి కరోనా మహమ్మారి లాంటి ప్రకృతి విపత్తు జరిగినపుడు ప్రజలను చైతన్యపరిచే ఐక్యరాజ్యసమితి '"ఎనిమిది దశాబ్దాల వ్యవస్థాపక వేడుకలు' చేసుకుని శతాబ్ది ఉత్సవాల స్థాయికి ఎదగడానికి ఉవ్విళ్లూరుతూ విశ్వ మానవలికి సేవలు అందించడం సంతోషదాయకం. ఐరాస జనరల్ అసెంబ్లీ తీర్మానం ప్రకారం ప్రతియేటా 24 అక్టోబర్ రోజున సభ్యదేశాలు "ఐక్యరాజ్యసమితి దినోత్సవాన్ని" ఘనంగా నిర్వహించుట జరుగుతోంది. ప్రపంచ మానవాళిని విపత్తులు, పలు యుద్ధాలు, వాతావరణ ప్రతికూల మార్పులు కల్లోల పరుస్తున్న వేళ, దేశాలన్ని ఆర్థిక, సామాజిక, ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న అకాలంలో ఐరాస 79వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకోవలసి వస్తున్నది. అత్యవసర సమయాల్లో సత్వరమే స్పందిస్తూ, ప్రపంచ దేశాలకు తగు పరిష్కారాలను సూచిస్తూ, ప్రపంచశాంతి స్థాపన యజ్ఞంలో తన వంతు బాధ్యతలను నిర్వహిస్తున్న ఐరాస సేవలు ప్రశంసనీయమని కొనియాడబడుతున్నప్పటికీ ప్రస్తుతం కొనసాగుతున్న ఉక్రెయిన్-రష్యా, ఇజ్రాయిల్ -పాలస్తీనా యుద్ధాలకు మధ్యవర్తిత్వం సఫలం కాకపోవడం, పేపర్ టైగర్‌గా మారడంతో ఐరాస ఉనికి ప్రశ్నార్థకంగా మారిందని విమర్శలు వింటున్నాం. ఐరాస అధికార భాషలుగా అరాబిక్, చైనీస్, ఇంగ్లీష్, ఫ్రెంచ్, రష్యన్ మరియు స్పానిష్‌లు గుర్తించబడ్డాయి. ఐరాసలో ముఖ్యమైన 6 విభాగాలలో జనరల్ అసెంబ్లీ, సెక్యూరిటీ కౌన్సిల్, ఎకనమిక్ అండ్ సోషల్ కౌన్సిల్, ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్, సెక్రటేరియట్ మరియు ట్రస్టీషిప్ కౌన్సిల్‌లు (క్రియాశీలంగా లేదు) వస్తాయి. ఐరాస ప్రధాన విధులలో అంతర్జాతీయ శాంతి మరియు భద్రతల స్థాపన, దేశాల మధ్య స్నేహబంధాలను నెలకొల్పడం జరుగుతున్నది. దేశాల మధ్య నెలకొన్న ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక మరియు మానవీయ సమస్యకు పరిష్కారాలు చూపుతూ, మానవహక్కులను కాపాడుతూ మౌలిక స్వేచ్ఛను కల్పించడం జరుతున్నది. విపత్తులు, యుద్ధాలు విజృంభించిన వేళ ప్రజలను జాగృత పరచడం, పర్యావరణ కాలుష్య నియంత్రణ, భూగోళాన్ని పరిరక్షించడం లాంటి అతి ముఖ్యమైన అంశాలలో ప్రపంచ దేశాలను చైతన్య పరచడం జరుగుతున్నది. దేశాల మధ్య సమానత్వం, నమ్మకాలను గౌరవించడం, దేశ అంతర్గత సమస్యలకు దూరంగా ఉండడం, సరిహద్దు వివాదాలను శాంతియుతంగా పరిష్కరించడం లాంటి సూత్రాల ఆధారంగా ఐరాస పని చేస్తున్నది. ఐరాసకు అవసరమైన నిధులను సభ్యదేశాలే అందిస్తాయి. ఐరాసలో ముఖ్య ఏజన్సీలుగా యునిసెఫ్, ఐయల్‌ఓ, యఫ్‌ఏఓ, డబ్ల్యూహెచ్‌ఓ, ఐయంయఫ్, వరల్డ్ బ్యాంక్ లాంటి 15 ఏజన్సీలు తమ తమ విధులను నిర్వహిస్తున్నాయి. అంతర్జాతీయ శాంతి స్థాపనలో ప్రధాన భూమిక నిర్వహిస్తున్న యుయన్‌ఓ భద్రతా మండలి (సెక్యూరిటీ కౌన్సిల్)లో ఐదు అగ్రరాజ్యాలు అమెరికా, రష్యా, యుకె, ఫ్రాన్స్, చైనాలు శాశ్వత సభ్యులుగా వీటో పవర్‌ను కలిగి ఉంటాయి. భద్రతా మండలిలో మరో 10 దేశాలకు 2 సంవత్సరాల వ్యవధితో తాత్కాలిక వీటో లేని సభ్యత్వాన్ని కల్పిస్తారు. ఇండియా తాత్కాలిక సభ్యత్వ దేశంగా సేవలందించడం జరిగింది. ప్రస్తుత సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ ముఖ్య పరిపాలనాధికారిగా (సిఏఓ) సేవలందిస్తున్న ఐరాస నిర్దేశిత నియమాలను తీవ్రంగా ఉల్లంఘించిన దేశాన్ని భద్రతా మండలి సిఫార్సుతో జనరల్ అసెంబ్లీ ఆ దేశ సభ్యత్వాన్ని రద్దు కూడా చేయవచ్చు. ప్రపంచ దేశాల్లో ఒక ప్రధానమైన 145 కోట్ల జనాభాతో కూడిన దేశంగా భారత్‌కు భద్రతామండలిలో చోటు దక్కకపోవడం, చైనా లాంటి దేశాలు అడ్డుపుల్లలు వేయడం విస్మయాన్ని కలిగిస్తున్నది. ఆవిర్భావం నుంచి నేటి వరకు ఐరాస నిర్వహించిన పాత్ర ప్రశంసనీయంగా ఉంటూనే కొన్ని సందర్భాలలో నిరాశనే మిగిల్చిందని చరిత్ర చెబుతోంది. అనేక ఆటంకాలు, సవాళ్ల నడుమ తన ఉనికిని చాటుకుంటూ, ప్రపంచదేశాలలో శాంతి స్థాపన దిశగా అడుగులు వేస్తున్నది. ఐరాస చరిత్రలో ఎన్ని మైలురాళ్ళు దాటినా, కొన్ని విషమ పరిస్థితులలో తగు న్యాయం చేయలేక పోయిందనే విమర్శలను మూటకట్టుకుంది. అమెరికా - ఇరాక్‌ల మధ్య వివాదం, సూడాన్‌లో అకాల మరణాలను అరికట్టడం, నేడు కొనసాగుతున్న యుద్ధాలకు ముగింపు పలకడం లాంటి సందర్భాల్లో ఐరాస విఫలమైందని తెలుస్తున్నది. ఐరాస ఎదుర్కొంటున్న సవాళ్ళలో పేదరికం, అనారోగ్య సమస్యలు, పర్యావరణ కాలుష్యం, దేశాల మధ్య సంఘర్షణలు, మానవ హక్కుల ఉల్లంఘనలు, హింస, ఉగ్రవాదం, వ్యవస్థీకృత నేరాలు, అయుధ సంపత్తి విస్తరణ లాంటివి ముఖ్యమైనవి గుర్తించబడినవి. నేడు భీకరంగా జరుగుతున్న యుద్ధాలతో పాటు అమెరికా చైనాల మధ్య నెలకొన్న ప్రచ్ఛన్నయుద్ధ వాతావరణం ఐరాస లక్ష్యాలను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. అగ్రరాజ్యాల ఆధిపత్య ధోరణిలతో ఐరాస కార్యదక్షత అయోమయంలో పడుతున్నదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆయుధాలతో అగ్రరాజ్య స్థాయి సాధ్యపడదని, విశ్వమానవాళికి సుఖ సంతోషాలు పంచగలగడమే పెద్దరికం అవుతుందని అగ్ర దేశాలు గుర్తించాలి.

ప్రపంచశాంతి స్థాపనలో ఐరాస పెద్దన్న వలె నిలబడి, దేశాల మధ్య విభేదాలను చెరిపి, అవసరమైతే కొరడా ఝులిపి, సహకార భావనను పెంచి, ప్రపంచ కుగ్రామాన్ని సుందర నివాస ప్రదేశంగా నిర్మించాలని ఆశిద్దాం. ఐరాసను గౌరవిద్దాం, ప్రపంచశాంతికి పునాదులు వేద్దాం.

# పోలియో నిర్మూలనలో టీకా పాత్ర

ఒక రకమైన వైరస్ కారణంగా ఐదేండ్ల లోపు పిల్లలకు "పోలియో" లేదా "పోలియోమైలిటిస్ అనే వ్యాధి సోకుతుంది. పోలియో సోకిన పిల్లల్లో నాడీ వ్యవస్థ శాశ్వతంగా దెబ్బతిని, కండరాలు బిగుసుకుపోయి కదల్లేని దుస్థితిలో జీవితకాల పక్షవాత సమస్య ఉత్పన్నమై నడవలేని నిస్సహాయ దుస్థితి ఏర్పడుతుంది. ఎలాంటి చికిత్స అందుబాటులో లేని ఈ వ్యాధికి చిన్నతనంలో పోలియో చుక్కల టీకా ఔషధ మందే శరణ్యం అయ్యింది. పోలియో జబ్బు ఒకటి, రెండేళ్ళ పిల్లలకు అధికంగా వస్తుంది. కాలుషిత నీరు త్రాగడం, కాళ్ళూ చేతులు కడకపోవడం, మలం మీద వాలిన ఈగలు తిరిగి ఆహారపదార్థాల మీద వాలడం, రోగి దగ్గినపుడు లేదా తుమ్మినపుడు ఇతరులకు వ్యాపించడం, అపరిశుభ్ర ఆహారం తినడం వల్ల పోలియో వైరస్ సంక్రమిస్తుంది. అపరిశుభ్రమైన వాతావరణంలో పెరిగిన పిల్లల్లో రోగనిరోధకశక్తి బలపడే అవకాశాలు తక్కువగా ఉండడంతో పోలియో సోకే సంభావ్యత అధికంగా ఉంటుంది. పోలియో రహిత సమాజ స్థాపనకు తోడ్పడే అవగాహన పెంపొందించడానికి ప్రతి ఏట 24 అక్టోబరు రోజు "ప్రపంచ పోలియో నిర్మూలన దినం" పాటించడం ఆనవాయితీగా మారింది. 2025 ప్రపంచ పోలియో నిర్మూలన దినం ఇతివృత్తంగా "పోలియో అంతం : ప్రతి బిడ్డ, ప్రతి టీకా, ప్రతి చోట(ఎండ్ పోలియో : ఎవ్రీ చైల్డ్, ఎవ్రీ వ్యాక్సీన్, ఎవ్రీవేర్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతున్నది. ప్రపంచ పోలియో నిర్మూలన దినం సందర్భంగా ప్రభుత్వ ప్రచారాలు, మీడియాలలో ప్రసంగాలు, రోటరీ క్లబ్లులతో పాటు లయన్స్ క్లబ్బుల సభ్యుల అవగాహనా ర్యాలీలు, విద్యాలయాల్లో పోలియో సంబంధ పోటీలు, పోలియో టీకాల ఆవశ్యకత వివరణలు, పోలియోరహిత సమాజ స్థాపనకు ప్రజల్లో చైతన్య కార్యక్రమాలు లాంటివి పెద్ద ఎత్తున చేపడుతున్నారు. పోలియో సంక్రమించిన 95 శాతం రోగుల్లో వ్యాధి లక్షణాలు కనిపించవు. కొన్ని కేసుల్లో వైరస్ తీవ్రతను బట్టి విరోచనాలు, కడుపు నొప్పి, జ్వరం, గొంతు నొప్పి, తల నొప్పి, కండరాల నొప్పి, నడుం నొప్పి, చర్మంపై దద్దుర్లు, కండరాలు బిగుసుకు పోవడం, నీరసం, పక్షవాతం, శ్వాస ఇబ్బంది లాంటి వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. పోలియో తీవ్రత పెరిగితే కోమాలోకి వెళ్ళడం, చివరకు మరణం కూడా సంభవించవచ్చు. పిల్లలకు మలమూత్రాల విసర్జన పట్ల శిక్షణ ఇవ్వడం, పోలియో టీకాలను వైద్యుల సూచనల మేరకు బాల్యంలోనే ఇప్పించడం, ఈగలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవడం, నీరు కలుషితం కాకుండా చూసుకోవడం, వ్యాధినిరోధకశక్తి పెంచుకోవడం, పరిసరాల పరిశుభ్రత పాటించడం, పోషకాహారం ఇవ్వడం లాంటి నివారణ చర్యలతో పోలియో వ్యాప్తిని కట్టడి చేయవచ్చు. పోలియో వైరస్‌కు విరుగుడుగా జోనాస్ సాల్క్, ఆల్బర్ట్ సబిన్‌లు టీకా రూపొందించారు. ప్రపంచ ఆరోగ్య చరిత్రకు సవాళు విసిరిన మసూచి వ్యాధి నిర్మూలన తరువాత పోలియో అంతానికి తగు ముందు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతున్నది. నేటికి పాకిస్థాన్, అఫ్ఘనిస్థాన్, నైజీరియా లాంటి దేశాల్లో పోలియో వ్యాధి ఉండటం విచారకరం. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిరంతర కృషితో పోలియో రహిత ప్రపంచం నిర్మించేందుకు పటిష్ట అడుగులు పడుతున్నాయి. 1988లో ప్రపంచవ్యాప్తంగా 3.5 లక్షల పోలియో కేసులు గుర్తించబడినవి. భారత ప్రభుత్వం 1995లో 'పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్'ను ప్రారంభించింది. పోలియో వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించే కృషిలో భాగంగా ప్రతియోటా 24 అక్టోబర్ రోజున "ప్రపంచ పోలియో నిర్మూలన దినం" పాటించడం ఆనవాయితీగా వస్తున్నది. అధిక జనాభా, నిరక్షరాస్యత, పేదరికం లాంటి సమస్యల నేపథ్యంలో భారత్‌లో పోలియో నిర్మూలన కష్టమని భావించారు. దీనికి తోడుగా 2009లో ప్రపంచ పోలియో కేసుల్లో 60 శాతం వరకు ఇండియాలోనే బయట పడ్డాయి. ప్రభుత్వ పట్టుదలతో 2011 తరువాత పోలియో కేసులు రిపోర్ట్ కాలేదు. ఈ ప్రయత్నాల ఫలంగా 2014లోనే ప్రభుత్వ చొరవతో పాటు డబ్ల్యూహెచ్‌ఓ - రోటరీ ఇంటర్నేషనల్ - యూనిసెఫ్‌ల సహకారంతో ఇండియా పోలియోరహిత దేశమని అధికారిక ప్రకటన వెలువడింది. 2020లో విశ్వవ్యాప్తంగా పోలియో టైప్-3 నిర్మూలించబడిందని ప్రకటించడం కూడా జరిగింది. పోలియో నిర్మూలన యజ్ఞంలో ప్రతి ఒక్క పౌరుడు సైనికుడి వలె జాగ్రత్తలు తీసుకుంటూ, పసి పిల్లలకు సకాలంలో పోలియో టీకాలు ఇప్పించడం మరిచి పోరాదు. పోలియో వ్యాధికి చికిత్స లేదు, టీకాలు వేయిస్తూ నిర్మూలించడమే ఏకైక మార్గమని ప్రజల్లో అవగాహన కల్పిద్దాం. భయంకర పోలియో వైరస్‌ను ప్రపంచం నుంచి తరిమేద్దాం.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన.

♦ హాజరు పట్టికను మెడిసిన్ రిజిస్టర్ల తనకి. డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్.



ఖానాపురం, అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నర్సంపేట డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్ ఆకస్మికంగా సందర్శించి రోజువారి పేషంట్ల నమోదు రిజిస్టర్ లను వైద్యుల హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలోని మందులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై వైద్య బృందం అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని వైద్య సిబ్బందికి తెలిపారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను వ్యాధి నిరోధక టీకాలు అందుబాటులో ఉన్నాయా లేవా అని వైద్య సిబ్బంది అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఎక్కువ ప్రసవాలు అయ్యే విధంగా గర్భిణీ స్త్రీలను వైద్య సిబ్బంది ప్రోత్సహించాలని తెలిపారు. బాలింతల పరీక్షలు ఆరోగ్యం మహిళ కార్యక్రమం గురించి వైద్యం సిబ్బందిని అడిగి తెలుసుకుని వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జ్యోతి, ఫార్మసిస్టు శ్రీనివాసచారి, హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి స్టాఫ్ నర్స్ హేమలత, హెల్త్ అసిస్టెంట్ లుభాన్కర్, వేరీ, హరికిషన్, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి మండలంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్ల

♦ సమీక్ష లోటిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి



రాయపర్తి అక్టోబర్ 23( వుదయం ప్రతినిధి): రాయపర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సోషల్ మీడియా కోఆర్డినేటర్ల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి విచ్చేసిన సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి సోషల్ మీడియా కోఆర్డినేటర్లు శాలువాలతో సత్కరించీ ఘన స్వాగతం పలికారు. ఝాన్సీ రెడ్డి ప్రభుత్వ పథకాల పై ప్రజల్లో వస్తున్న స్పందన మరియు పార్టీ బలోపేతం స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు అనుసరించవలసిన వ్యూహాల పై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జెంట్స్ రెడ్డి మాట్లాడుతూప్రభుత్వ పథకాలనుప్రజల్లోవివరించి,రానున్న స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా నాయకులందరూ కలిసికట్టుగా పని చేయాలని టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డీ అన్నారు, సోషల్ మీడియా మాధ్యమాలలో వస్తున్న అసత్య ప్రచారాలు ఎండగట్టాలని, ప్రజలందరికీ ప్రభుత్వపథకాలవివరించాలన్నారు ,ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల వివరించాలన్నారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ%శీ% నిజమైన లబ్దిదారులకే పథకాలు అందిస్తుందని, ఎన్నికలు ఏదైనా గెలుపు కాంగ్రెస్ పార్టీ దే అని ధీమా వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్, రాయపర్తి టౌన్ కోఆర్డినేటర్ ఉబ్బని నవీన్,మండల కోకోఆర్డినేటర్ గుగులోత్ వెంకన్న అన్ని గ్రామాల కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు..

# జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చుదాం



జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 23(వుదయం ప్రతినిధి):జయశంకర్ జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చుదామని మిషన్ పరివర్తన్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ప్రసాద్ అన్నారు. జిల్లా సంక్షేమాధికారి జి.మల్లేశ్వరి ఆదేశాలతో మిషన్ పరివర్తన్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఏర్పాటు చేస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా పలిమేల మండలంలోని పంకెన కేజీబీవీ పాఠశాలలోని విద్యార్థులకు గురువారం మాదక ద్రవ్యాల వినియోగం, వాటి ప్రభావం, బాలల హక్కులు, సమస్యలు, చట్టాలపై , చైల్డ్ హెల్ప్ లైన్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం సమాజాన్ని, ముఖ్యంగా యువతను నాశనం చేస్తోందని,అందరి భాగస్వామ్యంతోనే మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించగలమని, ప్రతి ఒక్కరు చైతన్యవంతులై, ఈ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే మాదకద్రవ్యాల వలన కలిగే శారీరక, మానసిక, సామాజిక ప్రభావాలను ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగం జరిగితే వెంటనే డయల్ 100, 14446, 1908 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం మహిళా సాధికారత కేంద్రం ఇంచార్జి కోఆర్డినేటర్ అనూష, మమత బేటీ బచావో బేటీ పడావో పథకం పై విద్యార్థులకు అవగాహన కల్పించగా, బాలల హక్కులు, రక్షణ చట్టాలు, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలపై ,చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ కళావతి, సాయిరాం లు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాదక ద్రవ్యాల నిర్మూలన గురించి స్లోగన్ రైటింగ్ కాంపిటీషన్స్ ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం,తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ పల్లుగుల గ్రామ కమిటీ ఎన్నిక

జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 23(వుదయం ప్రతినిధి)మహాదేవపూర్ మండలం పల్గుల గ్రామంలో మహాదేవపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పర్షవేణి నగేష్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం యూత్ కాంగ్రెస్ పల్గుల నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా పల్గుల యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మంద వినోద్,ఉపాధ్యక్షుడిగా నిట్టూరి శేఖర్,ప్రధాన కార్యదర్శిగా మానేం చిన్న సాగర్,కార్యదర్శిగా పూతల చంద్ర శేఖర్,కోశాధికారిగా పానేం రాజ్ కుమార్, అధికార ప్రతినిధిగా లేతకారి శంకర్,ప్రచార కమిటీ కన్వీనర్ గా నిట్టూరి సంతోష్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పర్షవేణి నగేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐటీ, వాణిజ్యం ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాలమేరకు కమిటీని ఎన్నుకోవడం జరిగిందని అన్నారు పార్టీని భలోపేతం చేయడానికి ఉత్సహంగా పనిచెయ్యాలని, రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో సైనికుడిలా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చెయ్యాలని అన్నారు.అనంతరం నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పిఏసియస్ డైరెక్టర్ వడ్లకొండ సమ్మయ్య, గ్రామశాఖ అధ్యక్షులు మానేం మహేష్,మాజీ సర్పంచులు ఒడ్డి చంద్రయ్య, మచ్చ రాజయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు కొండగొర్ల సంతోష్, నాయకులు శంకర్, మంచినీళ్ల రాకేష్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# రక్తదానంతో మరో ముగ్గురి ప్రాణాలు కాపాడవచ్చు!

పోలీస్ కమిషనర్



హనుమకొండ, అక్టోబర్ 23(వుదయం జిల్లా ప్రతినిధి) : రక్త దానం చేయడం ద్వారా మరో ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడగలమని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని కాజీపేట డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మడికొండలోని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ సీపీ ప్రారంభించారు. ఈ శిబిరంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. వీరికి సీపీ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లను అందజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను స్మరిస్తూ రక్త దానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ప్రజలకు అభినందనలు, శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను స్మరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సిపి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిసిపి అంకిత్ కుమార్, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్, రాష్ట్ర రెడ్ క్రాస్ పాలక సభ్యుడు ఇవి శ్రీనివాస్ తో పాటు డాక్టర్లు ఇతర పోలీస్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం ప్రాకారం అభివృద్ధి పనుల పరిశీలన...

♦ జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్.



ఎస్ ఎస్ తాడ్వాయి అక్టోబర్ 23 (వుదయం ప్రతినిది)మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అభివృద్ధి పనులలో వేగం పెంచి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.గురువారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఆర్ అండ్ బి ఈ ఎన్ సి మోహన్ నాయక్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మేడారం దేవాలయం అభివృద్ధి పనులను మాస్టర్ ప్లాన్ ప్రకారం గేట్ పిల్లర్ల ఏర్పాటు చేయాలని, నాణ్యత లోపించకుండా స్టీల్, సిమెంట్ తో పుట్టింగ్ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలను చేశారు. ప్రతి రోజు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, ఆర్ ఆండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్, ఎండోమెంట్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల సేవలు త్యాగాలు సైబర్ నేరాలపై ట్రాఫిక్ నియమాలపై అవగాహన



జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 23(వుదయం ప్రతినిధి):భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా గురువారం ఓపెన్ హౌస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు జిల్లాలోని 7 పాఠశాలల నుండి సుమారు 500 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. పోలీసు అధికారులు వారికి పోలీస్ విధులు, సైబర్ నేరాలు, గంజాయి వాడకం వల్ల కలిగే అనర్థాలు, ట్రాఫిక్ నియమాలు, భరోసా, షీ టీమ్, సెక్యూరిటీ, ఆంటీ నార్కోటిక్ డ్రగ్ విభాగం, డాగ్ స్క్వాడ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఎలా ఇవ్వాలి, విచారణ ప్రక్రియ ఎలా కొనసాగుతుందనే విషయాలను కూడా వివరించారు. కొన్ని సాంకేతిక పరికరాల వినియోగాన్ని విద్యార్థులకు ప్రాక్టికల్ డెమో రూపంలో చూపించారు.డయల్ 100 విధానం, కాల్ అందిన వెంటనే పోలీసులు ఎలా స్పందిస్తారో వివరించడంతో పాటు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే, విద్యార్థులకు ఆయుధాలు, పోలీస్ చట్టాలు, సీసీ కెమెరాల ప్రాధాన్యం, ఫింగర్ ప్రింట్ పరికరాలు, ట్రాఫిక్ సేఫ్టీ, సైబర్ భద్రత వంటి అంశాలపై సవివరంగా వివరించి మార్గదర్శనం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లలో ఏకే-47, ఎస్ఎల్ఆర్, కార్బైన్, 9ఎం ఎం పిస్టల్, బీడీ టీమ్, క్లూస్ టీమ్, షీ టీమ్, భరోసా, కమాండ్ కంట్రోల్ రూమ్, సీసీ కెమెరాలు, ట్రాఫిక్ కిట్లు, స్పీడ్ లేజర్ గన్, డాగ్ స్క్వాడ్, సైబర్ క్రైమ్, డ్రగ్స్ నిరోధక పరికరాలు వంటి ప్రదర్శనలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి.పోలీస్ అధికారులు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, చట్టాన్ని గౌరవిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, సైబర్ నేరాల వలలో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం సేవలు, డయల్ 100, సైబర్ నేర ఫిర్యాదు నంబర్ 1930, గంజాయి/డ్రగ్స్ ప్రమాదాలు వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ వెంకయ్యకు సన్మానం



హనుమకొండ, అక్టోబర్ 23(వుదయం జిల్లా ప్రతినిధి) : కాకతీయ యూనివర్సిటీ జువాలజి విభాగం నూతన హెచ్ఓడి గా నియమితులైన ప్రొఫెసర్ వై వెంకయ్య ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వెంకయ్యను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె బిక్షాలు, టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వేముల రమేష్, పరిశోధక విద్యార్థి (స్కాలర్) నన్నెబోయిన రవియాదవ్, ఎమ్మెస్ఓ పబ్లికేషన్స్ అధినేత వేముల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన



లక్సెట్టిపేట,అక్టోబర్ 23(వుదయం ప్రతినిధి): పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ప్రభుత్వ పాఠశాల, ఆర్కే పాఠశాల విద్యార్థులకు పోలీస్ శాఖ కార్యకలాపాలు, నేరాల నివారణ, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర పై ఎస్ఐ సురేష్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆర్కే పాఠశాల ప్రిన్సిపాల్ అనిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

బాలుతండాలో వైద్య శిబిరం.



ఖానాపూర%శీ%, అక్టోబర్ 23 (వుదయం ప్రతినిది):సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పల్లె డాక్టర్ సునీత తెలిపారు. మండలంలోని ధర్మరావుపేట సబ్ సెంటర్ పరిధిలోని బాలుతండాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ జ్యోతి ఆదేశాల మేరకు హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి తండావాసులకు పలు రకాల పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేసి సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ లు కనకలక్ష్మి, సుజాత, భాస్కర్ ఆశా కార్యకర్తలు పద్మ తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ వేములపల్లి.



ఖానాపురం, అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి):మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు అల్లాడి కొమ్మాలు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా మృతిని చిత్రపటానికి మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు జాటోత్ రమేష్, బంధారపు శ్రీనివాస్ గౌడ్, నాయకులు జాటోత్ బాలు, జాటోత్ సదర్ లాల్, బూస కుమారస్వామి, బైటి కుమారస్వామి, మజ్జిగ కుమార్, మజ్జిగ యాకయ్య, వనం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# పలిమెల పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్



జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 23(వుదయం ప్రతినిధి) పలిమెల పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్సై జె.రమేష్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పలిమెల పోలీస్ స్టేషన్ లో పంకెన కేజీబీవీ విద్యార్థినిలకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థినిలకు పిటిషన్ మేనేజ్మెంట్, ఎఫ్.ఐ.ఆర్ రిజిస్ట్రేషన్, డయల్ 100,డ్రగ్స్ నిర్మూలన,సైబర్ క్రైమ్,పోలీస్ స్టేషన్ లో ఉన్న పలు రికార్డులు తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యమద్వితీయ యమధర్మరాజు కు ప్రత్యేక పూజలు



ధర్మపురి అక్టోబర్23(వుదయం విలేకరి):కార్తీకమాసం రెండవ రోజు యమ ద్వితీయ,భగినిహస్త భోజనం పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయ మైన యమధర్మరాజు ఆలయం లో స్వామివారికి రుద్రాభిషేకం, మన్యసూక్తం,ఆయుష్య సూక్తంతో అబిషేకం,ఆయుష్య హోమం హర తి మంత్రపుష్పం కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్,దేవస్థానం ధర్మకర్తల మండలిసభ్యులు, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ,పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ ,సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్,అర్చకులు నేరెళ్ల సంతోష్ కుమార్, వొద్దిపర్తి కళ్యాణ్ కుమార్,బొజ్జ సంతోష్ కుమార్ ,బొజ్జ సంపత్ కుమార్ , బొజ్జ రాజగోపాల్,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ఊగిపోయిన ఆర్టీసీ బస్సు టైరు..

ప్రయాణికులకు తృటిలో తప్పిన ప్రమాదం

ధర్మపురి అక్టోబర్23(వుదయం విలేకరి):ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామం వద్ద గురువారం ఆర్టీసీ పల్లెవెలుగు బస్సు వెనక టైరు ఊడిపోయింది. ధర్మపురి నుండి జగిత్యాల వైపు వస్తున్న బస్సులో సామర్థ్యానికి మించి ప్రయాణి కులు ఉండటవే దీనికి కారణమని స్థానికులు భావిస్తున్నారు. డ్రైవర్ అప్రమత్తతతో పెద్ద ప్రమాదం తప్పిందని ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# ఈనెల 26న జరిగే రైతు సదస్సు,మెగా హెల్త్ క్యాంపును విజయవంతం చేయాలి.

**మండల బాధ్యులు తక్కలపల్లి, పల్లెల్ల.**



ఖానాపురం, అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి):ఈనెల 26న హనుమకొండ హంటర్ రోడ్డులోని ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం కార్యాలయం ఆవరణలో నిర్వహించే రైతు సదస్సు, మెగా హెల్త్ క్యాంపును విజయవంతం చేయాలని మండల వెలమ బాధ్యులు తక్కలపల్లి బాబురావు, పల్లెల్ల సోమేశ్వర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా మండల వెలమ బాధ్యులు మాట్లాడుతూ ఈనెల 26న ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం కార్యాలయం ఆవరణలో ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నడిపెల్లి వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించే రైతు సదస్సు,మెగా హెల్త్ క్యాంపు గురించి ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు తక్కల్లపల్లి రవీందర్ రావు ఆదేశాల మేరకు మండలంలోని ధర్మారావుపేట, బుధరావుపేట, ఖానాపురం, రంగాపురం గ్రామంలోని వెలుమ సంఘం అధ్యక్షులు బాధ్యులు బంధువులతో సమావేశం ఏర్పాటు చేసి ఈనెల 26న ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం కార్యాలయం ఆవరణలో నిర్వహించే రైతు సదస్సు, మెగా హెల్త్ క్యాంపుకు అధిక సంఖ్యలో వెలమ బంధువులు తరలివచ్చి రైతు సదస్సు, మెగా హెల్త్ క్యాంపును విజయవంతం చేయాలని వెలమ బంధువులకు తెలుపుతూ, అలాగే నూతన సభ్యత్వం తీసుకునేవారు రెండు పాస్ ఫోటోలు ఆధార్ కార్డు జిరాక్స్ 1116 రూపాయలు నగదుగాని, ఫోన్ పే గాని, గూగుల్ పే గాని చెల్లించి పెద్దల సమక్షంలో కార్యాలయంలో సభ్యత్వం తీసుకోగలరని తెలుపుతూ, రైతు సదస్సు మెగా హెల్త్ క్యాంపుకు ఉచిత బస్సు సౌకర్యము వచ్చిన వెలమ బంధువులకు టిఫిన్, భోజన సౌకర్యం, హెల్త్ క్యాంపులో ఉచిత చెకప్ ఉచితంగా మందులను అందజేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వెలమ సంఘం అధ్యక్షుడు డివిజన్ ఉపాధ్యక్షుడు నడిపెల్లి రాజేశ్వర్ రావు.

# గత రబీ సీజన్లో రైతులు పండించిన పంటలకు వెంటనే బోనస్ చెల్లించాలి.

- ఖరీఫ్ కొనుగోలు కేంద్రాలను రైతులతో కలిసి అడ్డుకుంటాం.
- మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు.



ఖానాపురం, అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి):గత రబీ (యాసంగి) సీజన్ లో రైతులు పండించిన సన్న ధాన్యానికి బోనస్ చెల్లించకుండా ప్రస్తుత ఖరీఫ్ (వర్షాకాలం) సీజన్లో రైతులు పండించిన పంటల కొనుగోలు కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతులతో కలిసి అడ్డుకుంటామని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వము ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సన్న రకం వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు కింటాకు 500 బోనస్ అదనంగా ఇస్తామని ప్రకటించిగా రైతులు ఆశపడి దిగుబడి తక్కువ వచ్చిన పెద్ద ఎత్తున గత రబీ (యాసంగి) సీజన్లో రైతులు సన్న వరి ధాన్యాన్ని సాగు చేస్తే నేటి వరకు సన్న వరి ధాన్యానికి బోనస్ డబ్బులు రైతు ఖాతాలో జమ కాలేదని రైతుల పక్షాన ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ, తక్షణమే ప్రభుత్వము ముఖ్యమంత్రి నియోజకవర్గ ఎమ్మెల్యే మేలుకొని వర్షాకాలం పంటల కొనుగోలు కేంద్రాలకు ముందే రైతుల ఖాతాలో బోనస్ డబ్బులను జమ చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ కొనుగోలు కేంద్రాల కంటే ముందే రైతు ఖాతాలో బోనస్ డబ్బులు జమ కాకుండా రైతులతో కలిసి కొనుగోలు కేంద్రాలను అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ,రైతులకు బోనస్ అందించకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో రైతులు మహిళా రైతులు ప్రజలు అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాల్లోకి రాకుండా అడ్డుకోవాలని ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు రైతులకు మహిళలకు యువతకు మాజీ ఎంపీపీ పిలుపునిచ్చారు.

# సాటి లేరు నీకు నరేంద్రుడా....

♦ వడ్డే మంగమ్మ నర్సింలు దంపతుల నూతన గృహ నిర్మాణానికై 30,000 ఆర్థిక సహాయం

ఫరూక్ నగర్ మండలం కంసానిపల్లి గ్రామంలో ఓ నిరుపేద కుటుంబానికి చెందిన వడ్డే మంగమ్మ నర్సింలు దంపతులు నూతనంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణానికై కంసాన్పల్లి గ్రామ మాజీ సర్పంచ్ పద్మా నరేందర్ రెడ్డి 30 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామ ప్రజలే నా దైవంగా భావించి.. గ్రామ ప్రజల కోసమే నా సేవాభావం స్ఫూర్తితో ముందుకు తీసుకు వెళ్తున్న నా గ్రామ ప్రజలకు నేను ఎప్పుడు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని తెలియపరుస్తూ గ్రామంలో ప్రజల కోసం 24/7 ల పనిచేస్తానని మాజీ సర్పంచ్ పద్మా నరేందర్ రెడ్డి తెలియజేశారు..



# నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఘనంగా మోల్ దినోత్సవం.




నర్సంపేట అక్టోబర్ 23 వుదయం ప్రతినిధి. నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ రసాయన శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన డాక్టర్ కందాల సత్యనారాయణ, డాక్టర్ బద్రు భూక్య సమన్వయకర్తలుగా మోల్ దినోత్సవం (మోల్ డే) నిర్వహించుకోవడం జరిగింది. ప్రిన్సిపాల్ మల్లం నవీన్ మోల్ యొక్క ప్రాముఖ్యత, అవగాడ్రో సంఖ్య యొక్క ప్రాముఖ్యత ను వివరిస్తూ నిత్య జీవితం లో వాటి యొక్క ప్రాముఖ్యతను, ఉపయోగాలను వివరించారు. అందరూ వాటి యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బైరి సత్యనారాయణ, స్టాఫ్ సెక్రటరీ ఎంఎంకె రహీముద్దీన్,డాక్టర్ ఎమ్. రాంబాబు ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్, నిజాముద్దీన్, సతీష్, దేవేందర్, రాకేష్, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ.!

వరంగల్, అక్టోబర్ 23(వుదయం జిల్లా ప్రతినిధి) : సుదీర్ఘకాలం పాటు ప్రజా జీవితంలో ఉంటూ వరంగల్ జిల్లా ను అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ప్రజా నాయకుడు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఆయురారోగ్యాలతో ఉంటూ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని టిపిసిసి కార్యదర్శి డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆకాంక్షించారు. కొండా మురళీధర్ రావు జన్మదిన పురస్కరించుకొని వరంగల్ కాశిబుగ్గ లోని మదర్ థెరిసా వృద్ధాశ్రమంలో టిపిసిసి కార్యదర్శి డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వృద్ధులకు చెద్దర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొత్త పెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందిన మాజీ ఎమ్మెల్యే కొండా మురళీధర్ రావు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. నేనున్నానని అభయమిస్తూ వరంగల్ తూర్పు నియోజక వర్గ ప్రజల బాధలను పంచుకుంటున్న కొండా మురళీధర్ రావు రానున్న కాలంలో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.

# హై స్కూల్ విద్యార్థులు రైతు బజార్ సందర్శన



హనుమకొండ, అక్టోబర్ 23(వుదయం జిల్లా ప్రతినిధి) : ఎన్.ఇ.పి. 2020 అనుభవాత్మక విద్యా కార్యక్రమంలో భాగంగా గ్రీన్‌వుడ్ హై స్కూల్ విద్యార్థులు హన్మకొండ రైతు బజార్ ను సందర్శించారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థులు మార్కెట్ వ్యవస్థ, రైతుల కృషి, పంటల విక్రయ విధానం వంటి అంశాలను తెలుసుకున్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థులు వినియోగదారులలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పునర్వినియోగ బ్యాగ్‌ల వినియోగాన్ని ప్రోత్సహించే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు వివిధ నినాదాలతో ప్లకార్డులు ప్రదర్శించి ప్రజల్లో చైతన్యం కల్పించారు. విద్యార్థులు వివిధ కూరగాయల పేర్లు, వాటి ఆహారంలో ప్రాధాన్యత గురించి కూడా నేర్చుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, పర్యావరణ చైతన్యం, అనుభవాత్మక విద్యా విలువలు పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. స్కూల్ యజమాన్యం విద్యార్థుల చురుకైన భాగస్వామ్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి డైరెక్టర్లు భారద్వాజ్ నాయుడు, జి.ఎం. ప్రభు కుమార్, ప్రిన్సిపాల్ మంజులాదేవి, కోఆర్డినేటర్ రాజేశ్వరి ప్రోత్సాహం అందించారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్ నేతృత్వం వహించగా, 2వ తరగతి ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొని విజయవంతం చేశారు.

# బాలుతండా గ్రామ లంబాడి జేఏసీ నూతన కమిటీ ఏకగ్రీవం.

□ మండల లంబాడి జేఏసీ అధ్యక్షుడు కిషన్ నాయక్.



ఖానాపురం అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి):మండలంలోని ధర్మరావుపేట శివారు బాలుతండా గ్రామ లంబాడి జేఏసీ నూతన కమిటీ అధ్యక్షుడిగా బోడ వెంకన్ననాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల లంబాడి జేఏసీ అధ్యక్షుడు గుగులోత్ కిషన్ నాయక్ తెలిపారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ లంబాడి జేఏసీ కమిటీ అధ్యక్షుడు బోడ వెంకన్ననాయక్, ముఖ్య సలహాదారులు మంగ్యనాయక్,కో కన్వీనర్ గుగులోతు శ్రీనివాస్ నాయక్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలోమండల లంబాడి జేఏసీ సలహాదారులు జాటోత్ సదర్ లాల్, బాధవత్ బాలకిషన్, జాటోత్ బాలునాయక్ తోపాటు తండావాసులు బానోతు బాలకిషన్ నాయక్, బానోత్ వీరన్న నాయక్, తేజవత్ రమణనాయక్,గుగులోత్ సుమన్ నాయక్, భూక్య సోమ్లానాయక్, భూక్యా రవి నాయక్, లాల్ సింగ్ నాయక్, భూక్య లాలు నాయక్, బాదావత్ వీరునాయక్, భూక్య రామన్ననాయక్, బాదావత్ మంజీనాయక్, తేజావత్ కిషన్ నాయక్, తేజవత్ రామచంద్ర నాయక్, బానోత్ హరినాయక్, తేజావత్ సంతోష్ నాయక్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భారీ చేరికలు



దేవరకద్ర నియోజకవర్గం అక్టోబర్ 23( వుదయం ప్రతినిధి )దేవరకద్ర నియోజకవర్గంలో మదనపురం మండల కేంద్ర పరిధిలోని దుప్పల్లిలో బుధవారం దేవరకద్ర నియోజవర్గ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు ఆయన ఈ సమావేశంలో మాట్లాడుతూ దేవత కథని నియోజవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని అభివృద్ధిని చూసి ఇతర పార్టీ కార్యకర్తలు పార్టీలో భారీ చేరికలు జరుగుతున్నాయని పది సంవత్సరాలు టిఆర్ఎస్ చేయని అభివృద్ధి చేసి చూపిస్తున్నామని మరియు దుప్పల్లి లో ఇంతవరకు 50 ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డ్స్ 2 లక్షల రుణమాఫీ మహిళలకు ఉచిత బస్సు 200 యూనిట్లు విద్యుత్తు ఉచితంగా ఇవ్వడం సన్న బియ్యం జరుగుతుందని మరియు ఇవేగాక ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేశామని ఆయన అన్నారు ఈ పనులు చూసి కార్యకర్తలు దాదాపు టిఆర్ఎస్ పార్టీ నుండి 100 మందిపైగా కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఆయన అన్నారు టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ కడువకప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు నరేందర్ చారి ఎండి వాయిద్ పి మధు పి శివరాజ్ బత్తుల పెద్ద మాసన్న చిన్న మాసన్న కే రమేష్ జి చంద్రశేఖర్ తిరుపతి జి పవన్ కుమ్మరి భాస్కర్ కావలి చంద్రన్న కే ప్రభాకర్ కురుమూర్తి వంశీ పి దేవదాస్ అశోక్ తో పాటు అధిక సంఖ్యలో టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరినారు

# ఆర్టీసీ బస్సు ప్రయాణం మనకు మన కుటుంబానికి సురక్షితం.

**నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ .**



నర్సంపేట అక్టోబర్ 23 ఉదయం ప్రతినిధి.నర్సంపేట ఆర్టీసీ డిఎం ప్రసూన లక్ష్మి మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించండి క్షేమంగా గమ్యం చేరండని అన్నారు. గురువారం నర్సంపేట బస్టాండ్ లో ప్రతి బస్సు లోని కండక్టర్, డ్రైవర్ ప్రయాణికులకు స్వాగతం పలుకుతూ ధన్యవా దాలు తెలుపుతూ పరిచయం చేసుకుంటూ వారి విధులు నిర్వ హిస్తున్నారని డిపో మేనేజర్ తెలిపారు. బస్సులో ప్రయాణికులందరు బస్సు ఎక్కిన తర్వాత కండక్టర్, డ్రైవర్ ప్రయాణి కుల ముందుకు వెళ్లి నమస్కార ములు తెలుపుతూ వారి పేరు వారి కర్తవ్యాన్ని నా పేరు సోమ మాధవ్, నేను ఈ బస్సు కండక్టర్ను, టీజీ ఎస్ఆర్టీసీ నర్సంపేట డిపో. మా డ్రైవర్ పేరు వేణు ఈ బస్సు నర్సంపేట నుంచి హన్మకొండ కి వెళ్తుంది. ఈ బస్సు వెళ్లడానికి దాదాపు గంట పది నిమిషాలు పడుతుంది. మిమ్మల్ని మీ గమ్యస్థానాలకు చేరవలసిన బాధ్యత మాది. ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం, సుఖవంతం, శుభప్రదమంటు ప్రయాణికులకు తెలియపరుస్తూ మీరు ఆర్టీసీ బస్సులో ప్రయాణించినందుకు ధన్యవాద ములు అని తెలిపారు. ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ఆర్టీసీలో ప్రయాణం మాకు మా కుటుంబాలకు ఎంతో క్షేమదాయకమని తెలిపారు. ఆర్టీసీ సిబ్బందికి వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు

# నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఈవో చందన.

ఏవో భోగ శ్రీనివాస్.ఖానాపురం, అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి):మండల కేంద్ర విస్తరణ అధికారిగా కే చందన నూతనంగా బాధ్యతలు చేపట్టినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మండల కేంద్ర ఏఈవో టి.ఆశాదీప్ డిప్యూటేషన్ పై ఆరేపల్లి క్లస్టర్ కు వెళ్లగా, వర్ధన్నపేట మండలం ఇల్లంద క్లస్టర్ లో పనిచేస్తున్న కే చందన డిప్టేషన్ పై మండల కేంద్ర విస్తరణ అధికారిగా బాధ్యతలు చేపట్టినట్లు ఏవో తెలిపారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి : తహసిల్దార్ రాంబాబు



మధిర,అక్టోబర్ 23(వుదయం ప్రతినిధి) మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని తహసీల్దారు రాంబాబు సూచించారు. మహిళా శక్తి లో భాగంగా గురువారం తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన జిరాక్స్ షాపును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు కమిషనర్ సంపత్ కుమార్, ఏపియం సత్యనారాయణ రాజు,మాజీ సర్పంచ్ పులి బండ్ల శ్రీనివాసరావు,కాంగ్రెస్ నాయకుల దుంపా వెంకటేశ్వర రెడ్డి, ఐకెపి సీసీలు రమాదేవి,పుల్లయ్య, మురళి, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, భారతి, సీఈఓ శ్రీనివాసరావు,గ్రామ దీపికలు దారెల్లి రమాదేవి,లబ్ధిదారు కొరకప్పు నాగమణి, మండల సమైక్య అధ్యక్షురాలు కొట్టే విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను ప్రభుత్వం అన్నివిధాలగా ఆదుకోవాలి.

♦ సీపీఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు దివ్వెల వీరయ్య.



మధిర,అక్టోబర్ 23(వుదయం ప్రతినిధి)ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఎర్రుపాలెం మండలంలోని గుంటుపల్లి గోపవరం,కొత్త గోపవరం గ్రామలలో పత్తి,మిర్చి వారి పంట పొలాలను సిపిఎం పార్టీ బృందం పరిశీలించారు. రైతుల పరిస్థితిని అడిగి తెలుసుకున్న సీపీయం పార్టీ జిల్లా కమిటి సభ్యులు దివ్వెల వీరయ్య మాట్లాడుతూ గతంలో నీటి కొరతతో, ఇప్పుడు అకల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించే ఏ పంటకు ఈ అకాల వర్షాల వల్ల దిగుబడి వచ్చే పరిస్థితి లేదని వ్యవసాయ శాఖ ఇతర శాఖలతో పంటల సర్వే చేసి ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం కింద ఇవ్వాలని గతంలో కొనుగోలు చేసిన ఒడ్లు బోనస్ ఇంకా పడక రైతులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే ఆ బోనస్ ని రైతు ఖాతాలో వేయాలన్నారు. అధిక వర్షాలు అకాల వర్షాలు అతివృష్టి కారణంగా రైతు పండించే అన్ని రకాల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని రైతుల ఆత్మహత్యలు నివారించాలంటే మధిర నియోజకవర్గన్ని కరువు నియోజకవర్గంగా ప్రకటించి రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు, నల్లమోతు హనుమంతరావు, వెంగ గాని తిరుపతిరావు,మందడపు ప్రభాకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మేలైన పచ్చి మేత పశు గ్రాసాల పాడి తో ఆర్థికాభివృద్ధి.



మధిర,అక్టోబర్ 23,(వుదయం ప్రతినిధి)మధిర మండలంలో గురువారం చిలుకూరు, నిదానపురం, మడుపల్లి గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాలు పశు వైద్య అధికారి ఉమా కుమారి ప్రారంభించి శిబిరాలను సందర్శించారు. ఈ సందర్భంగా పశు పోషకలనుద్దేశించి ముఖ్యంగా గ్రామాలలో సన్న,చిన్న కారు రైతులు తక్కువ పెట్టుబడితో పాడి పశువులను శాస్త్రీయ పద్ధతిలొ మేలైన పశుగ్రాసాలతో మేపినట్లైతే అధిక పాల దిగుబడితో ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని తెలిపారు కావున ప్రతి రైతు తమ పశువులకు వ్యాధి నిరోధక గాలికుంటు వ్యాధి రాకుండా పశు వైద్య సిబ్బందితో టీకాలు వేయించాలని కోరారు.

# మినీ స్టేడియం ఏర్పాటు నూతన వెటర్నరీ ఆసుపత్రుల భవనాల కొరకు వినతి అందించిన

♦ ఎమ్మెల్యే జారె



దమ్మపేట అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి): ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హైదరాబాద్ మినిస్టర్స్ క్వార్టర్స్ నందు రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖల మరియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ వాకిటి శ్రీహరి ని మర్యాదపూర్వకంగా కలసి అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలంలో మినీ స్టేడియం ఏర్పాటు కొరకు నియోజకవర్గ స్థాయిలో శిథిలావస్థలో ఉన్న వెటర్నరీ ఆసుపత్రుల స్థానంలో నూతన భవనాలను మంజూరు చేయాల్సిందిగా వినతి పత్రం అందజేశారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



వృదయం న్యూస్ కొండపాక ప్రతినిధి అక్టోబర్ 23
మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మార్వాడి దేవానందం కొద్దిరోజులు డీసీఎం డ్రైవర్ గా పనిచేసి సొంతంగా ఆటో నడుపుకుంటూ జీవిస్తున్నారు. ఎంత కష్టపడినా కానీ కుటుంబం గడవడం లేదని మనస్థాపం చెంది బుధవారం ఉరివేసుకొని చనిపోయిన విషయం తెలుసుకున్న కొండపాక మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ ర్యాగాల్ల దుర్గయ్య, మాజీ సర్పంచ్ మల్లంగారి రవీందర్ తో కలిసి వెళ్లి దేవదానం భౌతిక కయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో ఫ్రీ బస్సు సౌకర్యం వేయడం వల్ల ఆటో కార్మికుల పొట్ట కొట్టినట్లు అయిందని, అప్పులు చేసి ఆటోలు కొన్న ఆటో కార్మికులకు ఈ ఫ్రీ బస్సుల వల్ల తీవ్ర నష్టం జరగడమే కాకుండా అప్పుల ఊబిలో కూరుకుపోయి ఇలాంటి బలవన్మరణాలకు పాల్పడుతున్నారని వెంటనే ప్రభుత్వం మేలుకొని ఆటో కార్మికులకు సరైన ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఫ్రీబస్ పథకానికి మేము వ్యతిరేకం కాదు గానీ ఇలాంటి దురదృష్టకర సంఘటనలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు. భార్య,ముగ్గురు చిన్న పిల్లలు ఉన్న మృతుడు దేవానందం కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తూ ఇంకో రెండున్నర సంవత్సరాల్లో కెసిఆర్, హరీష్ రావు నేతృత్వంలో రాబోయేది మన బిఆర్ఎస్ ప్రభుత్వమే కాబట్టి ఎవరు అధైర్యపడవద్దని ధీమా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు సిద్దేశ్వర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సున్నం భాస్కర్, బూర్గోజు జగన్మోహన్ చారి, సాదుపల్లి కనక సేన, సార్ల కనకయ్య, ఏర్పుల బాలరాజు, ఎర్రగుళ్ల బాలయ్య, పాశం నర్సింలు, బూర్గోజు బాలకృష్ణ, పిట్టల రాజు, సాదు పల్లి యాదగిరి, ఘనమైన కనకయ్య, సాదు పల్లి నర్సింలు, సాదు పల్లి కిష్టా గౌడ్ గ్రామస్థులు పాల్గొన్నారు

# కనుగోలు కేంద్రాలను త్వరగా ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ కె హైమావతి



సిద్దిపేటబీ 23 అక్టోబర్ (వృదయం ప్రతినిధి )రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగుగా కుండా కనుగోలు కేంద్రాలను వెంటే వేగవంతం చేయాలని పేర్కొంటూ... సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రం గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సెంటర్ లో పాడి క్లీనర్, తేమ శాతం కొలత యంత్రాలుఓ, కాంటలు, టార్పలిన్ కవర్లు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచుకోవాలని సెంటర్ సిబ్బందిని ఆదేశించారు. గత పది రోజులుగా సెంటర్ లో ఆరబోయగ తేమశాతం వచ్చిన కూడా కొనుగోలు చేయట్లేదని రైతులు కలెక్టర్ కి విజ్ఞప్తి చెయ్యగా తేమశాతం వచ్చిందని వడ్లు క్లీనింగ్ చేయించి వెంటనే గన్నిలలో నింపి లోడ్ చేయించాలని సెంటర్ సిబ్బంది మరియు తహసిల్దార్ ను ఆదేశించారు.రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చెయ్యాలని విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దని సిబ్బందిని ఆదేశించారు. మండలంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు పర్యవేక్షణ చెయ్యాలని తహసిల్దార్ ను ఆదేశించారు.అనంతరం ప్రాంగణం లోని మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తేమశాతం తనికి చేశారు. మొక్కజొన్నలు ఎండాక క్లీనింగ్ చేసి వెంటనే లోడ్ చెయ్యాలని సెంటర్ సిబ్బందిని ఆదేశించారు.

# కార్తీక మాసంలో గోదావరి నదికి దీపాలు సమర్పణ



ధర్మపురి అక్టోబర్ 23(వృదయం విలేకరి):కార్తీకమాసం పురస్కరించుకుని రెండవ రోజు స్థానిక శారదా మహిళా మండలి సభ్యులు, వాసవి మహిళా మండలి సభ్యులు తిరుమల సేవా గ్రూప్ కరీంనగర్ సభ్యులు,శ్రీవల్లి సేవ గ్రూప్ పెద్దపెల్లి,దేవస్థానం అర్చకు లు సిబ్బంది ,భక్తులు శ్రీలక్ష్మి నరసింహస్వామి వారి ఆలయం నుండి మేళతాళాలతో,హరినామ సంకీర్తనలతో గోదావరి నదివరకు వచ్చి గోదావరి నదికి విశేష పూజల అనంతరం గోదావరి నదిలో దీపాలువదిలారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ దేవస్థానం ధర్మకర్తల మండలిసభ్యులు,వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ,పాలెపు ప్రవీణ్ కుమార్,ముఖ్య అర్చకులు నంబి. శ్రీనివాసచార్యులు,ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యు లు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్,అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్,సంపత్ కుమార్,బొజ్జా రాజగోపాల్, అర్చకులు, సిబ్బంది,మహిళలు పాల్గొన్నారు.

# హార్వెస్టర్ యజమానులు డ్రైవర్స్ తో సమీక్ష సమావేశం...

### అదనపు కలెక్టర్ బిఎస్ లత



జగిత్యాల అక్టోబర్ 23 (వృదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో గురువారం వరి కోత యంత్రాల (హార్వెస్టర్ల) యజమానులు డ్రైవర్లు సంబంధిత సిబ్బంది వ్యవసాయ అధికారులు ఏడిఏ లతో అవగాహన సమావేశం నిర్వహించబడింది ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ బిఎస్ లత అధ్యక్షత వహించారు జిల్లా వ్యవసాయ అధికారి (డీఏఓ)భాస్కర్ జిల్లా రవాణా అధికారి (డీటీఓ) ఎం శ్రీనివాస్ పాల్గొని రైతులకు హార్వెస్టర్ యజమానులకు ముఖ్య సూచనలు అందించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ వరి కోత సమయంలో నాణ్యమైన ధాన్యం సేకరణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హార్వెస్టర్ యంత్రాలను సక్రమంగా నిర్వహించి నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు హార్వెస్టర్ యజమానులు రైతుల వద్దకు సమయానికి చేరి సహకరించాలని యంత్రాల అద్దె రేట్లు పారదర్శకంగా ఉండేలా చూడాలని అదనపు కలెక్టర్ బిఎస్ లత సూచించారు డీఏఓ భాస్కర్ మాట్లాడుతూ హార్వెస్టర్ యజమానులు పంట పూర్తిగా పక్వానికి వచ్చిన తర్వాత మాత్రమే కోత ప్రారంభించాలని మెషిన్‌లోని బ్లోయర్ (బ్లోవర్ ) సక్రమంగా ఆన్‌లో ఉంచాలని ఆర్ పి ఎం 19%–%20 కంటే తక్కువగా ఉండకూడదని సూచించారు ధాన్యం నాణ్యత దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోత అనంతరం శుభ్రపరచిన ధాన్యాన్ని వేరు చేసి నిల్వ చేయాలని ధాన్యంలోని తేమ శాతం 17శాతం లోపే ఉంచితే మద్దతు ధర లభిస్తుందని వివరించారు డీటీఓ ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ హార్వెస్టర్ యంత్రాల రవాణా సమయంలో రోడ్డు రవాణా నిబంధనలు తప్పక పాటించాలని డ్రైవర్‌లు లైసెన్స్ వాహన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు అధికారులు రైతులు యజమానులు పరస్పర సహకారంతో కోత సజావుగా నిర్వహించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు హార్వెస్టర్ యజమానులు డ్రైవర్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు అందజేయాలి

### ■ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 23(వృదయం ప్రతినిధి):ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణం చేపట్టేందుకు స్వయం సహాయక సంఘాలు ద్వారా రుణాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ డిఆర్డిఏ అధికారులకు సూచించారు.గురువారం చిట్యాల మండలం ముచినిపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మమేకమై ఏమైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు లేవని దశలవారిగా నిధులు మంజూరు అవుతున్నాయని లబ్ధిదారులు తెలిపారు పనులు ఎందుకు జరగట్లేదు అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్ పండుగకు వెళ్లారని తెలుపగా మేస్త్రిలను పిలిపించాలని గృహ నిర్మాణశాఖ అధికారులకు సూచించారు. మంచిగా ఇల్లు కట్టుకుంటున్నారని చివరి దశలో ఉందని మిగిలిన పనులను కూడా సత్వరం పూర్తి చేసి గృహప్రవేశాలు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. మొత్తం గ్రామంలో 45 ఇండ్లు మంజూరు కాగా 25 గ్రౌండింగ్ అయ్యాయని పెండింగ్ ఉన్న ఇండ్లు నిర్మాణం చేపట్టాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఇండ్ల నిర్మాణానికి మహిళా సంఘాలు ద్వారా రుణాలు, తదితర అంశాలపై గృహ నిర్మాణశాఖ, డిఆర్డిఓ, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ పీడీ లోకిలాల్, తహసిల్దార్ హిమాంబాషా, ఎంపీడీవో జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా కార్యాలయంపై దాడి చేసిన వారిని అరెస్టు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలి

### ♦ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎర్రం సతీష్ కుమార్



జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 23(వృదయం ప్రతినిధి):నమస్తే తెలంగాణ దినపత్రిక వరంగల్ యూనిట్ కార్యాలయంపై దాడి సరికాదని,బాధ్యులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలనీ,దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎర్రం సతీష్ కుమార్ అన్నారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ అయినా, ప్రజాప్రతినిధి అయినా ప్రజాస్వామ్యంలో నాలుగోస్థంభంగా ఉన్న మీడియాపై బెదిరింపులకు దిగటం మంచిపద్ధతి కాదని,సమాజంలో జరుగుతున్న పరిణామాలపై వార్తలు రాసే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుందని, పేపర్లలో తమకు వ్యతిరేక వార్తలు వస్తే, వాటికి ఖండనలు ఇవ్వటం, వివరణలు ఇవ్వటం చేయాలి కానీ బెదిరింపులకు పాల్పడటం, భౌతిక దాడులకు దిగటానికి ప్రజాస్వామ్యంలో చోటులేదన్నారు. భావప్రకటనా స్వేచ్ఛ పై దాడి సరికాదని, తక్షణమే పత్రికా కార్యాలయంపై దాడికి దిగిన వారిని అరెస్టు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు, దాడికి ఉసిగొల్పిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# బీర్పూర్ ను పర్యాటక ప్రాంతం గా అభివృద్ధి చేస్తా...

♦ 1 కోటి రూపాయల నిధులు మంజూరుకు తన వంతుగా కృషి చేస్తా..
♦ దేవాలయాల్లో రాజకీయాలకు స్థానం లేదు...
♦ సామాజిక సేవా కార్యక్రమాల తోనే ప్రజల్లో గుర్తింపు..
♦ సేవ చేయాలని లక్ష్యం తోనే రాజకీయాల్లోకి వచ్చా...
♦ ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల అక్టోబర్ 23 (వృదయం ప్రతినిధి) బీర్పూర్ శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి ఆలయం ట్రస్ట్ బోర్డ్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం మహెూత్సవ కార్యక్రమానికి హాజరై ట్రస్ట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ముందుగా శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక సేవా తోనే రాజకీయాల్లోకి రావడం జరిగిందని అనునిత్యం ప్రజల్లో ఉండి బీర్పూర్ మండలం అభివృద్ధికి కృషి చేస్తానని దేవస్థానాల్లో రాజకీయాలకు స్థానం లేదని రాజకీయాలకు అతీతంగా అందరికీ అందుబాటులో ఉన్న నిత్యం సేవ చేస్తానని మన హిందూ మతాన్ని ప్రేమిస్తూ అన్ని మతాలను గౌరవించి అన్నదమ్ముల వలె కలిసి ఉండాలని మన సంస్కృతి సంప్రదాయాలు ధర్మం కాపాడే బాధ్యత అందరిపైనా ఉందన్నారు కుల మత రాజకీయాల విషయంలో ప్రజలు ఆలోచన చేయాలని బీర్ పూర్ లక్ష్మీ నర్సింహ స్వామి ఆలయం అభివృద్ధికి గతంలో నిధులు మంజూరు చేయటం జరిగింది మరింత అభివృద్ధి కి తన వంతుగా కృషి చేస్తానన్నారు భక్తులు దాతల సహకారం తీసుకొని ఆలయ అభివృద్ధికి ట్రస్ట్ సభ్యులు కృషి చేయాలని కోరారు బీర్ పూర్ ను పర్యాటక రంగంగా అభివృద్ధి చేయటానికి కృషి చేస్తానని టూరిజం శాఖ మంత్రి తో మాట్లాడి 1 కోటి నిధులు మంజూరుకు కృషి చేస్తానని పర్యాటక అభివృద్ధికి కృషి చేస్తామన్నారు తన వంతుగా ఆలయ అభివృద్ధి కి 1 లక్ష విరాళం అందిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు ఈఓ శ్రీనివాస్ ఆలయ నూతన ట్రస్టు సభ్యులు చేర్నేని శ్రీనివాస్ యశోద రమేష్ గుమ్మడి రమేష్ పూదూరి గంగమని చల్లా లక్ష్మణ్ దేవనపెల్లి జగన్మోహన్ చెక్కపల్లి సత్తన్న చల్ల లక్ష్మణ్ ఎనిగంటి సతీష్ చెట్టుపల్లి సత్యనారాయణ చెన్న గంగాధర్ సామ్రాట్ భీమనాతి లవన్ అల్లెపు సురేందర్ మండల నాయకులు తాజా మాజీ సర్పంచ్ లు ఎంపిటిసి లు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భజరంగ్ దళ్ కార్యకర్తలపై కాల్పులు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి...

### ♦ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ రఘు



మెట్ పల్లి అక్టోబర్ 23 (వృదయం ప్రతినిధి) హైదరాబాద్ శివారు పోచారం పరిధిలో గోవులను చట్టానికి విరుద్ధంగా తరలిస్తున్న ఇబ్రహీం అనే వ్యక్తిని అడ్డుకున్న భజరంగ్ దళ్ కార్యకర్తలు సోనూ సింగ్ ప్రశాంత్ సింగ్ పై ఎంఐఎం గుండాలు కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని గోవులను కాపుడుతున్న భజరంగ్ దళ్ కార్యకర్తలపై కాల్పులు జరవడం ఇది దుర్మార్గమైన చర్య అని హిందువుపై కాల్పులు జరిపిన ఏంఐఏం గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ రఘు కోరారు

# బాధిత కుటుంబానికి అండగా నిలిచిన రాపెల్లికోట గ్రామ యాదవ సంఘం



జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 23(వృదయం ప్రతినిధి)
బాధిత కుటుంబానికి రాపెల్లికోట గ్రామ యాదవ సంఘం నాయకులు అండగా నిలిచారు కొన్ని రోజుల క్రితం గ్రామానికి చెందిన ముద్ద%శీ% ఓదేలు మృతి చెందగా బాధిత కుటుంబాన్ని గురువారం యాదవ సంఘం నాయకులు పరామర్శించి యాదవ సంఘం తరఫున దశాదిశా కార్యక్రమంలో పాల్గొని బియ్యం బస్తా,నూనె క్యాన్, అందించి యాదవ సంఘం అండగా ఉంటుందని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు పంచిక మల్లేశ్ ,అనుముల రవీందర్, బట్టి శ్రీనివాస్, కళ్ళ గట్టయ్య, బట్టి శ్రియలం,అనుముల మోహన్ రాజు, దేనవేన బాల కృష్ణ ,దేనవెన వెంకస్వామి ,కాత్రేవుల లక్ష్మీ నారాయణ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కళాశాలలో మోల్ డే వేడుక!!




హనుమకొండ, అక్టోబర్ 23(వృదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల లో రసాయన శాస్త్ర విభాగము ఆధ్వర్యంలో మోల్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మోల్ డే జరుపుకోవడం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. రసాయన శాస్త్రంలో కీలకమైన అవగాడ్రో సంఖ్య ప్రాముఖ్యతను తెలుసుకోవడం కోసం మరియు రసాయన శాస్త్రం పట్ల ఆసక్తిని పెంచుకోవడానికి ఈరోజును జరుపుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మోల్ భావన గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మరియు పోస్టర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. జి సుహాసిని, రసాయన శాస్త్రం విభాగాధిపతి డా. ఎం అరుణ, అధ్యాపకులు డా.ఎం ప్రశాంతి, ఉదయశ్రీ, బాలరాజు, జ్యోతి మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో జైనుర్ వాసులు మృతి



ఖానాపూర్, అక్టోబర్ 23(వృదయం విలేఖరి) రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన జన్నారం మండలంలో చోటు చేసుకుందని ఎస్ఐ గొల్లపెల్లి అనూష తెలిపారు.ఆమె తెలిపిన వివరాల ప్రకారం... గురువారం ఉదయం జన్నారం మండలం మొర్రిగూడ శ్రీ రాఘవేంద్ర రైస్ మిల్ సమీపంలోని ప్రధాన రహదారి పై ద్విచక్ర వాహనాన్ని బొలెరో ఢీకొనగ జైనూర్ మండలానికి చెందిన దోషన్లో అంకన్న (50), శ్రీరామ్ మోతిరామ్ (55) లు అక్కడికక్కడే మృతి చెందారు.కాగా వారు ద్విచక్ర వాహనం మీద ఉట్నూరు నుంచి జన్నారం వస్తుండగా అదే సమయంలో జన్నారం నుంచి ఉట్నూరు వెళుతున్న బొలోరో వాహనం ఎదురెదురుగా ఢీకొనగా వారు అక్కడికక్కడే మృతి చెందారు. వేగంగా వెళుతున్న బొలెరో వాహనం అదుపుతప్పి పోలాల్లో బోల్తా పడిపోయింది. కాగా బొలెరో వాహన డ్రైవర్ షేక్ అల్మాస్ కు ఎలాంటి గాయాలు కాలేదు.మృతులను పోస్ట్ మార్టం నిమిత్తం లక్సట్టిపేట్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు.

# ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ధర్నా



బెల్లంపల్లి, అక్టోబర్23 (వృదయం ప్రతినిధి)తాండూర్ మండలం రేచిని గ్రామ పంచాయతీలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు మైనింగ్ ఏడీ వైఖరికి నిరసనగా తాండూర్ ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా చెపట్టారు. ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ.. మంచిర్యాల మైనింగ్ ఏడీ తాండూర్ మండలంలో ప్రైవేట్ వ్యక్తులను నియమించుకుని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, మామూళ్లు ఇవ్వని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఇసుక సరఫరా కాకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మైనింగ్ ఏడీ వాళ్ళ ఎస్ఆర్ఓ లకు చెప్పి మహిళ లబ్దిదారుల ఫోటోలు తీపించి, తన ఫోన్ కి అప్పమంటున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక రాకుండా అడ్డుకుని ప్రజల్లో ప్రభుత్వం మీద వ్యతిరేకత వచ్చేలా వ్యవహారిస్తున్నాడు అని ఆరోపించారు. అనంతరం మంచిర్యాల కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు విద్య, సౌఖ్య, రూప, మమత, స్వప్న, మాధవి, మమత, సుమలత, శాంతబాయి, శారద, స్వప్న, సంధ్య మరియు తదితరులు పాల్గొన్నారు.





# బిజినెస్



## రూపాయి బలోపేతం కోసం భారీగా చర్యలు

అమెరికా కఠిన నిర్ణయాలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో తీవ్ర ఒత్తిడికి గురవుతున్న భారత రూపాయికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అండగా నిలిచింది.డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మరింత దిగజారకుండా నిరోధించేందుకు భారీ ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆగస్టు నెలలో ఏకంగా 7.69 బిలియన్ అమెరికన్ డాలర్లను (సుమారుగా రూ.67 వేల కోట్లు) మార్కెట్లో విక్రయించినట్లు ఆర్బీఐ తన తాజా బులెటిన్‌లో వెల్లడించింది. ఇటీవల డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 88కి పడిపోయింది. ఆగస్టు నెలలో రూపాయి విలువ 1.6 శాతం వరకు క్షీణించడంతో కేంద్ర బ్యాంక్ జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. సాధారణంగా మార్కెట్లో డాలర్‌కు డిమాండ్ పెరిగినప్పుడు రూపాయి బలహీనపడుతుంది. అలాంటప్పుడు ఆర్బీఐ తన విదేశీమారక నిల్వల నుంచి డాలర్లను అమ్ముతుంది. దాంతో మార్కెట్లో డాలర్ల సరఫరా పెరిగి, రూపాయి విలువ స్థిరపడుతుంది. జూలై నెలతో పోలిస్తే ఆగస్టులో ఆర్బీఐ విక్రయించిన డాలర్లు ఏకంగా మూడు రెట్లు అధికం కావడం గమనార్హం. మార్కెట్లో తీవ్రమైన అనిశ్చితి ఉన్నప్పుడు మాత్రమే తాము జోక్యం చేసుకుంటామని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఒకవైపు డాలర్లను విక్రయిస్తూనే మరోవైపు ఆర్బీఐ వ్యూహాత్మకంగా బంగారం నిల్వలను పెంచుకుంటోంది. రెండు నెలల విరామం తర్వాత సెప్టెంబర్‌లో కొత్తగా 200 కిలోల పసిడిని కొనుగోలు చేసింది. దాంతో ఆర్బీఐ దగ్గరున్న మొత్తం బంగారం నిల్వలు 880.18 టన్నులకు చేరాయి. వాటి విలువ సుమారు రూ. 8.36 లక్షల కోట్లుగా ఉంది. ఏ దేశ కేంద్ర బ్యాంకు వద్దనైనా బంగారం నిల్వలు ఎక్కువగా ఉంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ, కరెన్సీపై అంతర్జాతీయంగా నమ్మకం పెరుగుతుంది. సంక్షోభ సమయాల్లో బంగారం సురక్షితమైన ఆస్తిగా పనిచేస్తుంది. విదేశీ మారక నిల్వల్లో డాలర్ల వంటి కరెన్సీలు ఉన్నప్పటికీ, బంగారం నిల్వలు ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని ఇస్తాయి. అధిక బంగారం నిల్వలు దేశ రేటింగ్ మెరుగుపడటానికి కూడా దోహదపడతాయి. తద్వారా తక్కువ వడ్డీకే అంతర్జాతీయ రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఆర్బీఐ చేపడుతున్న ద్వంద్వ వ్యూహం రూపాయిని



## రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్వర్ణ సంపదకు రికార్డు వృద్ధి

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన బంగారం నిల్వలను వ్యూహాత్మకంగా పెంచుకుంటూ, భారత ఆర్థిక వ్యవస్థకు బలమైన రక్షణ కవచాన్ని నిర్మిస్తోంది. సెప్టెంబర్ నాటికి, ఆర్‌బిఐ యొక్క స్వర్ణ నిల్వలు 880 టన్నుల రికార్డు స్థాయికి చేరుకున్నాయని తాజా డేటా వెల్లడించింది. అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు మరియు భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు



పెరుగుతున్న నేపథ్యంలో, ఈ వ్యూహాత్మక చర్య దేశ విదేశీ మారక నిల్వల పటిష్టతను సూచిస్తుంది. ప్రస్తుత అంతర్జాతీయ మార్కెట్ విలువ ప్రకారం, ఈ భారీ నిల్వల విలువ సుమారు %వి%95 బిలియన్లు (దాదాపు రూ.8.36 లక్షల కోట్లు)గా ఉంది, ఇది భారత రిజర్వ్ నిర్వహణలో పసిడికి ఉన్న ప్రాముఖ్యతను నొక్కి చెబుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లోనే ఆర్‌బిఐ 600 కిలోగ్రాముల బంగారాన్ని కొనుగోలు చేసింది. ఇది స్వల్ప మొత్తమే అయినప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు అనుసరిస్తున్న ట్రెండ్‌కు అనుగుణంగా ఉంది. అంతర్జాతీయంగా డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి మరియు ద్రవ్యోల్బణం, ఆర్థిక సంక్షోభాల నుండి రక్షణ పొందడానికి కేంద్ర బ్యాంకులు బంగారాన్ని సురక్షిత ఆస్తిగా భావిస్తున్నాయి. ఈ నిరంతర కొనుగోళ్లు, పసిడిని విదేశీ మారక ద్రవ్య నిల్వలలో ఒక ముఖ్యమైన భాగంగా ఉంచాలనే ఆర్‌బిఐ దీర్ఘకాలిక వ్యూహాన్ని ప్రతిబింబిస్తున్నాయి.అంతర్జాతీయ మార్కెట్లలో బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణం ఆర్థిక మరియు రాజకీయ అనిశ్చితులు అని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. ఈ అనిశ్చితి వాతావరణంలో, మదుపరులు మరియు కేంద్ర బ్యాంకులు భద్రత కోసం బంగారాన్ని ఆశ్రయించడం వలన డిమాండ్ పెరిగి, ధరలు ఆల్-టైమ్ గరిష్ట స్థాయికి చేరాయి. ఈ ధరల పెరుగుదల కారణంగానే ఆర్‌బిఐయొక్క బంగారు నిల్వల విలువ భారీగా పెరిగింది. పసిడి విలువలో వస్తున్న ఈ వృద్ధి, భారతదేశ విదేశీ మారక ద్రవ్య నిల్వలకు విలువ పరంగా గణనీయమైన బలాన్ని చేకూర్చి, ప్రపంచ ఆర్థిక వేదికపై దేశ స్థానాన్ని మరింత పటిష్టం చేసింది. మొత్తంమీద, ఆర్‌బిఐ బంగారు నిల్వల పెరుగుదల భారత ఆర్థిక స్థిరత్వానికి సానుకూల సంకేతంగా పరిగణించవచ్చు. అంతర్జాతీయంగా మార్కెట్లలో అస్థిరత ఉన్నప్పుడు, బలమైన బంగారు నిల్వలు ఒక స్థిరమైన పునాదిని అందిస్తాయి.

## 5 లక్షల మంది ఉద్యోగులను రోబోలతో భర్తీ చేస్తున్న అమెజాన్

ప్రపంచమంతా ఇప్పుడు అత్యాధునిక టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) బాట పడుతోంది. అనేక సంస్థలు ఏఐని అందిపుచ్చుకోవడానికి సిద్ధపడుతున్నాయి. దీనివల్ల ఉద్యోగులకు చెల్లించే ఖర్చులు తగ్గించుకోవాలని చూస్తున్నాయి. తాజాగా గ్లోబల్ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ కూడా భారీ సంఖ్యలో ఉద్యోగుల స్థానంలో ఏఐని భర్తీ చేయాలని భావిస్తున్నట్టు న్యూయార్క్ టైమ్స్ కథనం పేర్కొంది. ఈ విషయానికి సంబంధించి కీలక సమాచారం ఉన్న డాక్యుమెంట్లు లీకైనట్లు తెలిపింది. 2033 నాటికి దాదాపు 5,00,000 మంది ఉద్యోగులకు బదులుగా రోబోలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు సమాచారం. అమెజాన్‌కు చెందిన రోబోటిక్స్ టీమ్ కంపెనీ మొత్తం కార్యకలాపాల్లో 75 శాతం ఆటోమేషన్‌కు మార్చడానికి పరిశీలిస్తోంది. దీనివల్ల 2027 నాటికి సుమారు 1.60 లక్షల నియామకాల బదులు ఏఐని ఉపయోగించనుంది. అంతేకాకుండా మనుషుల స్థానంలో ఏఐని తీసుకోవడం వల్ల అమెజాన్‌కు 2027 నాటికి దాదాపు 12.6 బిలియన్ డాలర్లు(మన కరెన్సీలో రూ. 1.10 లక్షల కోట్లు ఆదా చేసుకోవచ్చని భావిస్తోంది. ఇప్పటికే కంపెనీ తన వేర్‌హౌస్ విభాగంలో పెద్ద ఎత్తున రోబోలను వాడుతోంది. దీన్ని మరింత వేగవంతం చేయాలని చూస్తోంది. తద్వారా 2033 కల్లా వస్తువుల అమ్మ కాలను రెట్టింపు చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించింది. దీని కోసం లక్షలాదిని నియమించుకోకుండా కార్యకలాపాలను రోబోలతో నిర్వహించనుంది. న్యూయార్క్ టైమ్స్ పేర్కొన్న అంశాలు అసంపూర్ణంగా ఉన్నాయని, కంపెనీ నియామక ప్రక్రియ గురించి స్పష్టంగా పేర్కొనలేదని అమెజాన్ అధికారిక ప్రకటనలో వెల్లడించింది. దీని గురించి స్పందించిన అమెజాన్ ప్రతినిధి కెల్లీ నాంటెల్.. లీకైన డాక్యుమెంట్లు కంపెనీలోని ఓ టీమ్ అభిప్రాయం మాత్రమేనని చెప్పారు.




## పండుగ సీజన్‌లో ఎక్కువ ఫోన్లు అమ్మింది ఈ కంపెనీయే..

ఈ ఏదాది జులై-సెప్టెంబర్ మధ్య భారత్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ స్వల్పంగా వృద్ధిని నమోదు చేసింది. ఓమ్డియా నివేదిక ప్రకారం.. ఈ త్రైమాసికంలో స్మార్ట్ ఫోన్స్ షిప్‌మెంట్స్ 3శాతం పెరిగి 48.4 మిలియన్ యూనిట్లకు చేరుకున్నాయి. వీవో 9.7 మిలియన్ యూనిట్ల అమ్మకాలతో అగ్రస్థానంలో నిలిచింది. 20శాతం మార్కెట్ వాటాను సొంతం చేసుకుంది. ఆ తర్వాత శామ్‌సంగ్ 6.8 మిలియన్ యూనిట్లతో (14శాతం), షియోమి, ఒప్పో ఒక్కొక్కటి 6.5 మిలియన్ యూనిట్లతో ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఇక ప్రముఖ టెక్ దిగ్గజం ఆపిల్ 4.9 మిలియన్ యూనిట్లతో ఐదోస్థానంలో ఉంది. భారత్‌లో త్రైమాసిక అమ్మకాలను 10శాతం వాటా సొంతం చేసుకున్నది. చిన్న నగరాల్లో ఆపిల్ స్మార్ట్‌ఫోన్ల అమ్మకాలు గణనీయమైన పెరిగాయని నివేదిక పేర్కొంది. పాత ఐఫోన్ మోడళ్లపై ఆఫర్లు, డిస్కౌంట్లు వినియోగదారులు కొత్తవి ఫోన్లు కొనుగోలు చేసేలా ప్రోత్సహించాయని నివేదిక చెప్పింది. పండుగ సీజన్‌కు ముందు కంపెనీలు మార్కెట్లోకి పెద్ద ఎత్తున కొత్త స్టాక్‌ను పంపాయి, క్యాష్ రివార్డ్, గోల్డ్ కాయిన్స్, బైక్‌లు, ట్రిప్‌ల పేరుతో రిటైలర్లు ఆఫర్స్ ప్రకటించడంతో అమ్మకాలు పెరిగాయి. జీరో డౌన్ పేమెంట్స్, ఈఎంఐలు, బండిల్డ్ ఆఫర్లు వంటి స్కీమ్స్‌తో కస్టమర్లను రిటైలర్లు ఆకర్షించారు. అయితే, ద్రవ్యోల్బణం, ఉద్యోగ అనిశ్చితి కారణంగా పట్టణ వినియోగదారులు ఇప్పటికీ తమ ఫోన్లను అప్‌గ్రేడ్ చేయడం వాయితా వేసుకున్నట్లుగా నిపుణులు పేర్కొంటున్నారు. ఇది వచ్చే త్రైమాసికంలో ఇన్వెంటరీ పెరుగుదలకు దారితీసే అవకాశం ఉందని అంచనా వేశారు. గ్రామీణ డిమాండ్ ప్రస్తుతం స్థిరంగా ఉందని, పట్టణ ప్రాంతంలో మంద గమనాన్ని భర్తీ చేయడం లేదని పేర్కొన్నారు. రికవరీ బలహీనంగా ఉండడం, ఆర్థిక పరిస్థితులపై ఆధారపడి ఉండటంతో ఈ ఏడాదిలో భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్ స్వల్పంగా తగ్గుదలను నమోదు చేయొచ్చని ఓమ్డియా అంచనా వేసింది.



## వరుసగా రెండు వన్డేల్లో డకౌట్..


ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా సీనియర్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ పరుగులు చేసేందుకు ఇబ్బందులుపడుతున్నాడు. మూడు వన్డేల సిరీస్‌లో రెండు వన్డేల్లో ఇప్పటి వరకు ఖాతా తెరువలేకపోయాడు. 2027 వన్డే ప్రపంచ కప్‌లో ఆడాలని లక్ష్యంగా పెట్టుకున్న కోహ్లీ, ఆస్ట్రేలియాతో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌట్ అయ్యాడు. భారత్, ఆస్ట్రేలియా మధ్య రెండో మ్యాచ్ అడిలైడ్‌లో జరుగుతోంది. మ్యాచ్‌లో ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ టాస్ గెలిచి.. తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. భారత్ ఎలాంటి మార్పులు లేకుండానే బరిలోకి దిగింది. ముందుగా బ్యాటింగ్ చేస్తున్న భారత్‌కు ఆరంభంలో ఎదురుదెబ్బ తగిలింది. ముందుగా బ్యాటింగ్ చేస్తున్న భారత్ పవర్‌ప్లేలో రెండు వికెట్లు కోల్పోయింది. జేవియర్ బార్ట్‌లెట్ తన రెండవ ఓవర్‌లో భారత్‌కు రెండు ఎదురుదెబ్బలు తగిలాయి. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ మిచెల్ మార్ష్ క్యాచ్ ఇవ్వగా.. ఆ తర్వాత కోహ్లీని వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో 223 రోజుల తర్వాత కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్ ఆడుతున్నాడు. పెర్త్ వన్డేకు ముందు కోహ్లీ చివరిసారిగా చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో భారత్ తరఫున ఆడాడు. పునరాగమనంలో పెద్దగా ప్రభావం చూపించలేకపోయాడు. పెర్త్ వన్డేలో కోహ్లీ ఖాతా తెరువకుండానే పెవిలియన్‌కు చేరాడు. తాజాగా అడిలైడ్ వన్డేలోనూ డకౌట్ అయ్యారు. కోహ్లీ తన కెరీర్‌లో వరుసగా రెండు వన్డేలలో డకౌట్‌గా అవుట్ కావడం ఇదే మొదటిసారి. కోహ్లీ గతంలో అడిలైడ్‌లో రాణించాడు. కానీ, ఈసారి మాత్రం భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. అడిలైడ్‌లో ఒక విదేశీ బ్యాట్స్‌మన్ చేసిన అత్యధిక అంతర్జాతీయ పరుగుల రికార్డు కోహ్లీ పేరిట ఉన్నది. అడిలైడ్‌లో 975 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌కు విరాట్ నెట్స్‌లో శ్రమించినా మ్యాచ్‌లో విఫలమయ్యాడు.



## గెలుపే లక్ష్యంగా హర్మన్‌ప్రీత్ సేన

ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్‌లో హర్మన్‌ప్రీత్ సేన కీలకపోరుకు సిద్ధమైంది. సెమీస్ బెర్త్ ఖాయం చేసుకోవాలంటే న్యూజిలాండ్‌తో గురువారం జరిగే మ్యాచ్‌లో గెలుపు తప్పనిసరి. ఎందుకంటే సెమీస్‌కు చేరుకోవాలంటే ఇక్కడ్నుంచి మిగిలిన రెండు మ్యాచులూ భారత మహిళా జట్టుకు గెలవడం అత్యంత కీలకం. టాప్-4లో స్థానం కోసం న్యూజిలాండ్ కూడా ఈ రేసులో ఉంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే సమీకరణాలతో సంబంధం లేకుండా టీమిండియా నేరుగా సెమీస్‌కు చేరుతుంది. చివరి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను ఓడించడం పెద్ద కష్టమేం కాదు. ఇప్పటికే దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్లు సెమీస్‌కు చేరాయి. ప్రస్తుతం భారత్ (5 మ్యాచుల్లో 4 పాయింట్లు), న్యూజిలాండ్ (5 మ్యాచుల్లో 4 పాయింట్లు), శ్రీలంక (6 మ్యాచుల్లో 4 పాయింట్లు) నాలుగో బెర్తు కోసం పోటీపడుతున్నాయి. బంగ్లా, పాక్ ఇప్పటికే ఎలిమినేట్ అయిపోయాయి. ఒకవేళ న్యూజిలాండ్‌తో మ్యాచ్ వర్షం కారణంగా రద్దైనా.. భారత్ తన చివరి మ్యాచ్‌లో బంగ్లాను ఓడిస్తే చాలు సెమీస్‌కు చేరుతుంది. మరోవైపు కివీస్ చివరి మ్యాచ్‌లో పటిష్ట ఇంగ్లండ్‌ను ఓడించినా.. భారీగా రన్‌రేట్‌ను పెంచుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో హర్మన్‌ప్రీత్ సేన న్యూజిలాండ్‌తో మ్యాచ్‌ను సీరియస్‌గా తీసుకొని గెలుపుతో ముగించాలని కోరుకుందాం..


## భారత్‌తో కలిసి శ్రీలంక వరల్డ్ కప్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది




భారత్‌తో కలిసి టీ20 ప్రపంచ కప్‌కు ఆతిథ్యం ఇవ్వనున్న నేపథ్యంలో శ్రీలంక క్రికెట్ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. 2025 లంక ప్రీమియర్ లీగ్ (ఎల్‌పీఎల్) టోర్నీని వాయిదా వేస్తున్నట్లు బుధవారం అధికారికంగా ప్రకటించింది. ప్రపంచ కప్ వంటి మెగా టోర్నీ నిర్వహణకు స్టేడియాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది.షెడ్యూల్ ప్రకారం ఎల్‌పీఎల్ ఆరో ఎడిషన్ డిసెంబర్ 1న ప్రారంభమై, 24 మ్యాచ్‌లతో ముగియాల్సి ఉంది. అయితే, 2026 ఫిబ్రవరి-మార్చి నెలల్లో జరిగే టీ20 ప్రపంచ కప్‌కు ఆతిథ్య వేదికలను ఐసీసీ ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని ఎస్ఎల్‌సీ ఒక ప్రకటనలో తెలిపింది. ఎల్‌పీఎల్‌ను వాయిదా వేయడం ద్వారా స్టేడియాల ఆధునీకరణ పనులపై పూర్తిస్థాయిలో దృష్టి సారించేందుకు వీలు కలుగుతుందని పేర్కొంది.ప్రపంచ కప్ కోసం కొలంబో, క్యాండీ, దంబుల్లాలోని మూడు స్టేడియాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు శ్రీలంక బోర్డు తెలిపింది. ఇందులో భాగంగా ప్రేక్షకులకు మెరుగైన సౌకర్యాలు, ఆటగాళ్ల డ్రెస్సింగ్ రూమ్‌లు, శిక్షణా ప్రదేశాల ఆధునీకరణ, అంతర్జాతీయ స్థాయి బ్రాడ్‌కాస్టింగ్ సదుపాయాలు, మీడియా సెంటర్ల అభివృద్ధి వంటి పనులు జరుగుతాయని వివరించింది. ప్రపంచ కప్ వేదికల్లో ఒకటైన కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో ప్రస్తుతం జరుగుతున్న ఐసీసీ మహిళల వన్డే ప్రపంచ కప్ మ్యాచ్‌ల కారణంగా ఆధునీ కరణ పనులుతాత్కాలికంగా నిలిచిపోయాయని, అక్కడి మ్యాచ్‌లు ముగిసిన వెంటనే పనులు తిరిగి ప్రారంభిస్తామని ఎస్ఎల్‌సీ స్పష్టం చేసింది.

## డబ్ల్యూపీఎల్ వేలం తేదీ ఖరారు..

వచ్చే ఏడాది జరగనున్న మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) 2026 ఎడిషన్‌కు ముందు మెగా వేలం జరగనుంది. న్యూఢిల్లీ వేదికగా వచ్చే నెలలో వేలం నిర్వహించాలని బీసీసీఐ భావిస్తోందని క్రిక్‌బజ్ నివేదించింది. దాని ప్రకారం, వేలానికి సంబంధించి ఇప్పటికే ఫ్రాంఛైజీలకు నిర్వహకులు సమాచారం అందించారు. వేలం తేదీ ఇంకా ఖరారు కాలేదు. కానీ నవంబర్ 26, 27 తేదీల్లో ఈ వేలం నిర్వహించే అవకాశం ఉంది. గతంలో బీసీసీఐ.. నవంబర్ 26 నుంచి 29 మధ్య వేలం జరుగుతుందని తెలిపింది. తాజాగా తేదీల్లో మార్పులు జరిగాయి.అయితే ఈ మెగా వేలంలో మొత్తం ఐదు ఫ్రాంఛైజీలు ఎంత మంది ప్లేయర్లను రిటైన్ చేసుకోవాలి? రైట్ టు మ్యాచ్ కార్డు ఎంతమందికి ఉపయోగించొచ్చు? అనే విషయాలపై బీసీసీఐ ఇదివరకే క్లారిటీ ఇచ్చినట్లు తెలుస్తోంది. దాని ప్రకారం ఒక్కో ఫ్రాంఛైజీ గరిష్టంగా ఐదుగురిని మాత్రమే రిటైన్ చేసుకోవచ్చు. ఇందులో ముగ్గురు భారత ప్లేయర్లు, ఇద్దరు విదేశీ ఆటగాళ్లను రిటైన్ చేసుకోవచ్చు. గరిష్టంగా ఇద్దరు అన్‌క్యాప్డ్ ప్లేయర్లను అట్టిపెట్టుకోవచ్చు. ఇక ఫ్రాంఛైజీలు రిటైన్ చేసుకునే ప్లేయర్లతో తొలి ప్లేయర్‌కు రూ.3.5 కోట్లు, రెండో ప్లేయర్‌కు రూ.2.5 కోట్లు, మూడో ప్లేయర్‌కు రూ.1.75 కోట్లు, నాలుగో ప్లేయర్‌కు రూ.కోటి, ఐదో ప్లేయర్‌కు రూ.50లక్షలు చెల్లించాల్సి ఉంటుంది.డబ్ల్యూపీఎల్ వేలంలో ఫ్రాంఛైజీల పర్స్‌ను రూ.15 కోట్లుగా నిర్ణయించారు. ఐదుగురిని రిటైన్ చేసుకుంటే పర్స్ వాల్యూ నుంచి 9.75 కోట్లు కోత పడనుంది. మొత్తంగా ఒక్కో ఫ్రాంఛైజీ గరిష్టంగా 18 మందిని తీసుకోవచ్చు. ఈ లెక్కన మొత్తం ఐదు ఫ్రాంఛైజీలు కలిపి 90 మంది ప్లేయర్లను తీసుకోవచ్చు. తమ రిటెన్షన్ జాబితాను ఫ్రాంఛైజీలు.. నవంబర్ 5లోపు బీసీసీఐకి ఇవ్వాల్సి ఉంది. రైట్ టు మ్యాచ్ కార్డును బీసీసీఐ అందుబాటులో ఉంచింది. అయితే ఇది రిటెన్షన్ ప్లేయర్ల సంఖ్యపై ఆధారపడి ఉంటుంది. ఫ్రాంఛైజీ నలుగురిని రిటైన్ చేసుకుంటే.. ఒక ఆర్టీఎమ్ వాడుకోవచ్చు. ఒక్కర్నీ కూడా రిటైన్ చేసుకోకపోతే.. ఐదు ఆర్టీఎమ్‌లు ఉంటాయి.




# ఆట

## ముందే ఛాన్స్ వచ్చి ఉంటే సచిన్ రికార్డులను బ్రేక్ చేసేవాడిని!

ఆస్ట్రేలియా క్రికెట్‌లో 'మిస్టర్ క్రికెట్'గా అభిమానుల మనసుల్లో చెరగని ముద్ర వేసిన మాజీ బ్యాట్స్‌మెన్ మైక్ హస్సీ తాజాగా చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టిస్తున్నాయి. అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టడానికి ఆలస్యం కావడం పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 'నాకు ముందుగా అవకాశం వచ్చి ఉంటే నా కెరీర్ గణాంకాలు వేరేలా ఉండేవి. సచిన్ టెండూల్కర్ కంటే దాదాపు 5 వేల పరుగులు అధికంగా చేసి ఉండేవాడిని. అత్యధిక సెంచరీలు, మరిన్ని యాషెస్ సిరీస్‌లు, వరల్డ్‌కప్ విజయాలు నా ఖాతాలో చేరేవి' అని ఒక ఇంటర్వ్యూలో ఆయన వ్యాఖ్యానించారు. కెరీర్ తొలినాళ్లలో మైక్ హస్సీ ప్రతిభ ఏమాత్రం తక్కువ కాదు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 61 సెంచరీలు సహా 23 వేలకు పైగా పరుగులు సాధించడం ఆయన అసాధారణ నిలకడకు నిదర్శనం. అయితే, ఆ సమయంలో ఆస్ట్రేలియా జట్టులో ప్రపంచ స్థాయి ఆటగాళ్ల నుండి వచ్చిన తీవ్ర పోటీ కారణంగా, ఆయనకు 28 ఏళ్ల వయసు వచ్చే వరకు జాతీయ జట్టులో చోటు దక్కలేదు. అంటే, సుమారు 10 ఏళ్ల పాటు అంతర్జాతీయ వేదికపై ఆడే అవకాశాన్ని హస్సీ కోల్పోయారు. ఈ ఆలస్యం లేకుంటే, ఆయన ప్రపంచ రికార్డులను బద్దలు కొట్టేవారన్నది క్రీడా విశ్లేషకులు కూడా అంగీకరించే విషయం.అంతర్జాతీయ క్రికెట్‌లో ఆలస్యంగా అరంగేట్రం చేసినప్పటికీ, హస్సీ తనదైన ముద్ర వేశారు. 79 టెస్టులు, 185 వన్డేలు, 38 టీ20లలో ఆస్ట్రేలియాకు ప్రాతినిధ్యం వహించి, 12 వేలకు పైగా అంతర్జాతీయ పరుగులు, 22 సెంచరీలు (టెస్టుల్లో 19) సాధించారు. టెస్టుల్లో 51.52, వన్డేల్లో 48.15 సగటుతో 'మిస్టర్ క్రికెట్' తన ఆట పటిమను నిరూపించుకున్నారు. కేవలం 8-9 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్‌లో ఈ స్థాయి గణాంకాలు నమోదు చేయడం ఆయన సామర్థ్యానికి, అంకితభావానికి అద్దం పడుతుంది. మరోవైపు, సచిన్ టెండూల్కర్ తన 16వ ఏట అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టి 24 ఏళ్ల పాటు సాగిన సుదీర్ఘ కెరీర్‌లో 34,357 అంతర్జాతీయ పరుగులు, 100 సెంచరీలు చేసి 'క్రికెట్ దేవుడు'గా చరిత్రలో నిలిచారు. ఈ లెక్కలను బట్టి చూస్తే, హస్సీకి కూడా సచిన్ మాదిరిగా అంత చిన్న వయసులోనే అవకాశం దక్కి ఉంటే, ఆయన పేర్కొన్న విధంగానే మరిన్ని పరుగులు, అదనపు సెంచరీలు సాధించే అవకాశాలు ఉండేవి. హస్సీ చేసిన ఈ వ్యాఖ్యలు.. సరైన సమయంలో అవకాశం దొరకని ఎంతో మంది ప్రతిభావంతులైన ఆటగాళ్ల కెరీర్లపై మరోసారి చర్చను రేకెత్తిస్తున్నాయి.





# చక్కని ఆరోగ్యం

# టైట్ దుస్తులు ధరిస్తున్నారా!

కొంతమంది బిగుతుగా ఉండే దుస్తులు ధరించడానికి ఇష్టపడతారు. వ్యాయామం, యోగా వంటి సమయాల్లో మాత్రమే కాదు.. తరచుగా బిగుతుగా ఉండే దుస్తులు ధరిస్తారు. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాషన్ పట్ల మక్కువ పెంచుకుంటున్నారు. స్టైలిష్‌గా, ట్రెండీగా కనిపించడానికి ప్రజలు వివిధ రకాల దుస్తులు ధరిస్తున్నారు. కొంతమంది వదులుగా ఉండే దుస్తులను ఇష్టపడతారు.. మరికొందరు శరీరాకృతికి సరిపోయే దుస్తులను ఇష్టపడతారు. ముఖ్యంగా ఫిట్టెడ్ జీన్స్, లెగ్గింగ్స్, బాడీకాన్ డ్రెస్సులు లేదా స్ట్రెచబుల్ టాప్స్ వంటి వాటిని ధరించడానికి ఇష్టపడతారు. ఎందుకంటే అవి స్టైలిష్‌గా కనిపిస్తాయి. అయితే ఇలా ఎక్కువసేపు టైట్ దుస్తులు ధరించడం వల్ల మీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఉంటాయని మీకు తెలుసా? అవును.. ఇది కొంచెం వింతగా అనిపించినా నిజం. ఉద్యోగానికి పనికి, లేదా కాలేజీకి బిగుతుగా ఉండే దుస్తులు ధరించి వెళ్ళే అలవాటు ఉంటే జాగ్రత్తగా ఉండాలి. ఈ విషయంలో చేసిన పరిశోధనలో సంచలన విషయాలు వెల్లడయ్యాయి. పరిశోధన ఏం చెబుతోంది? హెల్త్‌లైన్ ప్రకారం బిగుతుగా ఉండే దుస్తులు సౌకర్యవంతంగా ఉంటాయి. అయితే వాటిని ధరించే సమయంలో అసౌకర్యం కలిగితే.. రు చాలా బిగుతుగా దుస్తులు ధరిస్తున్నారని అర్థం. అప్పుడు చర్మం ఎరుపుగా



మారడం, చికాకు,శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. షేప్‌వేర్, ప్యాంటీహౌస్ , బ్రాలు వంటి బిగుతుగా ఉండే లోదుస్తులు చర్మంపై అత్యధిక ప్రభావాన్ని చూపుతాయి. బిగుతుగా ఉండే దుస్తులు ఆరోగ్యానికి హానికరం రిజిస్టర్డ్ డైటీషియన్ మిచెల్ రౌచ్ ప్రకారం నెక్‌టైలు, స్ట్రెచ్ దుస్తులు లేదా బాడీ-ఫిట్ దుస్తులు వంటి బిగుతుగా ఉండే దుస్తులు జీర్ణశయాంతర రుగ్మతలను తీవ్రతరం చేస్తాయి. బిగుతుగా ఉండే దుస్తులు ధరించడం వల్ల కడుపు , ప్రేగులపై అదనపు ఒత్తిడి ఏర్పడుతుంది. యాసిడ్ రిఫ్లక్స్ , గుండెల్లో మంట పెరుగుతుంది. దీర్ఘకాలికంగా నిరంతర యాసిడ్ రిఫ్లక్స్ అన్నవాహిక వంటి తీవ్రమైన పరిస్థితులకు దారితీస్తుంది. అప్పుడు ఆహారం మింగడం బాధాకరంగా మారుతుంది. కష్టతరం చేస్తుంది. ఎవరైనా ఉబ్బరంతో బాధపడుతుంటే..గుతుగా ఉండే దుస్తులు ధరిస్తే జీర్ణక్రియను ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి. అంతేకాదు బిగుతుగా ఉండే ప్యాంటు, ప్యాంటీహౌస్ లేదా షేప్‌వేర్ ధరించడం వల్ల శ్వాస సామర్థ్యం తగ్గుతుంది. వ్యాయామాల సమయంలో చెమట పట్టడం వల్ల కూడా ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. బెల్టులు , న్స్ వంటి బిగుతుగా ఉండే దుస్తులు మెరాల్జియా పరేస్తేటికా అనే వెన్నెముక నరాల కుదింపుకు కారణమవుతాయని.. ఇది తొడ బయటి భాగంలో జలదరింపు, తిమ్మిరి లేదా మంట కారణమవుతుందని పరిశోధనలు తెలియజేస్తున్నాయి. వ్యాయామాలపై బిగుతుగా ఉండే దుస్తుల ప్రభావం టొరంటో విశ్వవిద్యాలయం 2020లో జరిపిన ఒక అధ్యయనం ప్రకారం బిగుతుగా ఉండే వ్యాయామ దుస్తులు మహిళల అథ్లెటిక్ పనితీరును ప్రభావితం చేశాయి. యామం చేసేటప్పుడు బిగుతుగా ఉండే దుస్తులు ధరించడం తప్పు కాకపోయినా.. అందరికీ సౌకర్యంగా ఉండదు. ఎంపిక మీ ఇష్టం. మీరు మీ వ్యాయామం సమయంలో బిగుతుగా ఉండే దుస్తులు ధరించడం సౌకర్యంగా ఉంటే.. దరించ వచ్చు. అయితే ధరించే సమయంలో ఇబ్బంది కలిగే.. అవి చాలా అసౌకర్యానికి గురి చేస్తాయని అంటున్నారు.

# ఈ యోగాసనాలు మలబద్ధకం, గ్యాస్ సమస్యలకు యమపాశాలు!

నేటి బిజీ జీవనశైలిలో దాదాపు ప్రతి ఒక్కరికీ మలబద్ధకం, గ్యాస్ సమస్యలు వచ్చేశాయి. దీనికి ప్రధాన కారణాలు చెడు ఆహారపు అలవాట్లు, తగినంత నీరు తాగకపోవడం, శారీరక శ్రమ లేకపోవడం. ఎక్కువసేపు కూర్చోవడం, సమయానికి తినకపోవడం కూడా కడుపు సమస్యలను కలిగిస్తాయి. దీనితో పాటు ఒత్తిడి, నిద్ర లేకపోవడం, బలహీనమైన జీర్ణవ్యవస్థ కూడా మలబద్ధకం, గ్యాస్ సమస్యలకు కారణాలు. ఆఫీసుల్లో పనిచేసే వారిలో, వృద్ధులలో, రోజంతా కూర్చునే వారిలో, తక్కువ నీళ్లు తాగే వారిలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. ఇది మలబద్ధకం, కడుపు నొప్పి, ఆకలి లేకపోవడం వంటి సమస్యలను కలిగిస్తుంది. యోగా శరీరాన్ని మాత్రమే కాకుండా మనస్సును కూడా ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది శరీరంలో సమతుల్యతను కాపాడుతుంది. క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల జీర్ణవ్యవస్థ బలపడుతుంది. పేగు సామర్థ్యాన్ని పెంచుతుంది. ఇది మలబద్ధకం, గ్యాస్ సమస్యలను తగ్గిస్తుంది. యోగా శరీరంలో రక్త



ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. ఉదర కండరాలను సాగదీస్తుంది. ఆహారాన్ని జీర్ణం చేసే సామర్థ్యాన్ని పెంచుతుంది. అంతేకాకుండా యోగా ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇది కడుపు సమస్యలకు ప్రధాన కారణం. యోగా ఒక చికిత్స మాత్రమే కాదు. రోజువారీ జీవితంలో సమతుల్యత, క్రమశిక్షణను కూడా తీసుకువస్తుందని, ఇది ఆరోగ్యకరమైన కడుపు ఆరోగ్యాన్ని నిర్వహించడానికి చాలా అవసరమని నిపుణులు అంటున్నారు. ఈ ఆసనం కడుపులో పేరుకుపోయిన వాయువును బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఇది ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. ప్రేగు కదలికలకు సహాయపడుతుంది. ఈ యోగా క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఈ ఆసనం ఉదర కండరాలను టోన్ చేస్తుంది. పేగు కదలికలను పెంచుతుంది. ఇది పేరుకుపోయిన వాయువును విడుదల చేస్తుంది. మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఈ ఆసనం వేయడం వల్ల కడుపు, ఛాతీపై తేలికపాటి ఒత్తిడి ఏర్పడుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది గ్యాస్, ఆమ్లత్వం, కడుపు నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఈ ఆసనం పేగు కదలికలను సులభతరం చేస్తుంది. మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ ఆసనం చేస్తున్నప్పుడు గోరువెచ్చని నీళ్లు తాగితే మరింత ప్రభావవంతంగా ఉంటుంది. ఈ ఆసనాల న్నింటినీ ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో లేదంటే భోజనం చేసిన కొన్ని గంటల తర్వాత చేయడం వల్ల మల బద్ధకం, గ్యాస్ సమస్యలలో మెరుగుదల కనిపిస్తుంది.


# ఇలా వాకింగ్ చేస్తే బరువు తగ్గొచ్చు!



ఆరోగ్యాన్ని కాపాడు కోవడానికి చాలా మంది ఉదయం లేదా సాయం త్రం వాకింగ్ చేస్తుంటారు. ఇది శరీరానికి అనేక ప్రయోజ నాలను అందించే వ్యాయామం. కానీ మీరె ప్పుడైనా వెనుకకు నడవడానికి ప్రయత్నిం చారా? కొంతమందికి ఇది వ్యాయామమా కాదా అని అయోమయం కూడా కలుగు తుంది. మరికొందరు ఇది సరదా కోసం చేసే మార్నింగ్ వాకింగ్ ఆరోగ్యానికి మంచిదన్న సంగతి అందరికీ తెలిసిన విషయమే. ఆరో గ్యాన్ని కాపాడుకోవడానికి చాలా మంది ఉదయం లేదా సాయంత్రం వాకింగ్ చేస్తుంటారు. ఇది శరీరానికి అనేక ప్రయోజనాలను అందించే వ్యాయామం. కానీ మీరెప్పుడైనా వెనుకకు నడవడానికి ప్రయత్నించారా? కొంతమందికి ఇది వ్యాయామమా కాదా అని అయోమయం కలుగుతుంది. మరికొందరు ఇది సరదా కోసం చేసే వ్యాయామం అని అనుకుంటారు. కానీ ఇలా రివర్స్ వాకింగ్ చేయడం ఇటీవల కాలంలో చాలా ప్రసిద్ధి చెందింది. దీనివల్ల అనేక ఆరోగ్య ప్రయోజ నాలు ఉండటమే అందుకుకారణం. నిజానికి, రివర్స్ వాకింగ్‌వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఈ వ్యాయా మం శారీరక, మానసిక ఆరోగ్యంపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని నిపుణులు కూడా చెబుతున్నారు. సాధారణ నడకతో పోలిస్తే, రివర్స్ వాకింగ్ కండరాలను చురుగ్గా ఉంచ డంలో సహాయపడుతుంది. అంతే కాదు, ఈ వ్యాయామం అథ్లెట్లు, ఫిట్‌నెస్ ఔత్సాహి కులకు కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ రివర్స్ వాకింగ్ విద్యా ర్థులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఈ వ్యాయామం ఏకాగ్రతను పెంచుతుంది. వెనుకకు నడవడానికి ఎక్కువ శ్రద్ధ అవస రం. కాబట్టి దీనికి ఇవ్వబడిన ఏకాగ్రత పడిపోయే భయాన్ని తగ్గిస్తుంది. అంతేకాదు ఇది మానసికంగా బలంగా కూడా మారుస్తుంది. ముందుకు నడవడం కంటే వెనుకకు నడవడం వల్ల హృదయ స్పందన రేటు పెరుగు తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ వ్యాయామం గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరచడమే కాకుండా కేలరీలను వేగంగా బర్న్ చేయడం ద్వారా బరువును నియం త్రించడంలో సహా య పడు తుంది.

# తమలపాకుతో మొండి దగ్గుకు చెక్

కొందరికి దగ్గు ఎంతకూ తగ్గదు. అన్ని సీజన్లలో దగ్గు వేది స్తుంటుంది. ఇలాంటి దీర్ఘకాలిక దగ్గు సమస్యలకు గతంలో నానమ్మలు, అమ్మమ్మలు వివిధ ఇంటి చిట్కాలను వినియోగించేవారు. దీర్ఘకాలిక దగ్గుకు తమలపాకులను కాల్చి వాటి బూడిదను తేనెతో కలిపి పిల్లలకు పట్టిస్తే దగ్గు ఇట్టే.. వాతావరణంలో మార్పులు సంభవించినప్పుడు చాలా మందికి దగ్గు, జలుబు, జ్వరం వంటి సమస్యలతో బాధపడుతుంటారు. అయితే కొందరికి దగ్గు ఎంతకూ తగ్గదు. అన్ని సీజన్లలో దగ్గు వేదిస్తుంటుంది. ఇలాంటి దీర్ఘకాలిక దగ్గు సమస్యలకు గతంలో నానమ్మలు, అమ్మమ్మలు వివిధ ఇంటి చిట్కాలను వినియోగించేవారు. దీర్ఘకాలిక దగ్గుకు తమలపాకులను కాల్చి వాటి బూడిదను తేనెతో కలిపి పిల్లలకు పట్టిస్తే దగ్గు ఇట్టే మాయం అయ్యేంది. ఇది సాంప్రదాయ జానపద ఔషధం. పూర్వ కాలం నుంచి చాలా ఇళ్లలో అమ్మమ్మలు ఈ చిట్కాను అనుసరించేవారు.



ఆయుర్వేదం, సాంప్రదాయ వైద్యంలో వినియోగించే తమలపాకులను దగ్గు, బ్రోన్కైటిస్ వంటి శ్వాసకోశ సమస్యలకు ఉపయోగిస్తారు. దీని కఫహర లక్షణాలు కఫం లేదా శ్లేష్మం తొలగించడంలో సహాయపడతాయి. తమలపాకులలో సూక్ష్మక్రిములను తొలగించడంలో, గొంతు మంటను తగ్గించడంలో సహాయపడే సమ్మేళనాలు తమలపాకులో ఉంటాయి. తమలపాకుతోపాటు దగ్గు చికిత్సలో తేనె కూడా ప్రభావం పనిచేస్తుందని శాస్త్రీయంగా నిరూపించబడింది. తేనె సహజ దగ్గును అణిచివేస్తుంది. దీని మందపాటి జిగట గొంతులోని వాపు కణజాలాలపై రక్షణ పొరను సృష్టిస్తుంది. తద్వారా గొంతు చికాకును తగ్గిస్తుంది. దగ్గును సైతం క్రమంగా తగ్గిస్తుంది.తేనెలో సహజ యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడతాయి. తమలపాకులను కాల్చిన బూడిదలో తేనె కలిపి సేవిస్తే దగ్గు తగ్గుందనడానికి నిర్దిష్ట శాస్త్రీయ ఆధారాలు లేవు. అయితే ఆ సాంప్రదాయ వైద్య పద్ధతిలో ఆకులను కాల్చడం వల్ల వాటిలోని కొన్ని భాగాలు కేంద్రీకృతమవుతాయని నిపుణులు చెబుతున్నారు. ఇది అనారోగ్య సమస్యలకు మరింత ప్రభావవంతంగా పనిచేస్తుంది. తమలపాకుల కఫహర, శోథ నిరోధక లక్షణాలు దగ్గు నుంచి ఉపశమనం పొందడంలో పనిచేస్తాయి. ఇది గొంతు అసౌకర్యాన్ని తగ్గించడంలోనూ ప్రభావవంతంగా ఉంటుంది. అయితే ఉపయోగించే ముందు తమలపాకు కాల్చిన బూడిద నాణ్యత చాలా ముఖ్యం. సాధారణంగా తమలపాకు రసం లేదా తమలపాకు టీ సురక్షితమైనదిగా భావిస్తుంటారు. అదే తమలపాకులను కాల్చి తేనెతో కలిపే విధానంలో శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఇది దీర్ఘకాలిక దగ్గు సందర్భాలలో దీనిని వినియోగిస్తారు.

# రోజుకు ఒక యాపిల్ తింటున్నారా?

రోజుకో యాపిల్ తింటే డాక్టర్‌తో పని ఉండదనేది మనం తరచూగా వింటూ ఉంటాం. కానీ, మీరు నిజంగా దీన్నీ ట్రై చేశారంటే ఆ అద్భుతాన్ని అనుభవిస్తారు. రోజుకో యాపిల్ తింటే శరీరంలో జరిగే మ్యాజిక్ లాంటి మార్పును మీరు గమనిస్తారు. యాపిల్ ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుచేస్తుంది. ఇది దీర్ఘకాలిక మలబద్దక సమస్యను కూడా తగ్గిస్తుంది. యాపిల్‌లో విటమిన్ ఉంటుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. రోజుకో యాపిల్ తింటే డాక్టర్‌తో పని ఉండదనేది మనం తరచూగా వింటూ ఉంటాం. కానీ, మీరు నిజంగా దీన్నీ ట్రై చేశారంటే ఆ అద్భుతాన్ని అనుభవిస్తారు. రోజుకో యాపిల్ తింటే శరీరంలో జరిగే మ్యాజిక్ లాంటి మార్పును మీరు గమనిస్తారు. యాపిల్ ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుచేస్తుంది. ఇది దీర్ఘకాలిక మలబద్దక సమస్యను కూడా తగ్గిస్తుంది. యాపిల్‌లో విటమిన్ జ ఉంటుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. యాపిల్ రెగ్యులర్‌గా తింటే రక్తపోటు కూడా అదుపులో ఉంచుంతుంది. ప్రతిరోజూ యాపిల్



తినడం వల్ల మెరిసే చర్మం సొంతం చేసుకోవచ్చు. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. యాపిల్ పండ్లలో పెక్టిన్ అనే ఫైబర్ ఉంటుంది. ఇది ప్రీ బయోటిక్‌గా పనిచేస్తుంది. అందువల్ల జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బాక్టీరియా పెరుగుతుంది. దీంతో జీర్ణవ్యవస్థ పనితీరు సరిగ్గా ఉంటుంది. యాపిల్‌లో ఉండే ఫైటోకెమికల్స్ గుండె సంబంధిత వ్యాధులను తగ్గిస్తుంది. అంతేకాదు ఇది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను నివారిస్తుంది. యాపిల్‌లో క్యాలరీలు కూడా తక్కువగా ఉంటాయి. కాబట్టి బరువు కూడా పెరగరు. యాపిల్ పండును రోజుకు ఒకటి తినడం వల్ల శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గు తాయి. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా హార్ట్ ఎటాక్ రాదు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రోజూ తినడం వల్ల శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. పొట్ట కొవ్వు కరుగుతుంది. డయాబెటిస్ రాకుండా యాపిల్ పండ్లు మనల్ని రక్షిస్తాయి. రోజుకు ఒక యాపిల్‌ను తినడం వల్ల జ్ఞాపకశక్తి సైతం పెరుగుతుంది. దీంతో మెదడు యాక్టివ్‌గా ఉంటుంది. యాపిల్ పండ్లు ఊపిరితిత్తుల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. యాపిల్ పండ్లలో యాంటీ ఆక్సి డెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఊపిరితిత్తులు డ్యామేజ్ అవకుండా చూస్తాయి. ఊపిరితిత్తుల్లో పేరుకుపోయే కఫాన్ని కరిగిస్తాయి. రోజుకో యాపిల్ తినడం వల్ల కంటి చూపు మెరుగు పడుతుంది. యాపిల్ పండ్లలో విటమిన్ ఎ సమృద్ధిగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే కళ్లలో శుక్లాలు అనే సమస్య రాకుండా చూసుకోవచ్చు. దీంతోపాటు ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీని వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులు రావు. అలాగే దగ్గు, జలుబు, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఒత్తిడి, ఆందోళన నుంచి బయట పడవచ్చు. మనస్సు ప్రశాంతంగా మారుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.

# నిమ్మరసంతో బోలెడు లాభాలు

ఎన్నో రకాల అనారోగ్య సమస్యలకు జీర్ణ సంబంధిత సమస్యలు కారణమని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. జీర్ణ వ్యవస్థ మెరుగ్గా ఉంటేనే ఆరోగ్యం కూడా బాగుటుందని నిపుణులు చెబుతుంటారు. అయితే మారిన ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పుల కారణంగా చాలా మందిలో జీర్ణ సంబంధిత సమస్యలు వస్తున్నాయి. భోజనానం చేసే 30 నుంచి 40 నిమిషాల ముందు ఒక గ్లాస్ లెమన్ వాటర్ తాగాలని సూచిస్తున్నారు. ఇలా తాగడం వల్ల ఎన్నో సమస్యలకు పరిష్కారంగా లబిస్తుందని అంటున్నారు. భోజనానికి ముందు నిమ్మరసం తాగడం వల్ల జీర్ణాశయంలో ఉండే ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా పెరుగుతుంది, ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తుంది. అలాగే, నిమ్మరసం ఆహారం జీర్ణం కావడానికి సహాయపడే జీర్ణ రసాలను ప్రోత్సహిస్తుంది. బరువు తగ్గాలనుకునే వారు కూడా భోజనానికి ముందు నిమ్మరసం తాగాలని నిపుణులు చెబుతున్నారు. నిమ్మకాయ నీరు ఆకలిని నియంత్రించడంలో సహాయపడుతుంది. దీంతో సహంజంగానే తక్కువ ఆహారం తీసుకుంటాం. ఇది ఒకరకంగా బరువు తగ్గడానికి దోహదపడుతుంది. అలాగే నిమ్మకాయ నీరు జీవ క్రియను పెంచుతుంది, ఇది కేలరీలను వేగంగా బర్న్ చేయడంలో ఉపయోగ పడుతుంది దీంతో సులభంగా బరువు తగ్గొచ్చు. లెమన్ వాటర్‌ను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఒత్తిడి, ఆందోళనతో బాధపడుతున్న వారికి బాగా ఉపయోగపపడుతుంది. సాధారణంగా ఒత్తిడి కూడా జీర్ణ వ్యవస్థపై ప్రభావం పడుతుందని నిపుణులు అంటున్నారు. ఎసిడిటీ సమస్యతో బాధపడేవారు భోజనానికి ముందు నిమ్మరసం తాగడం వల్ల కూడా మేలు జరుగుతుంది. శరీరంలోని ఎసిడిటీని బ్యాలెన్స్ చేయడలో లెమన్ వాటర్ కీలక పాత్ర పోషిస్తుందని అంటున్నారు. రోగ నిరోధక శక్తికి బలోపేతం చేయడంలో నిమ్మ రసం ఉప యోగపడు తుంది. ఇదులోని విటమిన్ సితో పాటు యాంటీ ఆక్సిడెంట్స్ శరీరంలో రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. దీంతో తరచూ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడొచ్చు. కేవలం కడుపు సంబంధిత సమస్యలు మాత్రమే కాకుండా. చర్మ ఆరోగ్యానని సంక్షించడంలో నిమ్మరసం ఎంతో ఉపయోగపడుతుంది నిమ్మకాయలో ఉండే విటమిన్ సి చర్మాన్ని కాంతివంతంగా, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి మేలు చేస్తాయి.





# సినిమా



## స్మృతి ఇరానీ సీరియల్‌లో బిల్ గేట్స్



బాంబే టైమ్స్ సమాచారం ప్రకారం, బిల్ గేట్స్ సీరియల్‌లో టుల్సీతో వీడియో కాల్ ద్వారా మాతృ, శిశు ఆరోగ్యంపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఇది మూడు ఎపిసోడ్‌ల ప్రత్యేక కథాంశంలో భాగమవుతుందని నివేదికలు చెబుతున్నాయి. ఈ సన్నివేశం ద్వారా బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలను సీరియల్ కథలో భాగంగా చూపించనున్నారు. అంటే, ఇప్పటి వరకు కుటుంబ సమస్యలు, కుట్రలతో నిండిన టుల్సీ కథలో ఇప్పుడు సామాజిక అంశం కూడా మిళిత మవుతోంది. స్మృతి ఇరానీ గతంలో ఈ సీరియల్‌తో భారత టీవీ రంగాన్ని కుదిపేసిన స్టార్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆమెకు బిల్ గేట్స్‌తో వర్చువల్ సీన్ ఉండడం టెలివిజన్ చరిత్రలో అరుదైన సంఘటన గా చెప్పుకోవచ్చు. అభిమానులు ఈ కలయికను సరదాగా "క్యుంకి సాస్ భీ కభీ బిలియనీర్ థీ" అంటూ సోషల్ మీడియాలో మీమ్స్ పంచుకుంటున్నారు.

ప్రపంచ టెక్ దిగ్గజం, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఇప్పుడు భారతీయ టెలివిజన్ చరిత్రలోనే అత్యంత ప్రాచుర్యం పొందిన "క్యుంకి సాస్ భీ కభీ బహూ థీ" సీరియల్‌లో కనిపించనున్నట్టు తెలుస్తుంది. ప్రస్తుతం ఈ వార్త సోషల్ భారీ చర్చకు దారి తీసింది.

## ఇంటి పేరు మార్చిన హన్సిక..



సెల బ్రిటీల సోషల్ మీడియా అకౌంట్లు ఇప్పుడు వారి పర్సనల్ డైరీలు లాగా మారిపోయాయి. చిన్న చేంజ్ కూడా పెద్ద వార్తలకు దారితీస్తుంది. అలాంటి సందర్భంలో స్టార్ హీరోయిన్ హన్సిక మోత్వాని చేసిన పని ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కొంతకాలంగా మ్యారేజ్ లైఫ్‌లో ఇబ్బందులు వచ్చాయనే రూమర్స్ వినిపిస్తున్న సమయంలో, హన్సిక తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో చిన్న మార్పు చేసింది. చాలా మంది దీన్ని విడాకుల రూమర్స్‌తో లింక్ చేశారు. హన్సిక ఈ స్పెల్లింగ్ మార్పు సడెన్ నిర్ణయం కాదని, దీని వెనుక తల్లి మోనా మోత్వాని ఉన్నారని తెలుస్తుంది. తల్లికి న్యూమరాలజీపై విశ్వాసం కలిగివుండటం, ఫ్యూచర్‌కు పాజిటివ్ ఎనర్జీ తెచ్చేలా పేరు మార్చే ఆలోచన చేసినట్టు హన్సిక వివరించింది. తల్లీకూతుళ్ల మధ్య పెద్ద చర్చలు, గొడవలు కూడా జరిగాయని, చివరికి తల్లి చెప్పిన మేరకు ఈ మార్పుకు ఓకే చెప్పానని హన్సిక పేర్కొంది. ఇకపై తనను ఇదే స్పెల్లింగ్‌తో పిలవాలని కోరిన హన్సిక.. మిగతాది నా పర్సనల్ లైఫ్ అంటూ సరదాగా ముగించింది. ఇక హన్సిక, బిజినెస్ మ్యాన్ సోహైల్ ఖతురియాతో 2022 డిసెంబర్‌లో జైపూర్‌లో గ్రాండ్ గా వివాహం చేసుకున్నారు. వారి లవ్ స్టోరీని "లవ్, షాదీ అండ్ డ్రామా" పేరుతో డాక్యు-సిరీస్‌గా కూడా రిలీజ్ చేశారు. అయితే, 2025 నుండి జంట మధ్య గొడవలు జరిగాయని రూమర్స్ మొదలయ్యాయి. హన్సిక తన పెళ్లి ఫోటోలన్నీ ఇన్‌స్టాగ్రామ్ నుండి డిలీట్/ఆర్కైవ్ చేయడం, భర్త సోహైల్ ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్‌ను ప్రైవేట్‌లోకి మార్చడం, వారిద్దరూ పండుగల సమయంలో వేర్వేరుగా కనిపించడం ఈ రూమర్స్‌ను మరింత బలపరచింది. వారి విడాకులపై ఇప్పటి వరకు ఎలాంటి క్లారిటీ లేదు. ఇక హన్సిక తన కెరీర్‌ను చైల్డ్ ఆర్టిస్ట్‌గా ప్రారంభించింది. "షక లక బూమ్ బూమ్ సీరియల్", "కోయి మిల్ గయా" వంటి సినిమాలతో ప్రారంభించారు.

## పక్కా మాస్ బీట్‌తో 'సూపర్ డూపర్' సాంగ్




'మాస్ జాతర' చిత్రం నుండి ఇప్పటికే విడుదలైన 'తు మేరా లవర్', 'ఓలే ఓలే', 'హుడియో హుడియో' పాటలు శ్రోతలను విశేషంగా ఆకట్టుకొని, సామాజిక మాధ్యమాల్లో ఉర్రూత లూగించాయి. తాజాగా చిత్ర బృందం నాలుగో గీతంగా ఉత్సాహభరితమైన మాస్ పాట 'సూపర్ డూపర్'ను విడుదల చేసింది. రవితేజ మాస్‌కి, శ్రీలీల ఎనర్జీకి తగ్గట్టుగా స్వరపరిచిన ఈ ట్యూన్ అందరినీ కట్టిపడేస్తోంది. 'ఈ చిత్రాన్ని, ఆల్బమ్‌ని మరింతగా ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లేలా ఈ 'సూపర్ డూపర్' గీతముంది. రెండు ఉత్సాహభరితమైన పాటలు, ఓ మంచి మెలోడీతో ఇప్పటికే 'మాస్ జాతర' ఆల్బమ్ ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. మునుపటి మాస్ మహారాజా రవితేజను గుర్తుచేసేలా, ఆయనకు మాత్రమే సాధ్యమయ్యే స్వాగ్ ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీలీల తన అద్భుతమైన నృత్య ప్రదర్శనతో మరోసారి తెరపై వెలుగులు వెదజల్లారు. ఈ గీతాన్ని సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో తనదైన శైలిలో అద్భుతంగా స్వరపరిచారు. భీమ్స్ సిసిరోలియోతో కలిసి రోహిణి సోరట్ ఆలపించడం ఈ పాటకు మరింత హుషారుని తీసుకొని వచ్చింది. గీత రచయిత సురేష్ గంగుల అందరూ పాడుకునేలా ఉల్లాసభరితమైన సాహిత్యాన్ని అందించి ఆకట్టుకున్నారు' అని చిత్ర యూనిట్ తెలిపింది. తెలుగులో ఎన్నో విజయవంతమైన చిత్రాలకు రచయితగా పనిచేసిన భాను భోగవరపు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రం ఈనెల 31న విడుదల కానుంది.

## భిన్న ప్రేమకథా చిత్రం



అనీష్ హీరోగా, స్వీయ దర్శకత్వంలో రానున్న 'లవ్ ఓటీపీ' చిత్రాన్ని విజయ్ ఎం రెడ్డి నిర్మించారు. పుష్ప మణిరెడ్డి సమర్పణలో భావప్రీత ప్రొడక్షన్స్ బ్యానర్‌లో రూపొందుతున్న ఈ చిత్రంలో రాజీవ్ కనకాల ప్రధాన పాత్రలో నటించారు. జాన్విక, నాట్య రంగ వంటి వారు కీలక పాత్రల్ని పోషించారు. ఈ సినిమాను నవంబర్ 14న రిలీజ్ చేయబోతున్నారు. ఈ మేరకు బుధవారం చిత్ర ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. రాజీవ్ కనకాల మాట్లాడుతూ, 'ఈ చిత్రాన్ని తెలుగు, కన్నడ భాషల్లో చిత్రీకరించాం. ఇందులో నేను తండ్రి పాత్రను పోషించాను. కొడుకుని కూతురిలా చూసుకునే ఓ డిఫరెంట్ ఫాదర్ క్యారెక్టర్ నాది. థియేటర్లో అందరూ ఎంజాయ్ చేసేలా, పగలబడి నవ్వుకునేలా ఈ చిత్రం ఉంటుంది' అని తెలిపారు. 'ఇందులో మంచి కంటెంట్ ఉంటుంది. మేం కంటెంట్‌ను నమ్మి ఈ మూవీని చేశాం. అందుకే పది రోజుల ముందే మీడియాకు మూవీని చూపించాలని అనుకున్నాం. విజయ్ సహకారాన్ని నేను ఎప్పటికీ మర్చిపోలేను' అని హీరో, దర్శకుడు అనీష్ చెప్పారు. నిర్మాత విజయ్ ఎం రెడ్డి మాట్లాడుతూ, 'అనీష్‌తో నాకు మంచి అనుబంధం ఉంది. ట్రైలర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాను. సినిమా కూడా చాలా బాగా వచ్చింది. రాజీవ్ కనకాల మాకు ఎంతో సపోర్ట్ చేశారు' అని తెలిపారు. 'తెలుగులో ఇదే నాకు మొదటి చిత్రం. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన మేకర్స్‌కి థ్యాంక్స్' అని హీరోయిన్ జాన్విక చెప్పారు.

## 'టాక్సిక్' షూటింగ్‌కు బ్రేక్..




గత కొద్ది కాలంగా హీరోలు నిర్మాతలుగా, దర్శకులుగా రాణిస్తున్నారు. తమ సినిమాలను తామే తెరకెక్కించుకుంటూ రిస్క్ తీసుకుంటున్నారు. ముందుగా డైరెక్టర్లు ఫిక్స్ చేసుకున్నప్పటికీ షూటింగ్ దశలో ఉన్నప్పుడు పలు మనస్పర్థలు తలెత్తడంతో ఆ ప్రాజెక్ట్ నుంచి తప్పుకుంటున్నారు. దీంతో షూటింగ్‌లు ఆగిపోతున్నాయి. తాజాగా, యష్ హీరోగా చేస్తున్న 'టాక్సిక్' సినిమా విషయంలోనూ ఇలాంటి సమస్యలే తలెత్తినట్లు సమాచారం. దీంతో షూటింగ్ మధ్యలోనే ఆపేసినట్లు టాక్. ఈ సినిమాను తెరకెక్కిస్తున్న గీతూ మోహన్ దాస్ 'టాక్సిక్' నుంచి తప్పుకున్నట్లు టాక్. ఇప్పటివరకు ఆమె తీసిన ఫుటేజ్ చూసి యష్ నిరాశ పడినట్లు తెలుస్తోంది. అది నచ్చకపోవడంతో రిషూట్స్ చేస్తున్నారట. అయినా యష్ సంతృప్తి చెందక పోవడంతో పాటు షూట్ డిలే చేస్తున్నాడట. దీంతో ఇదంతా నచ్చక గీతూ తప్పుకోగా.. యష్ మెగా ఫోన్ పట్టబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. మిగిలిన సినిమాను తెరకెక్కించే పనిలో పడ్డారట. ఇందులో నిజమెంత అనేది తెలియనప్పటికీ యష్ రిస్క్ తీసుకోబోతున్నాడా? హిట్ అందుకుంటాడా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక హీరో విశాల్ సైతం ఇలాగే చేస్తున్నాడు. 'మకుటం' తెరకెక్కిస్తున్న దర్శకుడు రవి అరసుతో మనస్పర్థలు తలెత్తడంతో ఆయన ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నాడు. ఇక మిగిలిన సినిమా విశాల్ దర్శకత్వంలో రాబోతుంది. ఇక ఆయనను ఫాలో అవుతూ యష్ కూడా 'టాక్సిక్'

## సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని



శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ పై రెండవ ప్రాజెక్టుగా సుధీర్ శ్రీరామ్ రచన దర్శకత్వంలో శివాజీ, లయ జంటగా ప్రేక్షకుల ముందుకు రానున్నారు. బాల నటుడు రోహన్, అలీ, ధనరాజ్, రఘుబాబు, 30 ఇయర్స్ పృధ్వీ తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. తాజాగా మేకర్స్ ఈ చిత్రానికి 'సాంప్రదాయని సుప్పిని సుద్దపూసని' అనే ఆసక్తికరమైన టైటిల్ పెట్టారు. 90 వెబ్ సిరీస్‌లో శివాజీ, రోహన్ మధ్య వచ్చే ఈ బీజీఎం వైరల్ అయ్యింది. ఈ చిత్రంలో పంచాయతీ సెక్రెటరీ శ్రీరామ్‌గా శివాజీ కనిపించనున్నారు. టైటిల్ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో శివాజీ, లయ సీరియస్‌గా నడుస్తూ ముందుకు వస్తుండగా రోహన్ సెల్ఫీ తీసుకుంటూ కనిపించడం అందర్నీ అలరిస్తోంది. చిత్తూరు బ్యాక్‌డ్రాప్‌లో జరిగే కథలో ఒక క్రైమ్ ఎలిమెంట్ కూడా ఉన్నట్లు మోషన్ పోస్టర్‌లో ఉండటం విశేషం. ఈ చిత్రానికి నిర్మాత : శివాజీ సొంటినేని, రచన %-% దర్శకత్వం : సుధీర్ శ్రీరామ్, సంగీత దర్శకుడు : రంజిన్ రాజ్, ఎడిటర్ : బాలు మనోజ్.డి, కెమెరామెన్ : రిత్విక్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : ప్రసాద్ లింగం, ధీరజ్.పి.

## ఇప్పుడు కాదు 65 ఏళ్ల తర్వాత..



తెలుగు సినీ ప్రేక్షకులకు సీనియర్ నటి రేణు దేశాయ్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భార్యగా సుపరిచితమైన రేణు, బద్రి సినిమాతో తెలుగుతెరకు పరిచయమైంది. కెరీర్‌లో పెద్దగా సినిమాలు చేయని రేణూ పవన్ నుండి విడిపోయిన తర్వాత ఇద్దరు పిల్లల బాగోగులు చూసుకుంటూ జీవితం గడుపుతుంది. ఇటీవల టైగర్ నాగేశ్వరరావు సినిమాతో రీఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. రేణు సోషల్ మీడియా ద్వారా జంతు సంరక్షణ, సామాజిక అంశాలపై తన అభిప్రాయాలను తరచుగా పంచుకుం టుంది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆమె సన్యాసం తీసుకునే ప్లాన్స్ గురించి మాట్లాడినట్లు కొన్ని మీడియా సైట్స్ ప్రచురించడంతో, అభిమానులు షాక్‌లో ఉన్నారు. అయితే ఈ వార్తలు నెట్టింట వైరల్ కావడంతో రేణూ దేశాయ్ తాజాగా క్లారిటీ ఇచ్చింది. నేను సరదాగా సన్యాసం తీసుకుంటానని చెప్పాను. నా పిల్లలు ఇంకా చిన్నవారే, వారిని వదిలి సన్యాసం తీసుకునే బాధ్యత లేని తల్లిని కాదు" అని ఆమె స్పష్టం చేశారు. ఓ ఇంటర్వ్యూలో యాంకర్ "కెరీర్‌లో అన్ని చూశారు, నెక్స్ట్ ప్లాన్ ఏంటి?" అని అడిగినప్పుడు సరదాగా సన్యాసం తీసుకుంటానని చెప్పినట్టు రేణు తెలిపారు. రేణు తన భక్తిని కొనసాగించడానికి ఇష్టపడుతున్నప్పటికీ, అది పిల్లల తరువాతనే అని చెప్పుకొచ్చింది. ఇప్పుడు నా వయసు 45 మాత్రమే. 65 ఏళ్ళ తరువాత నే సన్యాసం తీసుకుంటాను" అని చెప్పి రూమర్స్‌కి క్లారిటీ ఇచ్చింది. మీడియా రూమర్స్ కొన్నిసార్లు చాలా ఇబ్బంది పెడతాయని, సమాజంలో ఉన్న వాస్తవ సమస్యలపై ఎక్కువ దృష్టి పెట్టాలని కోరారు. ఇలాంటి చిన్న వార్తలను హైలైట్ చేయరాదని సూచన కూడా చేశారు. ప్రస్తుతం రేణూ దేశాయ్ చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి. కాగా, విడాకుల తర్వాత రేణు దేశాయ్ సినిమాల నుంచి దూరమై, కాస్ట్యూమ్ డిజైనర్, నిర్మాత, దర్శకురాలిగా తన ప్రతిభను చూపించారు.ఇప్పుడు సినిమాల కన్నా ఆధ్యాత్మిక జీవన విధానంపై దృష్టి పెట్టారు.

# మద్యపానాన్ని నిషేధించాలని పోస్టర్ విడుదల

♦ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జల రమణయ్య



కడప ,అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి): మద్యపానాన్ని నిషేధించాలని సోషలిస్ట్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జల రమణయ్య పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మద్యం ఏరులై పారుతుంటే ప్రభుత్వం గానీ అధికారులు కానీ పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. నాలుగు రోజుల కిందట అన్నమయ్య జిల్లా మొలకలచెరువులో కల్తీ మద్యానికి మెటీరియల్ దొరికినప్పటికీ వారిని అరెస్ట్ చేయకుండా ప్రభుత్వ కూటమి నాయకుల హస్తం ఉండడంతో దానిని జాప్యం చేస్తున్నారన్నారు. గతంలో పవన్ కళ్యాణ్ కల్తీ మద్యాన్ని తాగి చాలామంది చనిపోయారని కుండలు బద్దలు కొట్టి మాట్లాడినాడారు. ఇప్పుడు నోరు ఎందుకు మెదపడం లేదని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. నిన్న, మొన్న ఏలూరు జిల్లాలో కూడా కల్తీ మద్యానికి సంబంధించిన వార్తలు వచ్చినప్పటికీ కూడా రాష్ట్ర ప్రభుత్వం సీరియస్గా తీసుకొని మద్యపానాన్ని నిషేధించాలనే ఆలోచన లేదు, బెల్టు షాపులను రద్దు చేయాలని అలాగే చర్యలు చంద్రబాబు గాని కూటమి ప్రభుత్వం కానీ ఎందుకు చర్యలు తీసుకోలేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మద్యపానం పాలసీని రద్దు చేయకపోతే రాబోయే రోజుల్లో సోషలిస్ట్ యూత్ ఫెడరేషన్ పోరాటాల బాట పడుతుందని హెచ్చరించారు. వాటర్ బాటిల్ దొరకదు కానీ, బెల్ట్ షాపులో ఎనీ టైం మందు దొరుకుతుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ఇర్ఫాన్ చలపతి అశోక్ అనిల్ కుమార్, దినకర్ బాబు, జాఫర్, హాజీవలి, కొండయ్య లు పాల్గొన్నారు.

# కడప సువార్త పండుగలు పోస్టర్ ఆవిష్కరణ

♦ పోస్టర్ ఆవిష్కరించిన క్రిస్టియన్ అసోసియేషన్స్

♦ మీటింగ్స్ కన్వీనర్ బ్రదర్ జోయల్ గణేష్



కడప, అక్టోబర్ 23, (వుదయం ప్రతినిధి): కడప నగరం హౌసింగ్ బోర్డు కాలనీలో ఏసుక్రీస్తు ప్రార్థన మందిరంలో కడప నగరంలో ఉన్న ఆల్ క్రిస్టియన్ అసోసియేషన్ లీడర్స్ మరియు పాస్టర్లు గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాస్టర్స్ అసోసియేషన్ వారు ముందుగా కడప సువార్త పండుగ ల పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మీటింగ్స్ కన్వీనర్ బ్రదర్ గణేష్ మాట్లాడుతూ.నవంబర్ మాసం 11,12,13 తేదీలలో సువార్త పండుగలు సభలు కడప సి ఎస్ ఐ గ్రౌండ్లో జరుగునని ముఖ్య ప్రసంగీకులుగా రాజమండ్రి నుంచి విచ్చేయుచున్న అంతర్జాతీయ దైవజనులు జాన్ వెస్లీ సిస్టర్ శ్రీమతి బ్లెస్సి వెస్లీ వీరు విచ్చేయుచున్నారు. రోగుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేయుదురు చక్కటి సంగీత ఉజ్జీవ ఆత్మీయ పాటలు ఉండును. ప్రతి ఒక్కరు ఈ మీటింగ్ కు హాజరై పాల్గొని దైవ ఆశీస్సులు పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాన్ వెస్లీ మినిస్ట్రీస్ కడప కోఆర్డినేటర్ ఎన్ . విజయభాస్కర్, శ్యామ్,బబ్లు మరియు నగరంలో ఉన్న అసోసియేషన్ లీడర్లు, పాస్టర్లు. సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లీడర్లు మల్లెం విజయభాస్కర్, విజయ్ కిషోర్ పాస్టర్ జాన్, బిషప్ దేవియల్, కృష్ణ దాసు,బాబురావు కె డేవిడ్ రాజు,విజయ్ శేఖర్, దైవజనురాలు విజయమ్మ స్పర్జన్, పుల్లారు శ్రీనివాసులు,దేవ భూషణం,అబ్రహం,అమర్, జాన్సన్,రవి,సిస్టర్ భారతి, సిస్టర్ అమ్ములు,మోసే. రాజశేఖర్, ఆనంద్,వినోద్,అజరయ్య దేవరాజు, వరికొండ జార్జి మద్దెల దిలీప్, ఎర్రగుంట్ల పెద్దబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ ఇన్స్పెక్టర్ తో సమావేశమైన ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ప్రతినిధులు.



కడప, అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి) కడప నగరంలోని ద్వారకానగర్ లో ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఆఫీస్ నందు జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ హరిత తో ది ఎన్. సి. ఆర్. సి. నాయకులు రాష్ట్ర చైర్మన్ (అడ్మిన్ ) ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం లో ఫుడ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చాలా ప్రాబ్లమ్స్ ఉన్నమాట నిజమే కానీ, ప్రాబ్లెమ్ ఏదైనా అందరం కలసి సరిచేద్దాం. ముఖ్యంగా సర్టిఫికెట్స్ లేని వాటర్ ప్లాంట్స్, అలాగే హోటల్స్ లో కూడా మీరు చెప్పినవిధంగా ప్రాబ్లెమ్ ఉన్నాయని వాటిని కూడా సరిచేద్దామని, డ్రైనేజ్ వల్ల చాలామందికి విష్యజ్వరాలు వస్తున్నాయని వ్యర్థ పదార్థాలు కాలువలలో వేయకుండా, ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించేలా ప్రజలలో అవగాహనా కల్పించాలని తెలియజేశారు. ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ (అడ్మిన్) మద్దెల నరేష్ బాబు మాట్లాడుతూ,ప్రజలలో, స్టూడెంట్స్ లలో చైతన్యం తేవడానికి అవేర్నెస్ ప్రోగ్రాం పెట్టబోతున్నామని, చాలా షాప్స్ వెయిట్ తేడా వస్తుందని దానిపై కూడా లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ డైరెక్టర్ తో కలసి నిఘా పెట్టడం జరుగుతుందని,అపరిశుభ్రంగా వున్న హోటల్స్, సర్టిఫికెట్స్ లేకుండా వ్యాపారాలు చేస్తున్న వాటర్ బాటిల్స్ తయారు చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో డిస్ట్రిక్ట్ చైర్మన్ కిషోర్, జనరల్ సెక్రటరీ బద్వేల్ సురేష్ బాబు, వైస్ చైర్మన్ సుబ్బారెడ్డి, కోట. సుబ్బారావు, ఉమామహేశ్వర్ రావ్, డిప్యూటీ చైర్మన్ చైర్మన్ నౌషాద్ బాషా, మీడియా సెక్రటరీ రాధాకృష్ణ, సుబ్బారాయుడు,చలపతి, రమేష్ నాయక్, అన్నమయ్య జిల్లా చైర్మన్ మునీర్,ఈశ్వర్, రాకేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉబ్బల వాగు ప్రవాహంలో వ్యక్తి గల్లంతు, మృతి

– రంగం లోకి ఎస్.డి.ఆర్.ఎఫ్ సిబ్బంది

– క్షేత్రస్థాయిలో పరిశీలించిన కావలి ఆర్డీఓ వంశీ కృష్ణ



కావలి,అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి): కావలి డివిజన్ పరిధిలో భారీ వర్షాల నేపథ్యంలో వాగులు, వరదలు పొంగి పొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో వ్యక్తి వరదకు గల్లంతై, మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. కావలి ఆర్డీఓ వంశీ కృష్ణ సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించారు. సేకరించిన వివరాల మేరకు, నెల్లూరు జిల్లా బోగోలు మండలం తాళ్లూరు గ్రామం నుంచి జలదంకి మండలం, చామదల, బ్రాహ్మణక్రాక గ్రామాల మధ్య రోడ్డుపై కలుజు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఉదయం 6:30 గంటల సమయంలో చామదల గ్రామానికి చెందిన దంపూరు మల్లికార్జున, కుమారుడు మల్లీ (45) ద్విచక్ర వాహనంపై చామదల నుంచి కావలికి బయలుదేరాడు. ఉబ్బల వాగు దగ్గర ఉన్నటువంటి రెవెన్యూ సిబ్బంది (వీఆర్ఏ)లు వెళ్లవద్దు అని వారించిన, వినకుండా తక్కువ ప్రవాహం ఉందని చెబుతూ నిర్లక్ష్యంగా ద్విచక్ర వాహనంతో వరదలో ముందుకెళ్లాడు. దీంతో వాహనం కంట్రోల్ చేయలేక ప్రమాదవశాత్తు ప్రవాహంలో కొట్టుకుపోవడం అక్కడున్న వారంతా గమనించారు. సమాచారాన్ని ఉన్నతాధికారులకు, పోలీసులకు తెలియజేయడం జరిగింది. సమాచారం తెలుసుకున్న ఎస్.డి.ఆర్.ఎఫ్ సిబ్బంది 11.30 గంటలకు సంఘటన స్థలాన్ని చేరుకొని ఒక గంటపాటు శ్రమించి మధ్యాహ్నం 12.45 కు మృతదేహాన్ని వెలికి తీశారు. అనంతరం మృతదేహాన్ని పోస్ట్మార్టం నిమిత్తం కావలి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# భారత్ బంద్ కు పిలుపునిచ్చిన మావోయిస్టులు

## విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టిన పోలీసులు.



చింతూరు,అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి): మావోయిస్టులు శుక్రవారం భారత్ బంద్ కు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో గురువారం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, ఎడిషనల్ ఎస్పీ( ఆపరేషన్ ) జగదీష్ హడహల్లి , సీఐ గోపాలకృష్ణ ఆదేశాల మేరకు చింతూరు పోలీసులు అప్రమత్తమయ్యారు. చింతూరు మీదుగా వెళ్లే ప్రతి ఆర్టీసీ బస్సులను, మ్యాజిక్కులను, ద్విచక్ర వాహనదారులను, వివిధ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తున్నారు. చింతూరు ఎస్సై పి. రమేష్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఎదుట తనిఖీలు చేపట్టారు. అలాగే చింతూరు మీదుగా భద్రాచలం వెళ్లే ప్రతి వాహనాన్ని అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ముందు జాగ్రత్త చర్యగా కూనవరం మీదుగా వాహనాలను మళ్లిస్తున్నారు. రోడ్డు నిర్మాణానికి సంబంధించి యంత్రాలను సురక్షిత ప్రాంతాలలో భద్రపరచుకోవాల్సిందిగా ఎస్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీ నిట్ లో నూతన ల్యాబ్ ను ప్రారంభించిన ఇంచార్జ్ డైరెక్టర్

## ప్రొ ఎన్.వి.రమణారావు



తాడేపల్లిగూడెం,అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి):నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లోని బృందావనం భవనంలో రూ 1.65 కోట్లతో ఏర్పాటుచేసిన సెంట్రల్ రీసెర్చ్ ఫెసిలిటీస్ –ఎక్స్ ఆర్ డి ల్యాబ్ ను నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు మాట్లాడుతూ స్ఫటికాకార పదార్థాల పరమాణు మరియు పరమాణు నిర్మాణాన్ని విశ్లేషించడానికి ఎక్స్ రే డీఫ్రాక్షన్ (ఎక్స్ ఆర్ డి) పరికరాలను ఉపయోగిస్తారని చెప్పారు. మెటీరియల్ క్యారెక్టరైజేషన్, నాణ్యత నియంత్రణ కోసం మెటీరియల్ సైన్స్, ఫార్మాసిటికల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల్లో ఉపయోగిస్తారని తెలిపారు.విద్యార్థులు నాణ్యమైన పరిశోధనలు చేసేందుకు ఆధునిక సాంకేతిక పరికరాలతోకూడిన ఈ ల్యాబ్ ఎంతగానో దోహదపడుతుందని, ల్యాబ్ సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని వివరించారు. సెంట్రల్ రీసెర్చ్ ఫెసిలిటీస్ చైర్మన్, డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆచార్యులు డాక్టర్ జే.కృష్ణమూర్తి, డాక్టర్ పి.తపస్ కో ఆర్డినేటర్ లుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్లు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ కే.హిమబిందు, డాక్టర్ వీరేశ్ కుమార్, పలువురు అసోసియేట్ డీన్లు, విభాగాధిపతులు, ఆచార్యులు పాల్గొన్నారు.

# జలమయ ప్రాంతంలో ఎమ్మెల్యే సందర్శన



కడప,అక్టోబర్ 23,(వుదయం ప్రతినిధి) : కడప నగరంలో అకాల వర్షాల కారణంగా ఏఎస్ఆర్ కాలనీ, ఎన్ఎస్ఆర్ కాలనీ, ఆచారి కాలనీ వంటి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న వెంటనే ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి తక్షణమే స్పందించి ఈ ప్రాంతాలను స్వయంగా సందర్శించారు. వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, ఆటోలో ప్రయాణిస్తూ లోతట్టు ప్రాంతాల పరిస్థితిని సమీక్షించారు. నీట మునిగిన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించి, తక్షణ సహాయ చర్యలు చేపట్టారు. అనంతరం, నీటి నిల్వలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కాలువల శుభ్రత, డ్రైనేజ్ వ్యవస్థ బలోపేతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ, ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడం, వారి సురక్షిత జీవనానికి చర్యలు తీసుకోవడం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు మళ్లీ రాకుండా శాశ్వత చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పఠాన్ మన్సూర్ అలీ ఖాన్, డివిజన్ ఇన్‌చార్జ్‌లు శివారెడ్డి, పుల్లారెడ్డి, ఓబులేశు, సుబ్బరాయుడు, సమర వీరారెడ్డి, సుధాకర్, శివరామచారి, ధూపం రాజు, సుధాకర్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# ఆధార్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోండి




యర్రగుంట్ల, అక్టోబర్ 23, (వుదయం ప్రతినిధి): యర్రగుంట్ల మండలంలోని ప్రాథమిక ప్రాథమిక ఉన్నత మరియు ఉన్నత, ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులందరికీ తెలియజేస్తూ మండలం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోట్లదుర్తి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిలమకూరు మరియు జీవనజ్యోతి హై స్కూల్ కడప రోడ్డు నందు గల పాఠశాలల్లో ఆధార్ క్యాంపులు నిర్వహించారు. 23/10/2025 నుండి 30/10/2025 వరకు ఆధార్ సెంటర్లు అందుబాటులో ఉంటాయని పాఠశాలలో ఆధార్ అప్డేట్ కానీ 5 నుండి 15 సంవత్సరాల వయసుగల విద్యార్థుల యొక్క ఆధార్లను అప్డేట్ చేయించుకోగలరు. తద్వారా వారికి బయోమెట్రిక్ అటెండికేషన్ సులభతరం అవుతుంది. అని కేవలం విద్యార్థుల కోసం మాత్రమే ఈ అవకాశాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది అని సదరు విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి వారి యొక్క ఆధార్ అప్డేట్ అయ్యే విధంగా తగు చర్యలు తీసుకోగలరు అని ఒకవేళ తల్లిదండ్రులు రెస్పాండ్ కాకపోతే ప్రధానోపాధ్యాయులైన మీరు ఎంతమంది పిల్లలకైతే ఆధార్ అప్డేషన్ అవసరం ఉందో వారందరినీ కూడా ఆధార్ సెంటర్ కు తీసుకొని వెళ్లి వారి యొక్క ఆధార్ అప్డేట్ చేయించవలసిన బాధ్యత ఉన్నది అన్నారు. తదుపరి ఇటువంటి ఫిర్యాదులు కూడా స్వీకరించబడవు అని జిల్లా విద్యాశాఖ అధికారి కడప వారు తెలియజేశారు. వారి ఆదేశానుసారం ఈ కార్యక్రమంను జయప్రదం చేయాలని మండల విద్యాశాఖ అధికారి తెలియజేశారు.

# అట్టహాసంగా జిల్లా స్థాయి యువజనోత్సవాలు



నెల్లూరు,అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి): యువజన సంక్షేమ శాఖ, సెట్నెల్ ఆధ్వర్యం లో జిల్లా స్థాయి యువజనోత్సవాలను అట్టహాసంగా గురువారం నెల్లూరు డి.కె.డబ్ల్యూ . ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అల్లం శ్రీనివాస రావు పాల్గొని మాట్లాడుతూ, దేశ నిర్మాణానికి మూల స్తంభంలాంటి యువతరం లో స్ఫూర్తి నింపడానికి శ్రీ స్వామి వివేకానంద అనేక ఉత్తేజకర ప్రసంగాలు చేశారన్నారు. అందులో “స్వయంకృషి, పట్టుదల, దృఢసంకల్పం ఈ మూడు మనల్ని ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దుతుంది అనే ప్రసంగాన్ని యువతకు తెలియజేస్తూ యువత దానిని స్ఫూర్తిగా తీసుకోవాలని తెలియజేశారు. సెట్నెల్ ముఖ్యకర్యనిర్వహణాధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ యువత అందరూ శ్రీ స్వామి వివేకానందుని బాటలో నడవాలని యువతను ఉద్దేశించి పట్టుదల వదలకుండా చేసే ప్రయత్నం చివరకు విజయాన్ని చేకూరుస్తుందని, ఒక్క రోజులో ఏమి సాధించలేమని తెలియజేశారు. డి.కె.డబ్ల్యూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా” గిరి మాట్లాడుతూ యువత అందరూ మందలో ఒక్కరిగా ఉండకండి, వందలో ఒక్కరిగా ఉండటానికి ప్రయత్నించాలని తెలియజేశారు. డి.కె.డబ్ల్యూ . ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డా” రమణారెడ్డి మాట్లాడూతూ ఈ దేశం పురోగతి సాధించాలన్న, యువతను విజ్ఞానవంతులుగా, నిపుణులుగా తీర్చిదిద్దుకోవాలీ అనే, స్వామి వివేకానంద సూక్తిని తెలియజేశారు. ఈ జిల్లా యువజనోత్సవాల నందు నిర్వహించిన పోటీలలో న్యాయనిర్ణేతలచే 1, 2వ స్థానం కైవసం చేసుకున్న వారి యొక్క పేర్లను ధృవీకరించడమైనది. విజేతలైన వారిలో జానపద నృత్యం (గ్రూప్) నందు కె. నిఖిత బృందం మొదటి స్థానం, జి. సుప్రియ బృందం రెండవ స్థానం, జానపద సంగీతం (గ్రూప్) నందు వి.యస్.ఆయాన బృందం మొదటి స్థానం, టి. భవాని బృందం రెండవ స్థానం, కథా రచన నందు ఆర్.మహేష్ మొదటి స్థానం , వి. మహిత రెండవ స్థానం, పెయింటింగ్ నందు కె. వైష్ణవి మొదటి స్థానం, వి. చందన రెండవ స్థానం , ప్రసంగ పోటీ నందు బి. అభిషేక్ మొదటి స్థానం, షేక్ రజియా రెండవ స్థానం, కవిత రచన నందు చదలవాడ జైస్వాల్ మొదటి స్థానం, యం కవిత రెండవ స్థానం, సైన్సు మేళా నందు మొహమ్మద్ జహీర్ అహ్మద్ బృందం మొదటి స్థానం, డి. సీతా మహాలక్ష్మి బృందం రెండవ స్థానం కైవసం చేసుకునారు. ఈ పోటీలలో తమ ప్రతిభ కనబరచిన కళాకారులందరిని సెట్నెల్ ముఖ్యకర్యనిర్వహణాధికారి నాగేశ్వరరావు వారిని అభినందిచడం జరిగినది. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం జిల్లా యూత్ అధికారి మహేంద్ర రెడ్డి, డి.కె.డబ్ల్యూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కల్చరల్ కన్వీనర్ డా “ కే ఈశ్వరమ్మ, సెట్నెల్ మేనేజర్ బి. శ్రీనివాస రావు, సెట్నెల్ సూపరింటెండెంట్ యం.డి. గయాస్ అహ్మద్, సెట్నెల్ మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 459 మంది యువత హాజరయ్యారని సెట్నెల్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఏ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# సిఎస్ తో భేటీ అయిన నీతి ఆయోగ్ సిఇఓ బివిఆర్



అమరావతి,అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి): పూర్వోదయ పథకం మరియు విశాఖపట్నం గ్రోత్ హబ్ పై గురువారం ఎపి సచివాలయంలో నీతి ఆయోగ్ సిఇఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో సమావేశమై చర్చించారు. ఈసందర్భంగా నీతి ఆయోగ్ సిఇఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేశ తూర్పు తీరంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రపదేశ్ ముందుందని పూర్వోదయ పథకం ద్వారా తీరప్రాంతంలో మరింత అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో పలు ఓడరేవులు ఉన్నప్పటికీ ప్రత్యేకంగా ఒక కంటైనర్ మెగాపోర్టు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆదిశగా తగిన ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి సూచించారు.అదే విధంగా రానున్న చీఫ్ సెక్రటరీల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తీసుకుంటున్న వినూత్న పథకాలపై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చేందుకు వీలుగా తగిన నివేదికను సిద్దం చేసుకోవాలని సిఎస్ విజయానంద్ కు

ఆయన సూచించారు.అనంతరం విశాఖపట్నం,అమరావతి,తిరుపతి గ్రోత్ కారిడార్ల ఏర్పాటు తద్వారా జరిగే అభివృద్ధి ప్రయోజనాలపై ఆయన చర్చించారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ విశాఖపట్నం గ్రోత్ హబ్ పనులు వేగవంతం చేసేందుకు ప్రత్యేకంగా ఒక అధికారిని ఇన్చార్జిగా నియమించడం జరుగుతుందని చెప్పారు.రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులను వేగవంతంగా ముందుకు తీసుకువెళ్ళడం తోపాటు అనేక నూతన ప్రాజెక్టులు,పరిశ్రమలు ఏర్పాటు అయ్యేలా ప్రభుత్వం పెద్దఎత్తున ప్రయత్నాలు చేస్తోందని వివరించారు.కేంద్రం నుండి వివిధ ప్రాజెక్టులు,పథకాలకు సకాలంలో తగిన నిధులు మంజూరు అయ్యేలా కృషి చేయడం జరుగుతోందని కేంద్రం నుండి తగిన నిధులు మంజూరు అయ్యేలా నీతి ఆయోగ్ సిఫార్సు చేయాలని సిఎస్ విజయానంద్ నీతి ఆయోగ్ సిఇఓ సుబ్రహ్మణ్యంకు విజ్ఞప్తి చేశారు. కాగా పూర్వోదయ అనేది దేశ తూర్పుతీరంలోని ఆంధ్రప్రదేశ్,ఒడిస్సా,పశ్చిమ బెంగాల్, ఝార?ండ్,బీహార్ ఐదు రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఒక వినూత్న పథకం.ఇది సాంస్కృతిక వారసత్వం మరియు సహజ వనరులను ఉపయోగించుకోవడం,కొత్త మౌలిక సదుపాయాలను సృష్టించడం,ఉపాధిని సృష్టించడం మరియు స్థిరమైన ఆర్థికవృద్ధిని ప్రోత్సహించడం ద్వారా తూర్పు భారతదేశాన్ని జాతీయ పురోగతికి కీలకమైన చోదకంగా మార్చాలనే లక్ష్యంతో పూర్వోదయ పథకాన్ని చేపట్టడం జరిగింది.దీనిద్వారా పెద్దఎత్తున రహదారులు వంతెనలు,విమానాశ్రయాలు,విద్యుత్ ప్లాంట్లు వంటి ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టడం జరుగుతుంది.ఈ ప్రాజెక్టులు ప్రాంతీయ కనెక్టివిటీని మెరుగుపరచడానికి,పారిశ్రామికాభివృద్ధికి మరింత దోహద చేస్తాయి.అంతేగాక పూర్వోదయ విద్యా మరియు నైపుణ్య–అభివృద్ధి సంస్థలను బలోపేతం చేయడానికి ప్రాధాన్యత ఇస్తుంది.అర్హత కలిగిన శ్రామిక శక్తిని సిద్ధం చేయడానికి ఐఐటి ఇతర నైపుణ్య–శిక్షణా కేంద్రాల్లో సామర్థ్య విస్తరణ కూడా దోహదపడుతుంది.పూర్వోదయ పథకం వ్యవసాయం మరియు అనుబంధ రంగాల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు,ఉద్యోగ అవకాశాలు,నైపుణ్యాభివృద్ధిని పెంపొందిస్తుంది.అంతేగాక పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుకు మద్దతు ఇవ్వడం తోపాటు పెట్టుబడులను ప్రోత్సహిస్తూ వ్యవసాయం, మత్స్య సంపద వంటి రంగాల్లో విలువ జోడింపును ప్రోత్సహిస్తుంది.సమతుల్య ప్రాంతీయ అభివృద్ధి సమ్మిళిత వృద్ధిని ప్రోత్సహిస్తుంది మరియు భారతదేశం అంతటా ఆర్థిక అసమానతలను తగ్గిస్తుంది.మెరుగైన కనెక్టివిటీ మరియు పారిశ్రామిక సామర్థ్యం తూర్పు రాష్ట్రాలను ఎగుమతులు మరియు స్థిరమైన ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రాలుగా ఉంచుతాయి. అదే విధంగా తూర్పు భారతదేశంలో స్థిరమైన అభివృద్ధి వైపు పూర్వోదయ ఒక ముఖ్యమైన ముందడుగా చెప్పవచ్చును.సమానమైన వృద్ధిని సృష్టించడం మరియు తూర్పు భారత దేశాన్ని శక్తివంతమైన ఆర్థిక శక్తి కేంద్రంగా మార్చడంలో కీలకపాత్ర పోషిస్తుంది.మౌలిక సదుపాయాలు,విద్య మరియు ఆర్థిక సాధికారతలో కొనసాగుతున్న పెట్టుబడులతో 2047 నాటికి వికసిత్ భారత్ అనగా అభివృద్ధి చెందిన భారతదేశంగా మారే ప్రయాణంలో పూర్వోదయ పథకం తూర్పు తీర ప్రాంతంలో ఒక కీలక పాత్ర పోషించనుంది. ఈసమావేశంలో నీతి ఆయోగ్ అదనపు సిఇఓ పార్థసారధి రెడ్డి,రాష్ట్ర ఆర్థిక,ప్రణాళికల శాఖల ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్,విద్యాశాఖ కార్యదర్శి కె.శశిధర్,ఆర్థికశాఖ కార్యదర్శి వినయ్ చంద్,ప్రణాళికాశాక జెఎస్ అనంత శంకర్,నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండి జి.గణేశ్ కుమార్ పాల్గొన్నారు.

# అమరజీవి కామేడ్ పూనెం సత్యనారాయణ గారి స్థూపావిష్కరణ



వి ఆర్ పురం,అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి): వి ఆర్ మండలంలోని రేఖపల్లి జంక్షన్ వద్ద అమరజీవి కామేడ్ పూనెం సత్యనారాయణ స్మారక స్తూపాన్ని కేంద్ర కమిటీ సభ్యులు లోకనాదం ఆవిష్కరించారు. సీనియర్ నాయకులు సున్నం. రాజులు జండా ఆవిష్కరించడం జరిగింది. జంక్షన్ నుండి సిపిఎం కార్యాలయం వరకు రాలిగా కొనసాగింది. పార్టీ కార్యాలయ ఆవరణలో ప్రధమ వర్ధంతి సభ ఏర్పాటు చేయడం జరిగింది.స్మారక స్తూప ఆవిష్కరణ సభకు మండల సిపిఎం పార్టీ కార్యదర్శి పులి. సంతోష్ కుమార్ అధ్యక్షత వహించగా.. సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు లోకనాదం ముఖ్య అతిధిగా పాల్గొని స్తూపావిష్కరణ అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ... సత్యనారాయణ లేని లోటు పార్టీ కి తీరని లోటని, కొద్దికాలంలోనే నలుగురు ముఖ్య నేతలను కోల్పోయిన పార్టీ ని ఉన్న నాయకత్వం వెనకడు వేయకుండా పార్టీని కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్ళడం అభినందనీయమని అన్నారు.ఈసభలో రంపచోడవరం జిల్లాకార్యదర్శి బొప్పెన కిరణ్ మాట్లాడుతూ నమ్మిన సిద్ధాతం కొరకు ఎర్రజెండా చేతపట్టి తన చిన్ననాటి నుంచి ప్రజాక్షేత్రంలో ముందుండి ప్రజాసమస్యల పరిష్కారం కొరకు అనేక పోరాటాలు నిర్వహించిన పూనెం సత్యనారాయణ మనకు దూరం అవడం చాలా బాధాకరం. మండల అభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధులను నిలబెట్టడం కోసం పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని. బొజ్జి గారు,సున్నం రాజయ్య,శిరమయ్య, సత్యనారాయణ గార్ల వారసత్వం తీసుకొని మనం కూడా ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పోరాటం చెయ్యాలని అన్నారు. ఈ సభలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్ మాట్లాడుతూ సత్యనారాయణ గారి మరణం పార్టీకి తీవ్రమైన లోటని మరియు వ్యక్తిగతంగా నన్ను ప్రోత్సహించినటువంటి వ్యక్తి లేకపోవడం చాలా బాధాకరమైన విషయం అని, అందరితో స్నేహభావంతో ఉండేవారని గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు పల్లపు వెంకట్, సీసం సురేష్,కాక అర్జున్ మడకం నాగమణి,బాబు బొర్రయ్య, సో సోయం చినబాబు, సత్యనారాయణ గారి భార్య పూనెం సరోజిని వారి కుమారులు ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్, కిరణ్ కుమార్, ఎంపీపీ కారం లక్ష్మి, సర్పంచ్ లు సవలం మారయ్య, వెట్టి లక్ష్మి, కారం బుచ్చమ్మ,మాజీ ఎంపీపీ సున్నం నాగమ్మ, సున్నం రాజయ్య గారి కుటుంబసభ్యులు చుక్కమ్మ, చందరావు, లక్ష్మి, శిరమయ్య గారి కుటుంబసభ్యులు, తెలంగాణ సిపిఐ నాయకురాలు సీతామహాలక్ష్మీ, మహిళా సంగం జిల్లా నాయకురాలు పద్మ, రంగమ్మ, రాజేశ్వరి, పి.ఎన్.యం నాయకులు ఐ వి, ఆసు లక్ష్మయ్య, అచ్యుత రావు, సుబ్బారావు, వైస్సార్సీపీ నాయకులు,పొడియం గోపాల్, పిట్టరామారావు, తెలుగుదేశం నాయకులు,ముత్యాల రామారావు,ఆచంట శ్రీనివాస్, బొర్రా నరసింహారావు, బీరక. సూర్యప్రకాష్, కాంగ్రెస్

# దివిసీమలో వ్యవసాయ అభివృద్ధికి కృష్ణారావు కృషి

♦ గాంధీ క్షేత్రం ఆధ్వర్యంలో ఎంవీ కృష్ణారావు శత జయంతి



అవనిగడ్డ అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి):దివిసీమలో వ్యవసాయ రంగ అభివృద్ధికి, విస్తరణకు 400ల సహకార సమిష్టి వ్యవసాయ సంఘాలు ఏర్పాటు చేసిన ఘనత మండలి వెంకట కృష్ణారావుకే దక్కుతుందని టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ అన్నారు. గురువారం అవనిగడ్డలో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి కృష్ణారావు శత జయంతి సందర్భంగా వారి విగ్రహానికి గాంధీ క్షేత్రం తరపున పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ పేదలు సాగు చేస్తున్న భూములను, ఖాళీగా ఉన్న భూములను, రిజర్వు ఫారెస్ట్ భూములను, లంక భూములను 400ల సహకార సమిష్టి వ్యవసాయ సంఘాలను ఏర్పాటు చేయించి లీజుకు ఇప్పించి, వాటి సేద్యానికి రుణాలు ఇప్పించి ఒక బృహత్తర వ్యవసాయ పథకాన్ని ఏర్పాటు చేశారన్నారు. తర్వాత ఆ భూములకు పట్టాలు ఇప్పించి, దాదాపు 20 వేల కుటుంబాలకు జీవనోపాధి కల్పించారన్నారు. రిజర్వ్ ఫారెస్ట్ భూములకు పట్టాలు ఇప్పించేలా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారన్నారు. భూ సంస్కరణలతో మిగులు భూములు, చల్లపల్లి చక్కర ఫ్యాక్టరీ భూముల పంపిణీలో సక్రమంగా పంపిణీ జరిగేందుకు తోడ్పడ్డారని తెలిపారు.మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి రాజ నాగ మునేశ్వరరావు (చిన్నా), యర్రంశెట్టి సుబ్బారావు, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మినారాయణ, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, గాంధేయవాది గరికపాటి సీతారామయ్య, కూటమి నాయకులు అన్నపరెడ్డి వెంకటస్వామి, దేగల రాఘవ, చెన్ను బాబూరావు, గుగ్గిలం శ్యాం కుమార్, మొగల్ మురాద్, మండలి శేషు, కంచర్ల ఆనంద్, మైలా హరిబాబు, బచ్చు ఆదినారాయణ, బడే సుబ్బారావు, వాహేదుల్లా, కొండవీటి పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ కు విరుద్ధంగా కోటి సంతకాల సేకరణ

♦ వైఎస్ఆర్సిపి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు పసుపులేటి సాయి దత్త



కడప,అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి):మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య ఆదేశాలు మెరకు కడప నగరంలో ఉన్నటువంటి ఇంటర్, డిగ్రీ కాలేజీలు, బీటెక్ కాలేజీ ల విద్యార్థులతో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కడపజిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు పసుపులేటి సాయి దత్త ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సందీప్, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్యామ్, రుద్రసేన రెడ్డి, కడప నగర ఉపా అధ్యక్షులు జబ్బార్, ప్రధాన కార్యదర్శిలు విషు, హేమంత్, విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

# ఉల్లి రైతుల బాధ కష్టాలు వర్ణించలేని పరిస్థితి



మైదుకూరు, అక్టోబర్ 23, (వుదయం ప్రతినిధి): అసలే ధరలేక కష్టాల్లో ఉన్న ఉల్లి రైతుకు అకాల వర్షాలు మరింత కష్టాలను తెచ్చిపెట్టాయి అని
వచ్చిన ధరకు అమ్ముకుందామని కోత కోసి ఆరబోస్తే వర్షానికి తడిసి కుళ్ళి పోతున్నాయని ఉల్లి రైతులు ఆవేదన చెందుతున్నారు. గత్యంతరం లేక రోడ్ల పై పోసుకొని పట్టలు కప్పుకొని రైతంగం కాపాడుకుంటున్నారు. కానీ ఏంటి మా పరిస్థితి ఇలా తయారైంది అంటూ ఉల్లి రైతులు దిగులు చెందుతున్నారు.

# వైద్య పోరాట ధర్నా



పులివెందుల, అక్టోబర్ 23, (వుదయం ప్రతినిధి) స్థానిక పులివెందుల పట్టణం నందు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బందెల గౌతమ్ కుమార్ ఆదేశాల మేరకు పులివెందులలో వైద్య పోరాట ధర్నా బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు ఆర్డీవో కార్యాలయం నందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ మెడికల్ కాలేజిలను ప్రయివేట్ పరం చేస్తూ తెచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు.రద్దు చేయనిచో రాష్ట్రం మొత్తం ఉద్యమాలు ఉధృతం చేస్తామని పులివెందుల ఆర్డీవోకి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఓబయ్య కడప జిల్లా ఇంచార్జి బాలచంద్ర, జిల్లా అధ్యక్షులు సగిలి గుర్రప్ప జిల్లా కార్యదర్శి తీట్ల రవి కుమార్ ప్రొద్దుటూరు అధ్యక్షులు కిరణ్ కదిరి అధ్యక్షులు రామ్ ప్రసాద్, బేబీ, మరియు బి.ఎస్.పి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు పరిసర ప్రాంత ప్రజలకు శుభవార్త



ప్రొద్దుటూరు,అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి): నవంబర్ 4 వతేది మధ్యాహ్నం 1 గంటలకు కార్తీక పౌర్ణమి సందర్భంగా APSRTC ప్రొద్దుటూరు డిపో వారు అరుణాచల గిరి ప్రదక్షిణకు ప్రొద్దుటూరు డిపో నుండి స్పెషల్ బస్సులు ఏర్పాటు చేశారు. కావున భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రావడానికి, పోవడానికి టికెట్ ధర 1250/- టికెట్స్ కొరకు 9966525210 సంప్రదిచగలరు లేదా Apartconline. In చేసుకోగలరు అని అన్నారు. గ్రూపుగా 35 మంది భక్తులు వచ్చినచో స్పెషల్ బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని అని తెలియజేశారు.

# అన్నా క్యాంటీన్ నిర్వహణ

**- కొరకు 50,000/- రూపాయల చెక్కును ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కి అందించిన తెలుగుదేశం పార్టీ అభిమాని పీత రామదాసు**



విజయవాడ ,అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి):ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్, రామదాసుని శాలువాతో సత్కరించి అభినందించారు. పేదవారికి కడుపునింపేలా అన్నా క్యాంటీన్ లను స్థాపించి, రాష్ట్రంలో ప్రజలందరికీ సంక్షేమాన్ని అభివృద్ధిని అందిస్తూ కూటమి ప్రభుత్వానికి అండగా ప్రజలు కలసి రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల ఆలోచనలకు ఆకాంక్షలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు, అమరావతి రాజధాని, పోలవరం నిర్మాణాలు పూర్తి చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన విక్కుర్తి



అవనిగడ్డ అక్టోబర్23 (వుదయం ప్రతినిధి):ముఖేష్ రతన్, నానిమియ్యా గిమిరే దంపతులకు ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు ఆశీస్సులు అందించారు.బండ్రెడ్డి గోవర్ధన గోపాలకృష్ణ, సృజన దంపతుల కుమారుడు ముఖేష్ రతన్ కు అలాగే మౌల్తాపూర్ గిమిరే, చూడామణి దంపతుల కుమార్తె నానిమియ్యా గిమిరే లకు అవనిగడ్డ మండలంలోని రామచంద్రపురం గ్రామంలో గల A కన్వెన్షన్ హాల్లో బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. బండ్రెడ్డి గోవర్ధన గోపాలకృష్ణ ఆహ్వానం మేరకు వివాహానికి హాజరైన విక్కుర్తి శ్రీనివాస్, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విక్కుర్తి రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, పులిగడ్డ చంద్ర, రేపల్లె మునలయ్య, వి.రాజాలతో పాటు వధూవరుల బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల శిశుభవన్‌లో ప్రభాస్ జన్మదిన వేడుకలు

**కేక్ కటింగ్ చేసి, ఫ్రూట్స్ పంపిణీ చేసిన గద్దె క్రాంతి కుమార్**



విజయవాడ ,అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి): సినీ హీరో ప్రభాస్ జన్మదినోత్సవం సందర్భంగా ప్రభాస్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో, పోడూరు పవన్ నేతృత్వంలో కృష్ణలంక నిర్మల శిశుభవన్‌లో పిల్లలతో కలిసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి ప్రభాస్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పిల్లలకు ఫ్రూట్స్, బిస్కెట్స్ పంపిణీ చేశారు. గద్దె క్రాంతి కుమార్ పిల్లలతో కాసేపు ఆప్యాయంగా ముచ్చటించారు. పిల్లల ఆనందం, చిరునవ్వులు తనకు నిజమైన సంతృప్తి కలిగించాయని తెలిపారు. అభిమాన నటుడి పుట్టినరోజు సందర్భంగా ఇలా సేవా కార్యక్రమాలు చేయండి మంచి సంప్రదాయం అంటూ ప్రభాస్ అభిమానులను గద్దె క్రాంతి అభినందించారు. ఈ కార్యక్రమంలో పోడూరు పవన్ కుమార్, పి.నరసింహారావు, సి.వంశీ, కె.అవినాష్, భార్గవ్, ధీరజ్, రవీంద్ర, ఉమా తదితరులు పాల్గొన్నారు

# కార్తీక మసోత్సవాన్ని విజయవంతంగా నిర్వహిద్దాం

♦ నాలుగు కార్తీక సోమవారాలతో కార్తీక పౌర్ణమికి ప్రత్యేక ఏర్పాట్లు

♦ అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

♦ నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష



నెల్లూరు,అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి): పరమశివునికి అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష అధికారులకు సూచించారు. గురువారం మూలాపేటలోని మూలస్థానేశ్వర ఆలయంలో కార్తీక మాసోత్సవ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో ఆర్‌డివో సమీక్షా సమావేశం నిర్వహించారు. శాఖలవారీగా చేపట్టవలసిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఆర్‌డివో అనూష మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ నుంచి కార్తీక మాసం ప్రారంభమైందని, నవంబరు నెల 20వ తేదీ వరకు నిర్వహించనున్న కార్తీక మాసోత్సవాలను భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలన్నారు. ఈనెల 27న మొదటి కార్తీక సోమవారం, వచ్చేనెల 3న రెండవ కార్తీకసోమవారం, 10న మూడవ కార్తీకసోమవారం, 17న నాల్గవ కార్తీకసోమవారం నాలుగు కార్తీక సోమవారాలతో పాటు ఈనెల 30న కోటి సోమవారం, వచ్చేనెల 5న కార్తీక పౌర్ణమి వంటి ప్రత్యేక పర్వదినాల్లో భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆలయ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ప్రధానంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. శివాలయం వెనుకవైపున పార్కింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. అగ్నిమాపకశాఖ, విద్యుత్‌శాఖ అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. అన్నిశాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి కార్తీక మాసోత్సవాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆర్డీవో పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా దేవాదాయశాఖ అధికారి కోవూరు జనార్ధన్‌రెడ్డి, ఈవో అర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి, ఆలయ ప్రధానార్చకులు వందవాశి శివకుమార్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రవేటీకరణను ఆపాలి

♦ వైద్య పోరాట ధర్నా

♦ జీవో నెంబర్ 590 ను వెంటనే రద్దు చెయ్యాలి

♦ బహుజన సమాజ్ పార్టీ కడప జిల్లా అధ్యక్షులు సాగిలి గుర్రప్ప డిమాండ్



కడప ,అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి):పబ్లిక్, ప్రవేట్, పార్ట్నర్షిప్ పిపిపి పేరుతో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని, పిపిపి విధానంతో బడుగు, బలహీన, వర్గాల పేద వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయొద్దని ఎన్డీఏ కూటమి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, గురువారం నాడు పులివెందుల పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ చిన్నయ్య కి బహుజన సమాజ్ పార్టీ కడప జిల్లా అధ్యక్షులు సగిలి గురప్ప రాష్ట్ర కార్యదర్శ ఓబయ్య, సత్యసాయి జిల్లా కార్యదర్శి రాంప్రసాద్, కడప జిల్లా ఇన్చార్జి బాలచంద్ర లు వినతిపత్రం అందజేశారు. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి పులివెందుల,మార్కాపురం ఆదోని, మదనపల్లి, నర్సీపట్నం, అమలాపురం, పాలకొల్లు, బాపట్ల, పెనుగొండ, పార్వతీపురం, 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ఎన్డీఏ ప్రభుత్వం పిపిపి పేరుతో ప్రైవేటికరణ చేసి రాష్ట్రంలోని బడా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్రలో భాగంగా వైద్య విద్యను నిర్వీర్యం చేస్తూ, జీవో నెంబర్ 590 తీసుకొచ్చి బడుగు,బలహీన పేద వర్గాలకు చెందిన విద్యార్థులకు వైద్య విద్య దూరం చేస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుండి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజి పద్దు కింద, కేంద్ర ప్రాయోజిత పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం నిధులు సాధించకుండా, రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉందని నెపంతో పిపిపి విధానంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి 10 మెడికల్ కళాశాలలను పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని మాయ మాటలు చెబుతూ, వైద్య విద్యను కార్పొరేట్ కబంధ హస్తాలకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.దీని ద్వారా ప్రజా ఆరోగ్యం కూడా అస్తవ్యస్తంగా మారుతుందని వారు విచారణ వ్యక్తం చేశారు.పిపిపి విధానంతో 10 మెడికల్ కళాశాలలను పూర్తి చేస్తే వైద్య విద్య బడుగు బలహీన పేద వర్గాలకు చెందిన విద్యార్థులకు అందని ద్రాక్షాల మారుతుందని, అంగట్లో సరుకు లాగా వైద్య విద్య మారే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా ఎన్డీఏ రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి జీవో నెంబర్ 590 ను రద్దు చేసి, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆలోచనను ఉపసంహరించుకోని, పూర్తిస్థాయిలో ప్రభుత్వ విధానంలో మెడికల్ కళాశాలల నిర్మాణాలను పూర్తి చేసి, కొనసాగించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని యెడల బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలను తీవ్రస్థాయిలోకి తీసుకెళ్తామన్నారు.
ఈ కార్యక్రమంలో కడప జిల్లా ప్రధాన కార్యదర్శి బేబీ, జిల్లా కార్యదర్శి రవి, ప్రొద్దుటూరు అసెంబ్లీ అధ్యక్షులు కిరణ్, బద్వేల్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, కడప అసెంబ్లీ అధ్యక్షుడు ఓబులేష్, కదిరి అసెంబ్లీ అధ్యక్షులు ఆదినారాయణ, సాంబశివ, గంగాధర్, ముత్తన్న, కడప జిల్లా నాయకులు గంగన్న, సుబ్బరాయుడు, పుష్పరాజ్, పెద్ద ఎత్తున బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.